శ్రీరామవిజయము.

అను

సప్తాంకసమన్వితమగు సీనాటకము.

కీర్తిశేషులైన

కోపల్లి వేంకటరమణరావు బి., ఏ.,

గారిచే రచియింపబడినది.

రెండవకూర్పు. 1000.

కాకినాడ.

శ్రీసరస్వతీముద్రాక్షరశాలయందు ముద్రింపించి
సరజా దా వేంకటనరసింహారావుగారిచే
ప్రచురింపబడినది.

Price 1[illegible] [Registered.

పీఠిక.

ఈ శ్రీరామవిజయ మహానాటకము కీర్తిశేషులైన కోపల్లి వేంకటరమణారావుపంతులు బి. ఏ. గారిచే చిన్నతనమున వ్రాయఁబడినది. సుమారు 20 సంవత్సరములనుండి మన యాంధ్రమండలమునఁగల నాటకసామాజికులందరు సంపూర్ణానురాగమున నీగ్రంథమును గౌరవించుచున్నారు. కవి కడుపిన్నవయసున కాకినాడ నాటకసమాజమున సభ్యుఁడైయున్నకాలమున వారికొఱకుదీనిని రచించియున్నాఁడు. అక్కడక్కడ కొన్నికొన్ని స్వల్పదోషములున్నను కవిత్వము మాత్రము సర్వజనహృదయంగమమై యాంధ్రభాషారమణికీ రమణరాయని దృశ్యకావ్యము వింతవన్నె దెచ్చినది. ఇంతముద్దులు మూటగట్టునట్లుగా కవిత్వము చెప్పుట సహజకవితాపాటవము గలిగినవారికేగాని గంభీరపద బాహుళ్యమున రసభంగముఁజేయుచు నవీనకాలమున నాటకకర్తలమని ప్రాకులాడు పద్యనిర్మాణకర్తల వశముగాదని నాయభిప్రాయము.

కవి నాకు మేనమామ కుమారుఁడును, ప్రాణస్నేహితుఁడునై యుండుటచే పలుమారు వానితో ప్రసంగించినప్పుడెల్లను తనచిన్ననాటి శ్రీరామవిజయమును తప్పులుసవరించి స్వభావజనితమైన రసముచెడకుండ లోకములో తనకీర్తి నిలుపవలెనని నన్నుకోరుచుండెడివాఁడు. తానీపనికిబూనుటకు తనకిష్టములేదనియు నేనేదానిని సవరింపవలెనని యు కోరియున్నాఁడు. అతనిజీవితకాలముననే నీపని చేయలేకపోయినందులకు మిక్కిలి విచారించుచున్నాను. పిమ్మట వేంకటరమణారావుగారి తండ్రిగారును నాకు మేనమామయునగు కోపల్లి ఆనందరావుపంతులువారీగ్రంథమును సాధ్యమైనవఱకు సవరించి మరల ముద్రింపించి తనకొమరుని కీర్తినిలుపవలెనని నన్నుకోరినందువలన నాయనయాజ్ఞకైకొని యిప్పుడైనంతవఱకు నీగ్రంథమును నేనుసవరించి పునర్ముద్రణముఁ జేయుచున్నాను. విద్యాధికులింకనుగల లోపములను నాకుఁజూపిన ముందుకూర్పున తగురీతినిసవరించి యట్టివారికి నాకృతజ్ఞతఁ దెలుపుచున్నాను.

ఈరామవిజయము వెలువడినపిదప చాలకాలమువఱకు నితరులెవ్వరు నీకథను మరల నాటకముగా వ్రాయసమకట్టలేదుగాని యీనడుమనొకరిద్దరు వ్రాయుటఁజూచినాను. కాని యీగ్రంథములంతగా ప్రదర్శనయోగ్యములు గావనినాయభిప్రాయము.

ప్రస్తుతమున నాంధ్రనాటకరచనకు గడంగినవారిలో నొక్కఁడగుటచేత నింతటి రసవంతమైన గ్రంథముత్సన్నమైపోవుట భాషకుప్రధానలోపము కాబట్టి భాషాభిమానులును, విద్యాధికులును, నాటకసామాజికులును, స్త్రీలును, బాలురును, రెల్లవారును దీనిఁజదివి గుణాగుణవిచారమునకు గడంగెదరుగాక. ఈగ్రంథమును నేను ప్రకటించుటలో కవికిని నాకునుగల స్నేహబాంధవము ప్రధానములే ప్రధానముగాని వేరుకాదని చదువరులకు మనవిచేయుచున్నాను.

S. V. N. R.

ఈనాటకమున వచ్చుపాత్రలు.

పురుషులు.

రాముడు—కథానాయకుడు దశరథునికొడుకు.

భరతుడు
లక్ష్మణుడు } రాముని సవతితమ్ములు.
శత్రుఘ్నుడు

ఆత్రేయుడు—ఒకమునికుమారుడు.

సన్యాసి—కపటవేషధారియగు రావణుడు.

సుగ్రీవుడు—వానరులకుప్రభువు వాలితమ్ముడు.

హనుమంతుడు—కపిశ్రేష్ఠుడు, సుగ్రీవునిబంటు.

అంగదుడు—వాలికొడుకు.

సుషేణుడు—సుగ్రీవునిమేనమామ.

రావణుడు—రాక్షసరాజు, లంకాధిపతి.

విభీషణుడు—రావణునితమ్ముడు.

వైశ్వానరుడు—అగ్ని

పురుషుడు—ఒకగంధర్వుడు.

బ్రహ్మ—సృష్టికర్త, త్రిమూర్తులలోనొకడు.

శివుడు—త్రిమూర్తులలోనొకడు.

ఇంద్రుడు—దేవలోకప్రభువు.

దశరథుడు—రామునితండ్రి.

వసిష్ఠుడు—మునిశ్రేష్ఠుడు, సూర్యవంశపురాజులకు గురువు.

నారదుడు—ఒకమహాముని.

భద్రకుడు—భరతునికంచుకి.

1, 2 వైతాళికులు—స్తుతిపాఠకులు.

స్త్రీలు.

సీత—రామునిభార్య.

త్రిజట—విభీషణునికూతురు.

శకుహాంతకి
పింగళాక్షి } సీతను నిర్బంధించిన రాక్షసస్త్రీలు.

స్త్రీ—గంధర్వునిభార్య.

TO

THE SACRED MEMORY OF THE AUTHOR.

సీ. ఏవారు మునుముందఁ ◆ యోగి నిర్మించిరో
స్వర్గలోకంబు సో ◆ పానపంక్తి
నేవారు పెక్కు-వే ◆ లేండ్లు గారడవులఁ
దపియించిరో పర ◆ తత్త్వపీఠి
నేవారు భక్తుల ◆ హృదయపత్రములందు
రచియించిరో దయా ◆ గ్రంథపటలి
నేవార లీలోక ◆ విశ్వేశ్వరాలయమునకు
మర్పించిరో ప్రాణి ◆ మండలంబు
అట్టి ఘనులజీవ ◆ నాసారమై నేఁడు
నీవు గూడ మిత్ర ◆ భావమునను
విడిచితయ్య సఖిక ◆ ఏనికి పాదాంక
ములను కాలపులిన ◆ తలములందు.

సీ. ఉదధిగర్భమునందు ◆ నుదయించి యెంటందో
మాణిక్యముండం ◆ మస్తమించు
విపులాటవుల విరుల్ ◆ వెలయించి నశియించు
తొలిసవ్వ పసిడి వె ◆ న్నెలలు గాయు
భూమధ్యమునయందె ◆ పుట్టియంతమునొందు
మకరంద మాధురీ ◆ మధురఝరంబు
లాకాశగోళంబు ◆ లందుండి దిగజారు
మహికెన్నొ నక్షత్ర ◆ మాలికలును
అట్లె యేకడనో జన్మ ◆ మంది నీవు
సుఖములకుఁ జాల కోరవడి ◆ శుభములందు
చోట దైవంబె నిను చిన్న ◆ చూపుఁ జూచె
నీశ్వరాలోకనాభావ ◆ మెంతగలదో.

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

ప్రథమాంకము.

నాంది.

తనమురళీసునిస్స్వనసు ♦ ధారసధారలు గోపికల్
మనములఁ జొక్క యౌవనవి ♦ లాసగతిం జనుదేరఁ గాఁగిటన్
జొనిపి సుఖించుచుండు సర ♦ సుండు యశోదకిశోరుఁ డచ్యుతుం
డనుపమభక్తవత్సలత ♦ నారయుచుండుత మిమ్ము నందఱన్.

సూత్రి—(నాందియైనపిమ్మట) ఇదివఱకే కడు నాలస్యమైన దని యీసభ్యులు తొందర పడుచున్నారు. నీవు త్వరగా నొకసారి యిటకురమ్మా.

నటి—స్వామీ ! ఇదిగో ! వచ్చినాను. ఈసేవకురాలి కేమియాజ్ఞ ?

సూత్రి—తే. గీ. రమణి! కోపల్లి వేంకట ♦ రమణరాయ,
రచితనూతననాటక ♦ రత్న మగుచు
వెలయు శ్రీరామవిజయంబు ♦ వేడ్కతోడ,
నాడ యత్నించుచున్నాము ♦ నేఁడు మేము.

దానిప్రయోగమునకు గానవిద్యాకుశలవగు నీసహాయమపేక్షించి నిన్ను బిలిచితిని.

నటి—అయ్యా ! పెక్కండ్రు పండితశిఖామణులచే రచింపఁబడి నవరసస్ఫురితములగు నాటకములు వేనవేలుండఁగా నిన్నగాక మొన్న కవిత్వము నేర్చిన బాలునిచే రచింపంబడిన యీనూతన నాటకప్రయోగమున నఖిలవిద్యాప్రవీణులగు నీసభాసదులహృదయపద్మంబుల కానందంబు గల్పింపఁగలమని తలంచితిరా ?

సూత్రి—(నవ్వి) ఓసీ ! నీవిందు దురూహపడితివి.

శా. ఓతన్వంగి ! నవీననాటకసము ♦ ద్యోగంబునం బండిత
వ్రాతం బెట్టులు సంతసిల్లు ననుచుం ♦ బల్కంగ రా దేమనన్

జేతోమోహనమొనర్పఁ జాలిమిగులం • జెన్నొందునాకబ్బ మే
ఖ్యాతిం జెందునవీనమైనసుకరే • యంభోజపత్రేక్షణా!.

ఒకవేళ నిది నూతనరచితమైనదని యంతగాఁ బరికాశింపకున్నను—

మ. ధరణీభారమునిర్వహించుటకుదై • త్యధ్వంసి లక్ష్మీశుఁడే
సరసీజాప్తకులంబునందశరథ • క్ష్మాభర్తకుంబుట్టె; నా
యరవిందాలయ సీతయై వెలసెఁ; గ • ళ్యాణాత్మలౌ వారిస
చ్చరితంబౌటలతాంగి ! సర్వసుమన • స్సంతోషసంధాయియా.

నటి—దేవా! దానికేమిగాని యీ రాముండువిష్ణుండనియు సీతలక్ష్మియనియుఁ గదా సెలవిచ్చితిరి. అట్టివారేలయుడవులఁగష్టభాజనులైరి ?

సూత్రి—ఓసీ ! అదియాశ్చర్యముగ నీయున్నది, ఏమన.—

సీ. ధరణీతలంబెల్ల • ధర్మమార్గంబునఁ, బాలించుదశరథుఁ • పట్టియతఁడు ;
సార్వభౌముండగు • జనకునికడుపునఁ, బుట్టినయట్టిస • త్పుత్రియామె;
అఖిలభూతములకు • నాధారుఁడగుజగ, ద్రక్షకుండతఁడు నా • రాయణుండు ;
కలశాంబునిధిఁబుట్టి • కమలాక్షుఁజేపట్టి, తనరెనునిందిరా • వనితయామె;
ఆపదలఁబాపిరక్షించు • హరియతండు,
సౌఖ్యసంపద లొసఁగెడు • జననియామె ;
అట్టివారలెయీరీతి • నట్టడవుల,
దుఃఖభాజనులౌటయ • ద్భుతమొకాదె.

(తనలో) హా ! ఎంతకష్టమెంతకష్టము !

నటి—ఆర్య ! ఏమది ?

సూత్రి—(తెలివంకఁజూచి విచారముతో) హరిహరీ ! ఎంతకష్టము సంభవించినది?

ఆ. వె. కైకదుర్నయమునఁ • గాననంబులకేగి
మౌనివృత్తి నున్న • మనుకులుండు
రాముఁ డిపుడు సీత • రాజీవదళనేత్రి
పడెడుపాట్లుదలఁచి • వగలఁబొగులు.

(కొంచెమాలోచించి) ఇదివిధినిర్ణయముగనుక దీనికై యింతగా విచారింపఁగూడదు. అదియునుంగాక కొద్దికాలములోన మనకుఁగన్నులపండువుకాఁగలదు.

నటి—ఎందుచేత ?

సూత్రి—పూర్వమొకప్పుడు దశరథమహారాజు భారద్వాజాశ్రమమునకరిగి యమ్మౌని

చంద్రునికెరగి ప్రసంగవశంబున మారాముఁడేక్రియవర్తించునని యడిగిన నాభార ద్వాజులవారు తామునారదునివలనవినిన విష్ణుని రామావతారచర్యనిట్లని సెలవిచ్చిరఁట.

నటి—ఏమని ?

సూత్ర—" లోకరక్షకుండైన పుండరీకాక్షుండు.

చ. దనుజవధార్థమైపొడమి, ♦ తాపసిజన్నముఁగాచి, భూమిజా
తనువరియించి, భార్గవుని•దర్పముమాన్పి, తండ్రియానతిన్
వనములకేగి, రాత్రిచర•వర్గములన్నిరుమాడి, లోకమా
తనుగొని రావణుండుచనఁ•దద్గతిరోయుచు ఋష్యమూకమం
దినసుతుతోడనెయ్యముఘ♦టించి, సురాధిపసూనుఁగూల్చి, పె
న్వనధిదాటి, రావణుని ♦బల్లిదునిం దెగటార్చి, సీతఁగై
కొనుచునయోధ్యకుంజని, •యకుంఠితరాజ్యరమన్గ్రహించువాఁ
డని" మునినాథుఁడాదశర ♦ థావనిజానికిట్టులంగఁ జెప్పెనున్.

కావున నాజగద్వల్లభుని పట్టాభిషేకమహోత్సవమును నిరీక్షించియుందమురమ్మ.

(నిష్క్రమించుచున్నారు.)

ప్రస్తావన.

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

ప్రథమాంకము.

ప్రదేశము :—పర్ణశాల.

[రాముఁడును, తదూరుస్థలమున శిరము వాపి శయనించియున్న సీతయు, ప్రవేశము.]

రామ—ఎంతకష్ట మెంతకష్టము !

సీ. పూసెజ్జఁ బవళించు • పువుఁబోఁడి యిప్పుడు, దర్భశయ్యను తన • తనువుఁ జేర్చు ;
వనవిహారము సైన • మనమునఁ గోరని, జలజాక్షి యడవుల • సంచరించుఁ ;
కాంచనాంబరములు • గట్టెడు లలితాంగి, వల్కలంబులు దాల్చి • వగలు చుండు ;
సౌధాంతరంబుల • సంచరించెడి లేమ, చేరితిరుగు నీకు • టీరసీమ;
మృదుపదార్థంబుల భుజించు • మెలఁత యిపుడు,
కందమూలఫలంబులఁ • గడపవలసెఁ
గాల; మకటా! విధియాజ్ఞఁ • గడవఁ దరమె?,
పూర్వకృతము ననుభవింపఁ • బోలుఁ గాక.

"అవశ్యమనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభం" అను నార్యోక్తి సత్యమే కదా.

(సీతను జూచి విచారముతో)

ఉ. కాంతరొ ! చక్రవర్తి జన • కక్షితినాథుఁడు నీకుఁ దండ్రి, భూ
కాంతవరేణ్యుఁడౌ కుశల • కాంతుఁడు పంక్తిరథుండు మామ, యి
ట్లంతటి భాగ్యశాలులకు • నాత్మజవున్ స్నుషవైన నీకయో !
యింతటికష్టముల్వొడగు • టెట్లు ? పురాకృతకర్మమే కదా!

ఎట్టిమహాత్ముల కైన భావికాలగతు లెఱుంగ నశక్యము కదా!

ఉ. అనయము సర్వసంపదల • నందెడు రాముని భార్యవైన సీ
తని జనకుండు నాకొసఁగె • నబ్బద తేటుల ! యింతకానిమా

యనుపమరాజ్యలక్ష్మి కడ • నైవిపినంబులఁగాపినొందుటల్
మును పెఱయెఱింగనేనిటుల • మోసముఁజెందునె? నాకునిచ్చ సే?

దేవీ! నిర్భాగ్యుఁడును గష్టజీవియునైన యీరామునికిల్లాలవగుటం జేసి కదా యిట్టిదుఃఖము లనుభవించుచున్నావు. వేఱొక్క భాగ్యశాలియైన పురుషసింహునకు భార్యవైన యెడ సుఖింతువుగదా.

క. జలజాక్షి! సౌఖ్యసంపద
విలసిల్లెదవంచుఁజాల • వేడుకపడితిన్
చెలరో! విపినావాసముఁ
గలనైనందలఁపనైతి • గా యొకనాఁడున్.

(అప్పుడు ఫలసమేతముగ లక్ష్మణుఁడు ప్ర॥)

లక్ష్మ—(రామునింజూచి విస్మయముతోఁదనలో) ఏమిది? అన్నగారు విచారగ్రస్తులుగా నగుపించుచున్నారు (ఆలోచించి) సరే—

మ. సకలక్షోణిపమండలీమకుటభా • స్వద్రత్నకాంతిచ్ఛటా
వికసత్పాదసరోజుఁడైతనరునీ • విశ్వంభరావల్లభుం
డకలంకాత్మకుఁడీరఘూత్తముఁడురా • జ్యభ్రష్టుఁడైకానలం
దకటా! మానివిధంబునందిరుగుదుః • ఖాయత్తచిత్తంబునన్.

ఈసూర్యకులప్రదీపకునిభార్య, జనకక్షితినాథునికూఁతురు, మావదినెగారు సీతామహాసాధ్వి

క. తనభర్తతోడఁబాయక
వనభూములసంచరించి • పడరానిశ్రమన్
వనజాక్షియనుభవించుచు
ఘనశోకాగ్నికీలఁ • గ్రాగెనకటా.

వీరలదుఃఖంబును జూడలేకున్నాను. ఈచింతాసాగరము నెప్పుడుతరింతుమో కదా! ఆఁకలిగొనియున్న మాయన్నగారికీ పరిపక్వఫలంబులు సమర్పింపవలయును. (ప్రకాశముగా) అన్నయ్యగారూ! ఇవిగో మధురఫలంబులు, వీనిని గైకొనుఁడి.

రామ—తమ్ముఁడా, మీవదినె నిద్రాపరవశయైయున్నది. ఈమె లేచువంతకు నవి నీ యొద్ద నేయుండనిమ్ము.

లక్ష్మ—అన్నయ్యా! ఈభూసుతయింకను మేల్కొనలేదా?

రామ—(విచారముతో) లక్ష్మణా!

సీ. ఉద్యానవనసీమ • నుండుటయేకాని, యెఱుంగదు వనభూము • లీలతాంగి
పుష్పాపచయమునె • ప్పుడెఱుంగునేకాని, కట్టెలువిరువదీ • కమలపాణి

కనకసౌధాంతర • మున వసించు వేళగాని, యాకుటీరంబులను గదీ • యబలమిన్న
శుకపికాలాపములే • సొంపారంద విను(గాని, మృగనాద ... • ...
మృదులశయ్యాతలంబున • నొదుగు కాంత,
కటికనేలను బవళించుఁ • గరము జప్పి
యున్న యది చూచుతమ్ముఁడా • చెన్నుఁదొరఁగి;
ఎట్టిదుఃఖంబుగల్పించె • నీశ్వరుండు.

చ. జనకుని సత్యమున్నిలుప • సమ్మతిమైనరుదెంచి ఘోరకా
ననములసంచరించుచు న • నారతమాపదలొందుచున్న యీ
మనలను దుఃఖసాగరని • మగ్నులఁ జింతలు వాపి యాజనా
ర్దనుఁడు సుఖింపఁజేయునొకో? • తమ్ముఁడ! యెన్నటికైన సత్కృపన్.

లక్ష్మ—అన్నయ్యా! మనయీశోకములకు హేతువా కైకేయిసుండీ—

తే. గీ. దానినప్పుడపరిమార్పఁ • దలఁచి నేను,
జూదుకరవాలముగ్రహించి • నాఁడ; నంత
మీరు వలదని వారించి • నారు నన్నుఁ
గాన నీయిట్టికష్టము • లొలిగె మనకు.

ఆదురాత్మురాలిని మట్టుపెట్టిన నాయనగారు మీకే పట్టముగట్టుదురు. ఈవనవాసాది దుః
ఖములు లేక సుఖంచుచునుందుముకదా.

రామ—లక్ష్మణా!

క. ఎట్టిమహాపాపములొడిఁ,
గట్టితినో? పూర్వమందుఁ; • గావున నేకదా
యిట్టివి కష్టములబ్బెను,
గట్టా! స్త్రీహత్యఁగూడ • గావించెదమే?.

(అనిసీతముఖముఁజూచి) ఏమిది? ఈజానకియింకను మేలొల్కొనకున్నది.

లక్ష్మ— నేఁడుభగవత్పూజార్థమై చాలపుష్పములుగోసినందుచేత నీమె కడుడస్సినది. శిరీష
కుసుమ సుకుమారశరీరయగు నీరాజదారిక కీయలజడి కల్పించిన యాపరమేష్ఠి నిం
ద్యుఁడుగద. ఆమూలదైవమునే మనినిందింతును?

రామ— తే. తమ్ముఁడా! దైవమునుదూఱఁ • దగదు మనకుఁ
...ర్వజన్మమునందునీ • ముద్దుగుమ్మ

కొందఱిచేసినపాపంబు • తోయజాక్షి
కట్టిగా నాపదఁ గల్పించె • నింతనిజము.

సీత—(ఉలికిపడిలేచి) అయ్యో! ప్రాణనాయకా! రామచంద్రా! వేగవచ్చినన్ను రక్షింపుము.

రామ—(తత్తరపాటుతో) దేవీ! భయపడకుము, ఇదిగో నేనునీదగ్గఱనేయున్నాను, భయపడకు. ఏమది చెప్పుము.

సీత—(అదివినక యేమఱల) అయ్యో! ప్రాణనాయకా! రామచంద్రా! రక్షింపుము. నిర్భయంబున నీరాక్షసుఁడు నన్నెత్తికొనిపోవుచున్నాఁడు.

రామ—దేవీ! నేనునీయొద్దనేయున్నాను. కన్నులువిప్పినన్నుఁజూడుము భయపడకు.

సీత—(కన్నులువిప్పి) ప్రాణేశ్వరా! రక్షింపుము. (కౌఁగిలించుకొనుచున్నది)

రామ—ప్రాణేశ్వరీ! నీకువచ్చినభయములేదు. ఇదినిశ్చయముగాస్వప్నము. అదియె ట్లా తెల్పుము.

సీత—అయ్యో! ఏమిచెప్పుదును. మీరిద్దఱునింటలేనితఱి నీపర్ణశాలకొకకపటసన్యాసి యతిశ్రోత్రియుఁడు భిక్షకేతెంచెను. నిమ్మటనేనాతనిందోడితెచ్చి యర్ఘ్యపాద్యాది విధులంబూజించి యాతనింబరితుష్టునిఁజేసితిని—

రామ—ప్రాణనాయకీ! మేలు. నీవుకలలోఁగూడ నతిథిపూజాధురంధరివై కీర్తిగాంచుచున్నావు. తరువాత.

సీత—అంత నామాయాభిక్షుకుండు పదితలలుగలదొకపిశాచియై నన్నుమోహించితినని యభీష్టంబు నాకుందెలిపిన నేనందులకియ్యకొనకున్న నన్నుంబట్టి బలవంతముగాఁ దనయరదంబుపైనిడికొని పోవుచున్నట్లుకలగంటిని.

రామ—దేవీ! నేనునీప్రక్కనుబడలియుంటగాఢ నిద్రాపరవశవైననీకిట్టిస్వప్నము గలిగినది. ఇదియునుగాక ఘోరాకారులగు రాక్షసులఁ బలుమాఱు నాడుచుంటభయాతురచిత్తవై పలవరించెదవు. అంతేకానిదీనివలన నీకిసుమంతయైన హానిఘటిల్లదుసుమీ.

లక్ష్మి—అన్నయ్యగారూ! ఇదికలగాదండి—

చ. దనుజులుమాయఁబన్నెదరు • తద్దయు, దానినెఱుంగఁజాలవా
వనజదళాక్షికెయ్యది వి • పత్తులు చేకురనున్నవో కదా?
వనములఁగందమూలఫల • పారణనైన సుఖింపనీకయిం
కనుమఱియేమియాపదలఁ • గల్పనచేయునొ? దైవమక్కటా!
(తనలో)

మ. అనుజాల్ బాంధవులున్ధరావరులుఁ బా • దాక్రాంతులై కొల్వఁగా
దనుజారాతియుఁబోలె భాసిలుచు న • ద్యద్విక్రియుం డైనయీ
జననాథాగ్రణిరాముఁడీ విధమునం • జంద్రాస్యతోఁ గూడనీ
వనమధ్యస్థితపర్ణశాలనువసిం • పంజేసితే దైవమా !

ఇట్లువిచారించుచున్న మమ్మునూఱడించువారెవ్వరు? మమ్మామేమేయూఱడించుకొనవల
యును.

సీత—ఏమదిలక్ష్మణా! నీవువిచారించుచున్నావు? పురమువిడిచివచ్చినదిమొదలు ఇదివఱకు స
లిలపానమైన సలుపక యుపవాసములఁగ్రహించుచున్నావు. తల్లినెడబాసివచ్చుటఁజిం
తాసముద్రమగ్నుండవై యుంటివా? లేక మీయన్నగారు నిన్నేమైన ననిరా?

లక్ష్మ—తల్లీ ! తల్లిదండ్రులవలె మీరిద్దరునన్నరసిరక్షించుచుండ నాకువిచారమేల?
దైవానుగ్రహమున నాకుక్షుత్పిపాసలు లేవు. ఇదియునుంగాక యీపదునాల్గువత్సరం
బులుభుజింపక యుపవసించియుండనాకు నియమముగలదు. అంతియకాని నీమదిన
న్యముఁగాఁదలంపకుము.

రామ—(ముందుచూచి) లక్ష్మణా! భస్మాంగుఁడై సదాశివునివలెఁ బ్రకాశించుచు మన
కడకువచ్చుచున్న యీమునికుమారునకెదురుగ నరిగియాతనినిటకుఁదోడ్కొనిరమ్ము.

సీత—ప్రాణేశ్వరా ! అతఁడునిజముగా మునికుమారుఁడో లేకమాయాముని వేషధా
రియైన రక్కసుఁడో? అదిదేవర ముందుగ విచారింపవలయును. రాక్షసులనేక మా
యలుగల్పించుచుందురు. వానినెఱుంగమనకశక్యము.

లక్ష్మ—వదినెగారూ ! మీరుచక్కఁగానాలోచించితిరి.

రామ—(సీతపైహస్తమువైచి) దేవీ ! ఎవ్వఁడైననేమి?

ఉ. అతఁడుమౌనిపుంగవుఁడె • యైన సభక్తిసపర్యలిచ్చిసం
ప్రీతుని జేసి పంపెదను; • ప్రేయసి ! రక్కసుఁడైన వాని నా
శాతశిలీముఖప్రతతిఁ • జక్కడఁగించెద నీవుమెచ్చ; నో
శీతకరాననా ! భయముఁ • జెందెదవేటికి? మాటిమాటికిన్

(అప్పుడాత్రేయుఁడనుమునికుమారుఁడుప్ర.)

రామ—(ఎదురేగి) మునికుమారా ! నమస్కరించుచున్నాను.

ఆత్రే—జయము జయము. ఇక్ష్వాకుకులపయఃపారావారరాకాసుధాకరా !

రామ—స్వామీ , ఇచ్చటఁగూర్చుండి దేవరవృత్తాంతమొక్కింత యెఱిఁగింపవేఁడు
చున్నాను.

ఆత్రే — (కూర్చుండి) ఓయీ! భానుకులప్రదీపకా! నేనాత్రేయుఁడను మునికుమారుఁడను. ఈయరణ్యంబునఁనె మాకాపురంబు. ఈప్రాంతమున వసించియున్న మునులందఱు నీకొకటి విన్నవింపుమని నన్నిటకంపిరి.

రామ — ఆమహాత్ములసందేశము విన సావధానుఁడనై యున్నాను. సెలవిండు.

ఆత్రే — “ రఘూత్తమా! సత్యవాచాధురీణుండవై తండ్రిసత్యంబు పాలించి భార్యానుజోపేతుండవై సకలసంపదలవిడనాడి యీఘోరదుర్గమారణ్యంబులకు వచ్చి సూర్యకులప్రసూతుల ధైర్యంబవలంబించి తాపసరక్షణార్థివై మాయామయులగు దైతేయుల నభంజించి మాకు బ్రదుకు మాపితివి. చిన్నతనంబునందె మునికులసార్వభౌముండగు విశ్వామిత్రునివెంటనరిగి తాటకియనురక్కసి నేయునగీటఁగిరించి యాతపసిజన్నంబు నిర్విఘ్నంబుగా నెఱవేర్చితివి. అట్టినీకీర్తి జగన్నుతమై వెలుంగుచున్నయది. ఇదివఱకు దుర్మార్గులగు పిశితాశనులు మా తపోయజ్ఞాదికర్మంబులకు విఘ్నంబొనరించుచుంటచే మిగుల నిడుమలఁగుడిచితిమి. ఇప్పుడో? చతుర్దశభువనపరిపాలన సమర్థుఁడవగు నీకృపాకటాక్షమునకుఁ బాత్రులమై సకలసుఖములనొంది సుఖించుచున్నారము. తపస్సులును యాగాదిసత్క్రియలును నిరంతరాయములుగ జరుగుచున్నందున మేముగాదు ముల్లోకములవారును మిగులసంతసించి నిన్నే కొనియాడుచున్నారు. నీయనుజుండును సకలసద్గుణంబుల భవత్సదృశుండు. నీభార్య మహాసాధ్వి విదేహరాజనందన త్రిలోకపూజ్య. ఇట్టి మీ మువ్వురును భువనరక్షణార్థంబు జన్మించినవారుకాని మానవమాత్రులుకారు. ఓరాఘవా!

తే. గీ. సురలు దైత్యులు ఘోరసం • గరము నెఱ్ఱ,
దనుజులనురూపుమాపి మీ • తండ్రిగారు
నముచిఘస్మరునర్ధాస • నంబునందుఁ,
గూరుచుండిరి దేవత • ల్గొలిచియుండ.

కావున నర్కకులసంభవులగు రాజన్యులకు వార్తరక్షాపరత్వమును, ధర్మమార్గానువర్తనమును, దుష్టశిక్షాసమర్థత్వమును, సూనృతానురక్తియు నైజగుణంబులగుట వారలకీర్తి భువనత్రయంబున వ్యాపించి వెలుంగుచున్నచో నిన్ను మేము కొనియాడుట గొప్పకార్యముగాదు. అయినను బంకనిర్మగ్నుండైన మానవుండు తన్నుద్ధరించినవాని సంభావించుట లోకాచారముగనుక సకలమైనట్టి యాపదలనుండి తొలఁగించి మమ్ము రక్షించినందులకు నిన్ను బహూకరించుట మాకావశ్యకము. అయినను బీదతాపసులముగాన మేమందఱము నీకు వందనపూర్వకముగా నమస్కరించుచున్నాము. భవత్కార్యో

ప్రవిముక్త దారుణనిశాతసాయక పరంపరావిర్భూతమహాగ్నికీలల మిడుతలువోలె నిశాటులు సమసిరి. అయినను—

చ. జనవర ! రావణుండను ని ♦ శాచరుఁడొక్కఁడులంకనుండు ; వా
తనివలనజ్జగత్త్రయము ♦ దల్లడమందుచునుండెఁ ; జేరికిం
గొనఁడుసురాసురాదులను; ♦ క్రూరుఁడు, దిక్పతులజ్జయించినాఁ
డనుపమశౌర్యవంతుఁడు, ద ♦ శాననుఁడాతఁడజేయుఁడేరికిన్.

ఆరాక్షసాధమునినిర్జించుటమాత్రము నీకవశ్యము. కావునఁదద్వధార్థ మరుగుదువుగాక” అనినీతోవిన్నవింపుమనిరి.

రామ—స్వామీ ! ఆమహాత్ములువన్నెలఁగాఁగొని యాడవలసినదికాదు. గురుజనాజ్ఞానిర్వహణంబె మాకవశ్యకరణీయంబగుటచేత—

తే. గీ. అజగత్కంటకుండగు ♦ నసురుఁబట్టి
శీఘ్రకాలములోనె ♦ శాసింతునమ్ము
ఈవనంబున నేనుండు ♦ నెంతకాల
మంతకాలముఁదమకేమి ♦ హానిగలుగ
దనుచువారలతోడమ ♦ హాత్మ ! చెపుమ.

మఱియు నోతాపసాగ్రసరకుమార !

తే. గీ. అఖిల సంపదలను విడ ♦ నాడియిట్టు
లడవులకురాక దనుజవ ♦ ధార్థమునుమి.
జగమునెల్ల నరాక్షస ♦ ముగనొనర్చి
మఱియయోధ్యకు రాముఁడు ♦ మఱలుననుమి.

“మీయనుగ్రహంబున సురాసురగరుడోరగాదులువచ్చిన లెక్కసేయ. ఉద్దండధనుర్దండధరుండనై నిలిచిననన్నుజయింప నేరికిందీరదు. పఙ్క్తికంఠునిఁబుత్రమిత్రసోదరభృత్యామాత్యసహితంబుగ సంహరించి మీచింతఁబాపెద. నేటినుండియు విచారముదక్కసుఖంబుగనుండుఁడి.” అనినావచనములుగానామహామునులకు విన్నవించునది.—

అత్రి—(సంతోషముతోలేచి) ఇక్ష్వాకుకులతిలకా ! రామచంద్రా ! ఇట్టిమహోపకారముచేయుటకునీవేసమర్థుఁడవు. కేవలమయ్యసురాంతకుండవగుటనీకెల్ల శుభంబులు నేకూరును. నేనునాయాశ్రమంబునకరిగెద.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రామ—దేవీ ! లోకములోనొక్క కార్యమునకే కొందఱువిచారించువారును మఱికొందఱు సంతసించువారునుందురు.

చ. వనముల నీవిధంబున వి • పత్తులనొందఁగఁజేసితే విధీ !
యనుచితఖేదమానసుల • మై మనముండఁగ నీయరణ్యమం
దున న్మునులాపదల్గడచి • తొయ్యలి ! సౌఖ్యసుధాబ్ధిఁదేలి యిం
కను వనభూములందిరుగఁ • గా నను వేడెద రెల్లకాలముల్

సౌఖ్యవంతులితరులకష్టముల నెఱుంగఁజాలరను లోకోక్తి నిదర్శన మిదియేసుమా ప్రాణేశ్వరీ !

లక్ష్మ—అన్నయ్యా ! సకలజనాహ్లాదకరుండగు చంద్రుండు చక్రవాకములకు మనఃఖేదంబొనరించును, సకలలోకభాసమానుండగు భాస్వంతుని రాకకు జలజంబులు వికాసమొందును, కలువలు ముకుళనముఁజెంది విషాదమొందును. కావున నేకవిషయమున నే కొందఱు ఖేదంబునొందుదురు. మఱికొందరు ప్రమోదము నొందుదురు. సకలమైన సంపదలను విడచి విపినంబులకరుదెంచి యుంటిమి కావున మనము విచారించుచుంటిమి. మౌనులో? నిరంతరంబును దమకపాయంబు కల్పించెడి రాకాసిమూకల మనము కడఁతచినందువలన నిరపాయులై సుఖించుచున్నవారు.

సీత—(ఆశ్చర్యముగ ముంగటఁగనుంగొని చిఱునగవుతో) ప్రాణేశ్వరా ! అదె చూడండి. క్రొమ్మెఱుంగుకరణి వెలింగెడు నిజదేహకాంతిచే నీయాశ్రమప్రాంతమునంతయుఁ బ్రకాశింపఁజేయుచు నొక్క యపూర్వమైన కనకమృగము మనపర్ణశాలవాకిట నిలచియున్నది. చిన్ననాటనుండియు మీరు నాకుఁజనువొసంగి నాకోరికలెల్లఁదీర్చుచు నన్నాదరించుచుందురు. కావున మిమ్మొకటి యర్థించెద. ఎట్టులైన నీహరిణంబును బట్టి తెచ్చి నాకీవలయును. ఒకవేళ నామృగంబు మీకుఁజిక్కకున్న దాని భవదాశుగంబున వధించి చర్మమైననిటకు దెచ్చి నాకొసంగి నన్ను సంతసింపఁజేయుట నాయభీష్టము. ఇందుకుమీ రాగ్రహమ్మువహింతురేమో యని మనంబున భయంపడుచున్నాను. నాయెడలఁగూర్మి కలదేని యీ నామనోరథంబు దీర్పుఁడు.

రామ—(సీతముఖముఁజూచి) ప్రాణనాయకీ !

ఉ. ఈవిధినింత వేడఁగను • నేటికి? జానకీ ! నీమనోరథం
బేవిధినైనఁ దీర్పుటది • యెంతయు సమ్మతి నాకుఁ; గావునన్
దేవిరో ! యామృగంబునిటఁ • దెచ్చెదఁ జిక్కినఁ; జిక్కకున్నచోఁ
జావఁగ జేసి దానిదగు • చర్మమునైనను దెచ్చి యిచ్చెదన్.

(లక్ష్మణునితో) తమ్ముఁడా ! నాశరాసనమును దూణీరయుగ్మంబునిటు దెమ్ము. నేనిప్పుడ పోయి యీ బంగరులేడిని దెచ్చి యీతలోదరికర్పింపవలయును. నీవును—

తే. గీ. భూమిసుతామణి నిపుడేను • బోయి యా మృ
గంబు నిటఁ దెత్తుఁ నంతదాక • కాచియుండు
మనుజ ! యేమరకుండుమీ • జనకసుతను
నేను వచ్చెద నిముషంబు • లోనె యిటకు.

(అని లేచుచున్నాఁడు)

లక్ష్మ—(రామునిహస్తమును బట్టుకొని) అన్నయ్యా ! వేగిరపడవలదు. పెద్దలు మీతో మనవి చేయఁజాలను గాని యది—

తే. గీ. మనుకులోత్తమ ! రాక్షస • మాయగాని
కనకమృగ మనితలపోయఁ • గాదు సుండి
కానిచో నిట్టి యద్భుత • మైనమృగము
నెచటనైనను మున్ను వీ • క్షించినామె?.

ఇది నిజమైన లేడి కాదండీ ! అన్నగారూ ! ఇంకొక విశేషం బెఱింగించెద.

మ. జననాథాగ్రణి ! యాలకింపు ముని వి • శ్వామిత్రుఁ డస్మానిచే
సినయాగంబునకీరు రక్షకులరై • శిక్షించి వారొక్క దై
త్యుని, మారీచుఁడు వాఁడు, క్రూరుఁడు, జగ • ద్ద్రోహుండు, దన్మాయచే
ఘనలంజికలుపెట్టి బంగరుమృగం • బై తోచె నిప్పట్టునన్.

రామ—లక్ష్మణా ! ఏమిట్లు పలికెదవు?

తే. గీ. ఈతలోదరి వేడిన • దెట్టిదైనఁ
దెచ్చియిచ్చుట నాకుఁ బ్ర • తిజ్ఞ సుమ్మి
అందువలనను దమ్ముఁడా? • యిందువదన
కిప్పుడా లేడిఁ దెచ్చియు • ర్పింపవలయు.

నీవు నామాటకడ్డు చెప్పక దక్షిణంబ నాకర్మ్మకంబిటు తెమ్ము.

లక్ష్మ—(విచారముతోఁ దనలో) సమస్తము నెఱింగిన యీరఘుకులసత్తముఁడగు మా యన్నగారు.

తే. గీ. ఎంతబోధించినను నిసు • మంతయైనఁ
జెవిని బెట్టఁడు నే నేమి • సేయువాఁడ?
దైవమే వానిచేయఁగఁ • దలచెనొక్కొ?
అకట ! విధి చెయ్వు తెలియఁగంగ • నగునె యొరుల.

(ప్రకాశముగా) అన్నయ్యా! ఇది యుక్తముకాదని తెలిపితిని. అపై నేఁ దమచిత్తము. దే
వర శాణబాణాసనములివిగో కైకొనండి. (ఇచ్చుచున్నాఁడు.)

రామ—(పుచ్చుకొని)

ఉ. తమ్ముఁడ యామృగంబు నిటఁ • దప్పక తెచ్చెద నంతదాక నీ
విమ్మహిజాత సీత నిట • నేమరకుండుము; రాక్షసాథముల్
దిమ్మరుచుందురీవిపిన • దేశములందున నట్లుకావునన్
సమ్మతి నీకృశోదరిని • జానకిఁ గాచుచునుండగావలెన్.

అప్రమత్తుండవై యీదేవిని రక్షించుచుండుము. నేనా క్షణముతోడ నిమేషములో
న వచ్చెదను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

లక్ష్మ—(విచారముతో) అయ్యో! సకలోర్వీనాథమకుటఘటితనవరత్నకాంతిపుంజరంజిత
పాదాంబుజుండును, భానుకులప్రదీపకుండునునగు నీ రామభద్రుని కింకరుల కేమికీడు క
లుగనున్నదో కదా? రాక్షసమాయ నెఱుంగక యదినిక్కపు కనకమృగంబని తలపోసి
దానిసిఱుందనరిగినాఁడు- పరిపూర్ణానుగ్రహంబున నాయిందిరాకాంతుండు మమ్మర
సి రక్షించుంగావుత.

సీత—లక్ష్మణా! ఏమిది? మీయన్నగారు తడవు మసలుచున్నవారు. ఈయాశ్రమద్వా
రంబున నిలిచియున్న మృగముఁ దెచ్చుటకింతయాలస్యమేలనోకదా? నాహృదయ
ము చాలఁ దత్తరపడుచున్నది.

(తెఱలో) హా! తమ్ముఁడా! లక్ష్మణా! లక్ష్మణా!
రక్షింపుము. రక్షింపుము.

ఉ. నామది మోసపోతి, హరి • ణంబని నమ్మితి? గాదు దానవుం
డేమృగరూపమెత్తి నను • నీకిర్యవంచనజేసి తెచ్చిమా
యామయుఁడిందిరాలమహి • మాతిశయంబున నాపయింబడెన్
బ్రేమనువచ్చితోడుపడవే! యనుజా! దివిజారిమర్దనా!.

సీత—(తొట్రుపాటుతో) లక్ష్మణా! నీయన్నగారికి విపత్తుసంభవించినది. రక్షింపుము
మీదెఱుంగక యొంటిగా నీహరిణంబును దేఁబనిచితిని. ఆమహాత్మునకేమికీడు సంభవించె
నోకదా? అయ్యో! లక్ష్మణా వేగఁబోయి యాపత్సముద్రమున మునుఁగుచుండగు నీయన్నగా
రినుద్ధరింపవోయి. హా! రఘునాయకా! ఎచ్చోట నేమిచేయుచున్నవారు? మీకింత
దైన్యమునకుఁ బనియేమి? మీకు దోడు మీతమ్ముఁడుఁ వచ్చుచున్నాఁడు. అతిదుఃఖ
మును బొందకండి మఱఁది! లక్ష్మణా! వేగఁబొమ్ము.

ల—చ. తరుణి భయంపడం జనదు ♦ దానవుఁ డొక్కఁడు లేడియైన మా
పతివెంటనేగి బలు ♦ నారసమొక్కటినాటసేయఁగా
ధరణికిఁగూలి రక్కసుఁడు ♦ తమ్ముఁడ ! లక్ష్మణ ! యంచు నార్చెసుం
దరి వినుమంతె కాని రఘు ♦ నాయకు మాటలు గావు నమ్ము మీ.

అమ్మా ! అప్రతిమప్రతాపోద్దీపితుండును భుజబలపరిరక్షితసకలలోకుండును నగు మా యన్నగారొక్కొ దైన్యమునొందెదరు? దుర్మార్గుండైన యామనుజాశనుండు మనలవంచించుటకై పన్నినరాక్షసమాయకాని మఱియొకటికాదు నీమనంబున శంకవిడచి ధైర్యమవలంబింపుము.

సీత—(కన్నీటితో) అక్కటా ! లక్ష్మణా ! అరణ్యమధ్యంబునం జిక్కి నాజీవితేశ్వరుండు తల్లడపడుచున్నచో నాకు ధైర్యమెట్లు కలుగును? తండ్రీ ! లక్ష్మణా ! మారుమాటాడక తక్షణంబ నీయన్నగారిని రక్షింపఁబోవోయి.

లక్ష్మ—ఉ. తల్లడమందెదేల? వని ♦ తామణి ! యేమి భయంబు లేదు, నీ
వల్లభుఁడైన రాముఁడసు ♦ పవ్వలకైన నజేయుఁడౌటచేఁ
దల్లవపాణి ! సుంతయు ♦ నపాయము గల్గదు నమ్ముమమ్మ నీ
యుల్లమునన్విచారమును ♦ నొందకుమమ్మ ధృతింధరింపుమా.

అమ్మా ! ఆపద్రక్షకుండగు నీమనోవిభునకేమియు నాపదకలుగదు. కల్పాంతనైనియాగ్రహ తారకంబులగతులుదప్పును. ఆకసంబువిఱిగి పైఁబడును. హరిహరాదులకైన నజేయుండగు రామచంద్రునకు భయము లేదు. దుఃఖింపకుండుము. నిన్నుఁ గాపాడుటకునై నన్ను మాయన్నగారిచటనుంచినారు. అందువలన నిన్నిప్పుడు విడచిపోవుట నాకు ధర్మంబు కాదు.—

సీత—(రోషముతో) ఓరిగురుద్రోహీ ! ఆవలనన్నగారు విపత్సముద్రమునమున్గియుండిన నాయన ననుసరింపధర్మంబుగాదంటివి. తమ్ముఁడవని నిన్ను నమ్మినయా నరనాయకుని నిందింపవలయును గాని నిన్నేమనవలయును. లోకంబున సవతుల బిడ్డలకు సహజమైన శత్రుభావంబే కలుగును గాని మైత్రియేల కలుగును. దురాత్ముండై కైకేయి నందనుండగు భరతుండు రాజ్యంబుగొని మమ్ములనడవులపాలు చేసెను. నీవును బరమభక్తుండునుం బోలెఁగపట హృదయుండవై మమ్ముల వెంబడించి నీయన్నగారికపాయంబు ఘటింపనున్నవాఁడవు. అన్నగారు గతించిన నన్నుఁగొంపోయి నాతో సుఖింపఁదలఁచినాఁడవు కాఁబోలును. ఓరి పాపీ ! మదాంధీభూతచేతస్కుండవై యిట్లు విచారించితివి కాని పరమసాధ్వినగు నన్ను ముట్టుటకు నీకు తరముకాదు. సురాసురాధినాథులకైన

విడుచుదువటరా? దురాత్మా! తమ్ముండవని నరనాయకుండును మఱఁదివని నమ్మితిమికాని యిట్టి కపటోపాయంబు పన్నెదవని కలనైనఁ దలఁచకుంటిమి. మమ్ముల జింతాకూపారంబున ముంచుటకునై తుచ్ఛతాపసరూపంబు గైకొన్న కిరా వుగాని నిక్కపు రాకొమరుండవే? ఆ! దుర్మార్గుండవు పరమపావనుండగు నాదశరథేశ్వరునికడుపునఁ బుట్టితివి రా. ఇట్టిపాపాత్ముండవు. నీముఖంబు నేఁ జూడనొల్ల. తొలంగిపొమ్ము.

లక్ష్మ—(చెవులుమూసికొని కన్నీటితో) హరిహరీ! ఎంతమాటంటివి? ఓభూపుత్రీ!

తే. గీ. తల్లివే నీవు రాముఁడె • తండ్రియందు
నెమ్మనంబునఁ జాలగా • నమ్మియుంటిఁ
గాని నామది నేనొక్క • కపటమెఱుఁగఁ
దల్లి! యందు కాయబ్జజా • సనుఁడె సాక్షి.

అట్టి నాయంతరంగంబెఱుంగక క్రోధావేశంబున నిట్టి నిష్ఠురోక్తులు పల్కితివి. హరిహరాదులు సురాసురగంధర్వాదులు సాక్షిగ నేనొక్క యపరాధ మాచరింపను. యుక్తాయుక్తవిచారణలేక యిట్లంటివి కాన నాకిట నిల్వఁగూడదు. ఏమైనను సరే. నే నిప్పుడ కదలి యా రఘురామునిపాలి కరిగెద. నీపాతివ్రత్యంబె నిన్ను రక్షించుఁగాక! (కొంతనడచి తనలో)

చ. పలుమఱు వేడిన న్వినక • బంగరు లేడియటంచు నమ్మి తా
నడవుల కేగె రాముఁడటు • లాతనికై మదిఁ జింతనొందనా?
సలలితగాత్రి యా ధరణి • జాత యెఱుంగక యాగ్రహంబునం
బలికిన నిష్ఠురోక్తులకు • భావమునందు విషాదమొందనా?

మాయన్నగా రీమెను జాగరూకతతోఁ గాపాడుచుండుమని నియమించినారు. మాయా మోహితయై యీసీత రామునికడకుఁ బొమ్మని నిష్ఠురోక్తు లాడుచున్నది. ఇప్పుడేమిచేయుదును? ఈమె పల్కిన పలుకులు వాలుటమ్ముల పగిది నాయంతరంగము నొప్పించుచుంటచే నిట నిల్వఁజాలను. ఓపృథివ్యాది పంచమహాభూతములారా! ఓ సూర్యచంద్రాదులారా! మీరు కృపాళులరై యీసరోజాక్షిని గాపాడుఁడి. ఓభూదేవీ! నీకుమార్తెను నీవే రక్షించుకొనుము (నిష్క్రమించుచున్నాఁడు)

సీత—(విచారముతో దనలో) అయ్యో! నాకేమి కీడుసంఘటిల్లనున్నదో కదా? నా కుడికన్నదరుచున్నది. నా మనోనాయకుండగు రామభద్రున కేమియుం గీడు కలుగకుండుఁగాక. (ముందుదిలకించి) ఈ మహానుభావుఁడైన యతీంద్రుఁ డెవ్వఁడో

యాశ్రమమును పావనము సేయవచ్చెడి నారాయణుండు గాఁబోలును. ఈతని సేవించి కృతార్థురాలనయ్యెదను. (అని లేచి యెదురుగ నడచుచున్నది)

[అప్పుడు సన్న్యాసివేషధారియైన రావణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

సన్న్యా—(తనలో) ఆహా! ఏమి యీమె రూపలావణ్యాతిశయము? నాసహోదరియగు శూర్పణఖ చెప్పినంతకంటె వేయిరెట్లెక్కుడుగఁ బ్రకాశించుచున్నది. ఈసుందరి నే విధముననైన వంచించి నాలంకకుం గొనిపోయి యీమెతోఁ గ్రీడింపవలయును. అందుకొఱకేగదా మాయామృగస్వరూపంబున రామలక్ష్మణుల నాశ్రమమునుండి కడు దూరమునకుఁ గొంపోవ మారీచునంపితిని. అతండట్లొనర్చి నాకు మనఃప్రియమాచరించెను. భద్రా! మారీచ! స్వామికార్యనిర్వాహకుండవైన నీకు స్వర్గసుఖంబులు సంభవించుఁగాక! (ప్రకాశముగా) భవతిభిక్షాందేహి.

సీత—(భక్తితో) స్వామీ! లోనికివిచ్చేయుఁడి. మీకు నమస్కారము.

సన్న్యా—కళ్యాణసిద్ధిరస్తు! (అని లోనికిఁబోవుచున్నాఁడు)

సీత—ఓమహాత్మ! ఈదర్భాసనంబున విశ్రమించి యీసేవకురాలొసంగుసపర్యలంగీకరింపఁ బ్రార్థించుచున్నాను.

సన్న్యా—ఓసుందరాంగీ! నీచేయుపూజలకు సంతుష్టాంతరంగుండనైతిని; నీవెవ్వతె వియ్యారణ్యంబుననొంటిమైనుండుటేల? నీవృత్తాంతమంతయు దాచక నాకుఁ జెప్పుము.

సీత—స్వామీ! మిథిలాపురాధీశుండగు జనకచక్రవర్తి నాజనకుండు. ఈభూదేవిమా జనని, సూర్యకులసంభూతుండును నయోధ్యాపురాధీశుండునగు దశరథుండుమామ. తత్పుత్రుండు రామచంద్రుడు నామనోనాయకుండు. తండ్రిసత్యంబు నిలుపుటకై నామనోధవుండు నాతోడను దమ్ముడగు లక్ష్మణునితోడను నీయరణ్యంబులకువచ్చి యీపర్ణశాలయందున్నవాఁడు. అమహాత్ము డనుజసమేతుండై యిప్పుడరణ్యమధ్యంబున కరిగినాఁడు. అతనియెడ నాకు సంశయముగానున్నది. నాప్రాణనాయకుని వృత్తాంతమేమైన మీకుఁదెలిసిన యానతిండు.

సన్న్యా—(ధ్యానమునభినయించుచు విచారముతో) నేనుదివ్యదృష్టిని జూచితిని. అయ్యో నేమనిచెప్పుదును? అవిధంబున నీచేఁబ్రార్థితుండై రాముండామాయామృగంబువెంటఁ జాలదూరమరగిన నాకురంగరూపధరుండగు మారీచుండు నిజరూపంబును ధరించి భ్రాంతిఁజెందిన నీపతిపయింబడి తనచేతనున్న కరవాలంబున నాతని శిరంబు ద్రుంచివైచెను.

సీత—హాప్రాణనాయకా! రామచంద్రా! (మూర్ఛిలుచున్నది)

సన్యా—దేవీ ! ఊఱడిల్లుము.

సీత—(లేచి) హా ! ఇక్ష్వాకుకులతిలక ! హా ! విశ్వామిత్రయాగసంరక్షక ! హా కౌసల్యాగర్భశుక్తిముక్తాఫలా ! నన్నొంటరిగా విడచిపోతివా ! ప్రాణేశ్వరా !

సన్యా—దేవీ ! పిమ్మట నీచేఁ బంపఁబడిన లక్ష్మణుండటకేఁగి ఖండితశిరుండై పడియున్న యన్నగారిం జూచి తానును బ్రాణపరిత్యాగంబు గావించుకొనియె.

సీత—హా ! లక్ష్మణా ! నీవదృష్టవంతుడవు నీయన్నగారిని గలసికొంటివి. నాకాభాగ్యము గలుగదాయెను. హా ! ప్రాణేశ్వరా ! (అని రోదనము సేయుచున్నది)

సన్యా—దేవీ ! ఇట్లుగతించినవారికై విచారింపనేమి ప్రయోజనము ? వారిపైఁ బ్రేమవిడచి నాతోడరమ్ము. నాపట్టణంబున నీయిచ్చవచ్చినట్లుండువుగాని.

సీత—అయ్యో ! ప్రాణనాథుని మరణమునకు ఖిన్ననైయున్న నన్ను దనతోఁగూడియుండుమని యడుగుచున్నాఁడు. ఓతల్లీ ! ధాత్రీదేవీ ! నీకూఁతురనగు నాకిట్టియిక్కట్టులు సంప్రాప్తమగుచుండఁ జూచుచుంటివికదా. హా ! ప్రాణేశ్వరా ! (అనిభూమిపైఁబడుచున్నది)

భూదేవి—(రావణునికగుపడని రూపముతో సీతను గౌఁగలించుకొని రహస్యముగా) అమ్మాయీ ! లెమ్ము. నీప్రాణనాథుఁడు చిరంజీవియై యున్నవాఁడు. ఈదుర్మార్గుఁడు లంకాపురాధీశుండగు రావణుండను దైత్యాధముండు. నిన్నెట్లైన మఱపించి తనపత్నిఁగాఁ జేసికొనుటకుఁ గపటసన్యాసియైవచ్చి నీమనోహరుండగు రాముఁడనుజసమేతుండై గతించెనని చెప్పినాఁడు. అదికల్ల. రాముఁడు లక్ష్మణసమేతుఁడై ముహూర్తమాత్రమున నిటకురాఁగలఁడు. కావుననీవు విచారింపక ధైర్యమూని యీ దురాత్మ నదలింపుము. (అనిచెప్పి నిష్క్రమించుచున్నది)

సీత—(లేచిరోషముతో) ఓరీదైత్యాధమా ! యతీంద్రుండవని నమ్మి మోసపోతినిగదా. చిరంజీవియైయున్న రాముఁడుగతించెనని యబద్ధమాడి నన్ను నీతోరమ్మని యడుగుచుంటివా ? నిమేషమాత్రము తాళుము. ఖరదూషణాదుల ఖండించినవిధంబున మద్విభుండు నిన్నుఁగూడ మట్టుపఱచును.

సన్యా—(తనలో) ఈమె నావృత్తాంతమంతయు నెఱింగినది, ఇఁకఁదడవుసేయరాదు. (ప్రకాశముగా) ఏమీ ! నీపతినన్నువధించునుగా ! నాపరాక్రమము నెఱుంగవు. నారూపమునుజూడుము. (నిజరూపమునుజూపుచున్నాఁడు)

సీత—హా ! స్వప్నఫలమెంత శీఘ్రముగా ఫలించినది. (మూర్ఛిల్లుచున్నది)

రావ—ఈమెకుఁ దెలివిరాకమున్న లంకకుఁగొనిపోవుటకర్జము.

(సీతనెత్తికొని పోవుచున్నాఁడు)

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

ద్వితీయాంకము.

ప్రదేశము—పర్ణశాలపరిసరారణ్యము!

[రామలక్ష్మణులు, ప్రవేశము]

రామ—(విచారముతో) ఎంతవ్యతిరేకము చేసితివి ? లక్ష్మణా !

తే. గీ. కటకటా ! కాంతనొంటిగాఁ • గరుణలేక
విడిచివచ్చితె తమ్ముడా ! • విపినభూమి ;
నకట ! సుందరియేమయ్యె • నొకొ ? దురాత్మ
లసురులేమాయమొంచిరో ? • యరివనిపుడు.

చ. దనుజుఁడు మోసపుచ్చెవిను, • తమ్ముడ ! జానకినన్ను వేడినన్
గనకమృగంబటంచు నెర • నమ్మి ప్రియాంగనఁ బాసివచ్చితిన్
వనజదళాక్షియేమవునొ ? • పాపపురక్కసులేవిపత్తులన్
మునుఁగనొనర్తురో ? మనల ; • భూసుతపట్టునహానిపుట్టునో ?

నీవైన నటనుండక యిటకేలవచ్చితివి ?

లక్ష్మ—అన్నయ్యా ! వినరానిపరుష భాషణములాడిన నవి ములుకులపగిది నా శ్రవణపుటంబుల వ్రక్కలించిన నటనిల్వలేక మీకడకువచ్చితిని. ఇంతలో నామెకేమి కీడుకల్గును. మీరువిచారము బొందక వేగముగానడచిరండి.

రామ—(పథశ్రమనభినయించుచు)

క. జడమతినై సీతాసతి, నడవులవిడనాడితేమి • యాపదకలదో ?
నడువను బాదములాడవు, కడువడిగానెట్లు నడువఁ • గానగునాకున్.

ఆమాయలేడివెంబడిఁ బరుగెత్తి కడుడప్పియుండి యాపైని 'గోరుచుట్టుపైరోకటిపోటు' చందంబునఁ బ్రియురాలరణ్యంబున నొంటిగా విడువఁబడినదన్న నుడువు ఘోర నా

రాచంబుపగిది హృదయమును భిన్నము సేయుచున్నచో నేనెట్లు తొందరగా నడువనే ర్తును ?

లక్ష్మ—అన్నయ్యా ! మనపర్ణశాల యిటకుఁ జేరువనున్నది. ఆయాసమునోర్చి నడచి రండి.

రామ—తమ్ముఁడా ! నాయెడమకన్ను, నెడమభుజమును నదురుచున్నవి.

తే. గీ. వామలోచనమదరుటఁ ♦ బట్టిచూడ
గొప్పయాపదయేదో ? ♦ చేకూరనుండె
వామభుజమునదరుటఁ ♦ బట్టిచూడ
ఘోరసంగ్రామమేదో ? ♦ చేకూరనుండె.

వేగఁ బర్ణశాలకడకు నన్నుఁ గొనిపొమ్ము.

లక్ష్మ—అదిగో ! పర్ణశాలకనంబడుచున్నది. శీఘ్రముగా నడచిరండు.

రామ—(ఆతురతతో) తమ్ముఁడా నిజముగాఁ గనుపించుచున్నదా ? చింతాకులచిత్తుఁ డనై నేనేదియుఁ గనఁజాలకున్నాను. (విషాదముతో) అయ్యో !

తే. గీ. చేరవచ్చితిమిదిగో కు ♦ టీరమనిన
సాగకున్నది ముందుకుఁ ♦ జరణయుగము !
శిరముపై భారముంచిన ♦ కరణిఁ దోచు !
డెంద మేలనో ? సంతాప ♦ మొందుచుండె.

(ముందుకుఁ జూచి) నాకుఁ బర్ణశాలయించుక యగుపడుచున్నది. కాని—

చ. అనిలమిదేల ? మందగతి ♦ హాయిగవీవదు ! పక్షిసంఘమే
లనో మధురంబుగాఁ గలక ♦ లధ్వనిసేయదు తొంటియట్ల ! నీ
వనమదియేమికారణమొ ? ♦ పాడుగఁ గన్పడుచుండె నాకు ! నా
మనమున ధైర్యమక్కట ! ♦ క్రమంబుగఁ జారుచునున్నదేమొకో.

ఓ దైవమా ! నన్ను దుఃఖసాగరమున ముంపకుందువుగాక—

(నడచుచున్నాడు)

లక్ష్మ—తే. గీ. ఓరఘూత్తమ ! ధృతిమాలి ♦ మీరలిపుడు
కారణములేకయేయిట్లు ♦ కలఁతనొంది
దైన్యమును బొందనేటికి ♦ ధరణితనయ
సంతసంబుననుండు సం ♦ శయమువలదు.

మనముపర్ణశాలను సమీపించినారము ఇందుఁబ్రవేశింపుఁడి.

రామ—లక్ష్మణా! అందుజానకి కుశలముగనున్న దేమోచూడుము- ఆమెవార్త తెలిసి
నపిదపంగాని ముందుగనీపర్ణశాలఁబ్రవేశింపనొల్లను.

లక్ష్మ—అట్లయిననిదిగో నేఁబోయిచూచెదను. (ప్రవేశమునిరూపించి వెదకివచ్చి)
హా? అదృష్టహీనులమైతిమికదా! (అనిభూమిపైఁబడుచున్నాఁడు)

రామ—హా! ప్రాణేశ్వరీ! జనకరాజతనయా! హా. భూపుత్రీ!

(మూర్ఛిల్లుచున్నాఁడు.)

లక్ష్మ—(లేచివిచారముతో) అన్నయ్యా! ఊరడుము.

రామ—(కన్నీటితో)

తే. గీ. ఒకత్రుటికాలమైనను • నోర్వలేవు
నన్నెడబాసియుండఁగ • సన్నతాంగి!
ఇప్పుడెడబాసిపోవఁగ • నేమితప్పు
చేసె? నీరాముఁడోసర • సీరుహాక్షి.

అయ్యో! ప్రాణనాయకీ! జానకీ! నీవులేకుండుటంజేసి—

తే. గీ. జలజములులేనితామర • కొలనుపగిదిఁ
బద్మమిత్రుఁడులేని న • భంబుమాడ్కిఁ
జందురుఁడులేని శర్వరి • చందమునను
జలజలోచన! యీపర్ణ • శాలదనరె.

హా! జనకరాజభవనపతాక

చ. "ధరణియు రాజ్యమున్సిరులు • తల్లియుఁదండ్రియు దూరమైన భీ
కరవిపినంబులంగలుగు • కష్టములైనసహింతు; జీవితే
శ్వర! క్షణకాలమైన నెడ • బాయఁగఁజాలనునిన్న" టంచుఁగా
సరసములాడినావు మును; జానకి! నన్నెడబాసిపోయితే.

నేనీవియోగానలమెట్లుభరింతును? హాప్రాణేశ్వరీ!

లక్ష్మ—అన్నయ్యా! అతిదుఃఖమునుధరింపకండి.

రామ—తే. గీ. లలన! నాపాలిసౌభాగ్య • లక్ష్మి! సీత?
రాముఁడేటికినీకుభా • రముగఁదోచె?
నీవులేకునికి-రాముఁడు • నేఁడుచూడు
మార్పలేనట్టిశాపము • మాడ్కినుండె.

క. నినుగూడియుంటసీతా! వనవాసప్రముఖమైనఁ • బడనోకనాఁడున్
నినుబాసియుంటనిప్పుడు, వనితా! శోకాబ్ధిమున్గ • బాల్పడినాఁడన్.

లక్ష్మ—అన్నగారూ! మూఢునివిధంబున విచారగ్రస్తులరై యుండుటపాడిగాదు. దుః
ఖము నార్చుకొని చేయవలసిన కార్యము నాలోచింపుఁడీ.

రామ—(అదివినకయే) హా! మనోవల్లభా! ఎందుఁబోతివి?

సీ. మనమరయఁగఁగోరి • వనములడాగితే? ఫలములకరిగితే • పద్మగంధి!
కమలపాణిరో! నిన్ను, • ఘాతుకమృగములు గ్రక్కునమ్రింగెనా? • కరుణలేక
ఒంటరిగానట్టు • లింటనుండుటఁజూచి • భయములేశములేక • వనజవదన!
యుక్కునరక్కసు • లెక్కడికైనను • గొనిపోయిరో? నిన్ను • కువలయాక్షి
రాక్షసుఁడుమాయఁబన్నుచు • రంగమగుట
తెలిసినప్పుడెయొకకీడు • కలుగనున్న
దంచునెంచితి నదిసత్య • మయ్యెనిప్పు
డకట! యేనెట్టులీవిరహా • బ్ధిఁగడతు.

లక్ష్మ—మనిమిట నెంతవిలపించిన నరణ్యరోదనమగునే కాని కొంచమైనఁబ్రయోజనము
లేదు. పోయి యాభూపుత్రిని వెదకుదమురండి.

రామ—అయ్యో! దుఃఖభారమునఁగ్రుంగిపోయి లేవలేకయున్నాను- నన్నులేవనెత్తి
మెల్లఁగాఁదీసికొనిపొమ్ము.

క. అడుగడుగునఁబ్రియురాలే
తలఁపునకరుదేరదానఁ • దల్లడపడు నా
యెడదయనుతమ్మిమొగ్గను
వడిముంపందొడగెదుఃఖ • వారధియకటా.

లక్ష్మ—(రామునిలేవనెత్తి నడపించుచుఁదనలో)

తే. గీ. సర్వసర్వంసహాచక్ర • చటులభూరి
భారభరణసమర్థిత • బాహుయుగళుఁ
డైనరామునకకట! నా • హస్తమాత్ర
కావలసెనెట్టువిధియాజ్ఞ • గడువనగునె?.

(ప్రకాశముగా) అన్నయ్యా! మనముపర్ణశాలదాటివచ్చి యొకయరణ్యమునఁ బ్రవేశించి
నారము- ఇందుజానకిని వెదకవలయును.

రామ—(భ్రమతో) ఆమ్మడా! అదిగో జానకి! హా ప్రాణేశ్వరీ! నన్ను విడచి యింతిమా రమేలవచ్చితివి.

[ముందుకునడుచుచున్నాఁడు.]

లక్ష్మ—అది మాధవీలత గాని సీత గాదు.

రామ—(కొంచెము నడచి) ఇదిగో! దేవిహస్తమును బట్టుకొంటిని. హా! నీవియోగాగ్ని చేఁ గాల్పఁబడుచున్న నాశరీరము కోమలదేహమును స్పృశించినంతమాత్రముననే శీతల భావమును బొందుచున్నది.

(అనియొకకొమ్మను బట్టుకొని స్పర్శసుఖము నభినయించుచున్నాఁడు)

లక్ష్మ—అన్నయ్యా? శోకాంధచేతస్కులరై భ్రాంతినొందుచున్నారుగాని వేఱొకటికాదు. మీరిప్పుడు పట్టినది రసాలశాఖగాని జానకిహస్తముగాదు.

రామ—(విచారముతో)

తే. గీ. దారకేఁ బ్రియురాలికరము ♦ సంతోషమయ్యె
నను చునుప్పొంగి చేఁబట్టి ♦ నంతలోన
యౌర! యేమిది వాగ్రహ ♦ చారమననొ?
సతికరముగాకది రసాల ♦ శాఖయయ్యె.

ఓ స్వర్లోకసులారా! ఓ మహాభూతములారా! యీయరణ్యవాసులగు నో మునీంద్రులారా! జానకీవృత్తాంతమేమైన మీ రెఱుంగుదురేని యానతిచ్చి పుణ్యంబు గట్టికొనుఁడి.

[తెఱలో]

మహాత్మా! సూర్యకులసంభవా! రక్షింపుము- వినతయను నామెకుఁ గశ్యపునివలనఁ గలిగిన యనూరుండు గరుత్మంతునకగ్రజుండు మాతండ్రి. అతని ద్వితీయపుత్రుండను. నా పేరు జటాయువు. త్రిలోకకీర్తనీయ భాస్వత్తేజోవిశేషుండును, మీజనకుండునగు దశరథునకెంతయుంగూర్పుసఖుండను. పక్షీంద్రుండను. కపటోపాయంబున మిమ్మువంచించి దురాత్ముండై లంకాధినాథుండగు రావణుండను నిశాచరాధముండు భవత్కళత్రంబును విదేహరాజనందనయునగు జానకీదేవిని గొనిపోవుచున్నతఱి నాభీతచేతస్సు పేరెలుంగున మిమ్ముంబేర్కొని విలపించుచుండుట వీక్షించి యంతరిక్షసంచారినైన నే నవనీతలంబునకు లంఘించి యారక్కసునితో బెద్దకాలంబు యుద్ధంబుచేసి విరథునిఁ జేసి విజృంభించుచున్నయెడ నాదుర్మదాంధుండు మూర్ఛాపరవశుండనైన నన్ను నిజకౌక్షేయకంబున నాపక్షయుగ్మంబు ఖండించి యాపరమసాధ్విని జంకనిడికొని లంకాభిముఖుండై పోయినాఁడు. మీకీవార్త దెలుపుటకునై ప్రాణంబులు చిక్కఁబట్టియున్నాను. ఇటనుండి కదలిపోయి ఋశ్యమూకంబుఁ బ్రవేశింపఁగలరు. అటమీకంతవృత్తాం

తంబువిశదమగును. ఇదిగో నేను ప్రాణములువిడచుచున్నాను.

రామ—(విచారముతో) ఓపక్షిరాజా! నేనునీకడకువచ్చుచున్నాను. అంతవరకు జీవంబులువిడువకుము. (తమ్మునితో) లక్ష్మణా! నేనువచ్చువంతవరకిచటనుండుము.

(నిష్క్రమించుచున్నాడు.)

(తెఱలో) అయ్యో! ఎంతకష్టము. ఎంతకష్టము.

తే. గీ. అసురుజేఁజిక్కియున్న యా ♦ యతివఁజూచి
మనుజభోజన! నిలునిలు ♦ మనియదల్చి
కరుణతోడుతనీపక్షి ♦ వఱుఁడుతాను
నాకొఱకుపోరుసల్పి ప్రా ♦ ణములవిడచె.

లక్ష్మ—(ఆదిక్కుచూచి) ఏమది? తండ్రిగారిసఖుండును విశేషించితనకైపోరాడి యసురులువిడచినవాఁడు నగుటచేఁగాఁబోలును మాయన్నగారాతని కగ్నిసంస్కారాదులుసల్పుచున్నారు. పక్షీంద్రా 'జటాయూ! రామచంద్రునిహస్తస్పర్శనమునఁ బవిత్రుండవైతివి- కావునసీకుఁదప్పక స్వర్గసుఖంబులు సంఘటిల్లఁగలవు. ఆమహాత్ముండు పుత్రభావంబు వహించినీకు దహనక్రియాదులు సల్పుటచేఁ బరమపథంబు నొందగలవు.

రామ—(ప్రవేశించి) నిర్భాగ్యునిబాగుచేయ నెవ్వడోపును? ఒకవేళఁబ్రయత్నించిన నాప్రయత్నము నిష్ఫలమగునుగాని సఫలమేలయగును? అందుకిదియే నిదర్శనము—

తే. గీ. అసురుచేఁజిక్కియున్న యా ♦ యతివఁజూచి &c.

(అనుపైపద్యమును జదువుచున్నాడు.)

లక్ష్మ—అన్నయ్యా! మనముఋశ్యమూకమునకుఁ బోవలయును. వేగనడచిరండి.

రామ—(నడచుచుసీతందలంచి విషాదముతో)

మ. లలనా! రక్కసుఁడెత్తికొంచుఁజనువే ♦ ళన్నన్నుఁజేరంగంటివా?
నళినాక్షీ! వినువీధిఁబోవుతఱిన ♦ న్వీక్షింపరమ్మంటివా?
కలనంబక్షివరుండుసీల్గు నెడదుః ♦ ఖంబగ్గలంబైననో
యళినీలాలక! రామలక్ష్మణులు పా ♦ పాత్ముల్గదాయంటివా?.

(ఆకసమువంకచూచి రోషముతో) ఓరిరావణా! రాక్షసాధమా!

మ. ననునాతమ్మునిమోసపుచ్చుదుమదో ♦ న్మత్తుండవై జానకిన్
గొనిపోవన్మదిసాహసించితివిగా ♦ క్రూరాత్మ! కానిమ్ము మ
ద్ఘననారాచ పరంపరల్వరపి నీ ♦ కంఠంబులొక్కుమ్మడిన్
దునుకల్సేయుదు లంకభస్మముగఁ జే ♦ తుంజూడరా! దానవా!

(మరలవిచారముతో) ఓ ప్రియురాలా ! జనకరాజపుత్త్రీ !

క. దనుజుఁడు దంకమునిడికొని వినువీధింబోవువేళ ♦ విడిచితో ? యసువుల్
నను(ఁ)బిలచిపిలచిడస్సిన నినుఁగావక పోతి నెంత ♦ నిర్భాగ్యుఁడనో ?
(కన్నీరునించుచున్నాఁడు)

లక్ష్మ—అన్నయ్యా ! ప్రాకృతజనునివలె దుఃఖసాగరమున మునుఁగుచున్న మనలఁదరి జేర్చువారెవ్వరు ? ఊఱకుము మనకుసీతవృత్తాంతము తెలిసినదికదా కావున—

క. వనజాక్షిఁగొంచుఁబోయిన ♦ దనుజాధముఁబట్టివేగ దండింపవలెన్
జననాథ ? లెమ్ముపోదము ♦ ఘనశోకదవాగ్నిఁ గ్రాఁగఁగార్యమెమనకున్

రామ—తమ్ముఁడా !

తే. గీ. దనుజుచేఁజిక్కి తగ్గియుఁ ♦ దల్లడిల్లి
"నాథ ! కరుణాలవాల ! య ♦ నాథజనశ
రణ్య ! ననుఁబ్రోవుమ" న ప్రియుఁ ♦ రాలువేడఁ
గావనైతిని నేనెంత ♦ కష్టమతినో ? .

లక్ష్మ—అన్నయ్యా ! మీరువిచారింపఁబనిలేదు. శీఘ్రకాలములోనే జానకినిగనుఁగొనెదము. (అనికొంచెమునడచి ఆశ్చర్యముతో) ఏమిది ? అధిజ్యశరాసనులమైన మనపరాక్రమమెఱుంగక మ్రుక్కడిమానవులని యెంచికాఁబోలు నెవ్వఁడో రాక్షసాధముఁడు వానరాకారుఁడై మనలను వంచింపదలంచి యిటకువచ్చుచున్నాఁడు. ఆతనివధించుటకు దేవరయాజ్ఞనొసంగెదరా ?

రామ—మూర్ఖుఁడా ! వేగిరపడెదవేల ? ఋశ్యమూకము వానరనివాసమని శాయనగారు వెనుకశెలవిచ్చియున్నారు. మనము ఋశ్యమూకమును బ్రవేశించినామని తోచుచున్నది. అతఁడిందునివసించెడు వానరపుంగవుండని తలంచెదను. అతనియభిప్రాయము దెలిసికొనునంతవరకు తొందరపడఁబోకుము.

[అప్పుడు హనుమంతుఁడు ప్రవేశించుచున్నాఁడు]

హను—(తనలో) వీరువాలిచేఁబంపఁబడిన మాయామునివేషధారులైన మహానుభావులని భీతినొంది సుగ్రీవుండు వీరల వృత్తాంతంబంతయు నెఱింగిరమ్మని నన్నంపినాఁడు. నేనును వినయపూర్వకముగా వీరలసమీపించి యావద్వృత్తాంతము దెలిసికొనవలయును. (ప్రకాశముగా) ఓపుణ్యపురుషులారా ! నమస్కారము. మీరెవ్వరు ? మహాలక్షణలక్షితులరై నారాయణాంశంబున జన్మించిన మహాత్ములకరణి వెలుంగుచుఁ గేవలవిడంబనార్థంబిట్లు జటావల్కలంబులు ధరించి యీయరణ్యంబున విహరింపవచ్చిన సారుఁ

భౌములుగాని మానవమాత్రులుగారు. మనుజమాత్రులకిట్టి సులక్షణంబులుండుటకల్ల. నేను మీపాదములాశ్రయింప వచ్చినవాఁడను. నాయందుగరుణవహించి మీసచ్చరిత్రంబున నాకర్ణముల కానందంబు గల్పించుటకుఁ బ్రార్థించుచున్నాఁడను.

రాము—సీ. కపివర ! వినవయ్య • కమలాప్తవంశంబు నందుఁ బుట్టినదశ • స్యందనునకు
బుత్రుల మేము రా • ముఁడనఁ బరఁగుదు, నితఁడు లక్ష్మణుండు మా • తమ్ముఁడయ్య
జనకభూరమణుని • తనయ సీతాసతి, వనరుహనేత్రి నా • భార్యయయ్య
తండ్రియానతిఁ బూని • తమ్ముఁడు భార్యయు, వెంబడినరుదేర • విపినములకు
వచ్చియెట్టులో కాలంబు • పుచ్చుచుండ
మమ్మునిద్దఱ రాక్షస • మాయ ముంచి
తోయజాననఁ గొనిపోయె • దుష్టుఁడైన
రావణుండను పేరింటి • రక్కసుండు.

మేము తద్వృత్తాంతంబంతయు నరుణపుత్త్రుండగు జటాయువువలన విని సీతాన్వేషణార్థం బరుగుచున్నవారము.

హను—మహాత్మా ! దేవాసురయుద్ధంబున నవక్రపరాక్రమంబున నసురలనందఱ జయించి వేల్పులకు మహోపకారంబొనర్చిన రఘుకులపారావార శర్వరీరమణుండును జతుర్దశభువన విశ్రాంతయశోధనుండునగు దశరథుని కుమారరత్నంబవా ? రామచంద్రా ! భవద్దర్శనంబున ధన్యుండనైతి. నేనంజనీదేవి కొమరుఁడను. వానరనాయకుండును భానునందనుండునగు సుగ్రీవుని సచివుండను. పేరు హనుమంతుండు. మాస్వామియైన సుగ్రీవుండీ పర్వతంబున నివసించియున్నాఁడు. ఇది ఋశ్యమూకంబనంబడు. ఈప్రాంతంబున విహరించుచున్న సుగ్రీవుండు మునివేషధారులయ్యును వీరపురుషోచితంబులగు చిహ్నంబులుగలిగి యధిజ్యశరాసనులరై వచ్చు మిమ్ముఁ జూచి భయభ్రాంతుడై తత్తరపడుచున్నాఁడు. దేవరయతని కభయదానంబొసంగి యాతనితో సఖ్యంబు గావించుకొంటిరేని యెల్లవిధంబుల మీకు జయంబుచేకూరును. ఆయన కడుశాంతుఁడు. మీయాజ్ఞయెట్లో యట్లువర్తింపఁగలఁడు. వలయునన్న దేవరనిమిత్తము ప్రాణములనైన విడచును. మహాబలసత్వసంపన్నులైన వానరపుంగవులు కోట్లకొలంది యాతని ప్రభుత్వమునకు లోఁబడియుందురు. కాబట్టి యోరామభద్రా ! ఆశ్రితజనరక్షకుండవగుట నిన్నుం బ్రార్థించుచున్న నాకుఁ బ్రసన్నుండవై యీవానరోత్తముని మన్నించి యాతని నతనిపరిజనులమగు మమ్ము నేలుకొనుము

రామ—అయ్యా.

చ. జనులభయంబుమాన్ప సుఖ ♦ సంపదలన్నిడనాడియిట్లుగా
వనములకేమువచ్చితిమి; ♦ వానరనాయక ! యట్టిచోట మీ
యినతనయుండుభీతుఁడగు ♦ టేలొకొ ? మమ్ములఁజూచినంతనే
మనమున భీతిమానుమను ♦ మా చనుమా యనుమానమేటికిన్ ?.

అదియునుంగాక మేముభానుకులజులము. అతఁడుభానుజుండు. అట్లగుట మాకాతనితోడి మైత్రిసహజము. కావున నీవుపోయి యాతని నిటకుఁదీసికొనిరమ్ము.

హను—స్వామీ ! చిత్తము.

(నిష్క్రమించి సుగ్రీవునితో మరలఁ బ్రవేశించుచున్నాఁడు)

రామ—(లక్ష్మణునితో) తమ్ముఁడా !

ఉ. పాలితభాగ్యశీలయును ♦ భాసితదివ్యగుణాంబు రాశియై
చాలఁగఁబ్రేమజూపు వన ♦ జాతదళాయతనేత్రియైనయి
ల్లాలినిగొంచుఁబోయెఁబిశి ♦ తాశనుఁడక్కట ! దుర్మదాంధుఁడై
ఆలలితాంగిఁబ్రోవక దు ♦ రాత్ముఁడనైతిని నేనునిర్యోడన్.

లక్ష్మ—అన్నయ్యగారూ ! మాయామోహితులమై తెలియక మోసపోతిమికాని తెలిసిన నప్పుడ యాదశవదను వదనదశకంబును ఖండించి జానకినిగాపాడమా? ఇందునాదియే దోషము. ఆమెయేమిపల్కిన దానికిసహించి యటనిల్చిన నిట్టి యిక్కట్టు పుట్టదుక దా. అయినను గాలగతిని దప్పింప నెవరితరము ?

సుగ్రీ—రామచంద్రా ! శరణు. శరణు. (పాదములమీదఁబడుచున్నాడు)

రామ—అభయోస్తు ! వానరపుంగవా ! ఇటుకూరుచుండుము.

సుగ్రీ—(కూర్చుని) స్వామీ ! నావిన్నపంబొక్కటి యాలకింపవేఁడుచున్నాను. నేను భాస్కరపుత్రుండను. నామధేయంబు సుగ్రీవుండు. నాకగ్రజుండు బలశాసననందనుండు' వాలియనుపేరింటిబలీముఖవరుండు రాజ్యపరిపాలనంబుచేయుచుండి నన్ను యువరాజుఁగానియమించెను.

రామ—వినుచున్నాను. పిమ్మట—

సుగ్రీ—స్వామీ ! ఇట్లుండనొక్కనాఁడు మయునికుమారుండు దుందుభియనువాఁడు వృషభాకారుండై దుర్మదంబున మాపురంబునకువచ్చి నాయగ్రజాని సమరంబునకు ర మ్మనిపిలిచిన నతండు వెనుదీయక వానితో యుద్ధంబుచేసి వానినివధించెను. పిమ్మటవా ని సోదరుండగు మాయావియనురక్కసుండు దుందుభివధామర్షితుండై యొక్కనిశాస మయంబున సమరోచితమైన కాలముకాదని నేను నుసచివులును దక్కినబంధుగణం

బులును బోధించిన నదివినక మాయన్న క్రోధావేశపరవశుండై బయలుదేరుటవీక్షించియా
తనికి సహాయుండనై కూడనరిగితిని. అంత నాదురాత్ముండు మమ్ము దూరమున వీక్షించి భ
యభ్రాంతుండై పరువిడి యటకు సమీపంబుననున్న శైలబిలంబుఁ జొచ్చి యుండడఁగి
యుండుటాలోకించి నాయగ్రజుండు లోనికిం బ్రవేశించి తానువచ్చునంతవరకు జాగ
రూకతకలిగి తద్ద్వారంబుననుండ నన్ను నియమించెను.

మ—తరవాత.

సు—ఇట్లుండ నొక్క వత్సరంబు చనినను దబ్బిలాంతరంబునుండి యానిలింపారిసాధనం
దనుండు రాకుండుటచేఁ దద్దయువిషాదము నొందుచుండు నంతం గొంత కాలంబునకు
రుధిరపూరంబులు వెలువడుటయుఁ బిమ్మట ధరణీతలంబునం గూలి గతించుచుంటినని
బొబ్బపెట్టినవాలి యార్తవాదంబువిని యాతండు విగతప్రాణుండయ్యెనని నిశ్చయిం
చుకొని శోకాకులితచిత్తుండనై యాతనికిఁ జలోదకంబులొసంగి పురంబునకువచ్చి త
ద్వృత్తాంతంబంతయు నందఱకెఱింగించిన వారును దద్దయుదుఃఖించి రాజ్యంబరాజ
కముగనుండినఁ గీడుమూఁడునని యోజించి వానరరాజ్యంబునకు నాకుంబట్టంబుకట్టిన నే
నును ధర్మమార్గంబునఁ బరిపాలనంబు సేయుచుంటిని. అంతఁ గొన్నిదినములకు వైరకటా
క్షంబున నాయగ్రజుండు మాయావింజంపివచ్చి లయకాలప్రచండదండధరునివలె
మండిపడుచు ననేకవిధంబుల నిది నాయెఱుంగమింగానఁ బుత్రభావంబున నన్ను మన్నిం
చి నీసర్వసంపదలఁ గైకొనుమని సామవచనంబులఁ బ్రార్థించినను వినక సింహాసనాధి
ష్ఠితుండనైన నన్ను ధరాతలంబునం బడఁద్రోచి కాలందన్నుచు గంభీరభాషణుండై స
భాసదులనెల్లర నాలోకించి యిట్లనియె. " మాయావియను దురాత్ముండు మదోన్మత్తుం
డై సంగ్రామంబునకుం బిలచిన నేఁబోవునెడ నీతఁడు నన్ను వెంబడించివచ్చెను. మా
యిరువురం జూచి భీతిఁగొని వాఁడొక్క గుహం జొచ్చిన నీతనిఁ ద్వారంబున నుండని
యోగించి నేను లోనికింబోయి వానిం గనుంగొనునప్పటికొక వత్సరంబైనది. పిమ్మట
నేనతని వధించి మార్గంబు దెలియక తమ్ముని బిలచిన వాతని జాడ తెలియక పోయినఁ
దబ్బిలంబు భేదించియిటకు వచ్చితిని. వీఁడును యుక్తాయుక్తవిచారణలేక నేను జచ్చితినని
మీకుం జెప్పి రాజ్యసుఖంబు లనుభవించుచున్నాఁడు. గురుద్రోహి" యని చెప్పి నన్ను
పురంబునుండి వెడలనడిపించి నాభార్యను గైకొని నన్నుఁ జంప నుద్యుక్తుండైన నేను మ
తంగమహాముని శాపంబున ఋశ్యమూకంబునకు వాలివచ్చినఁ జచ్చునని యెఱింగి యిట
కువచ్చి యమాత్యచతుష్టయంబుతోఁ గూడ నివసించియుండి ప్రియాంగనా వి
యోగానలంబునఁ గ్రాఁగుచుంటిని. స్వామీ ! నాయెడఁ గృపాళుండవై యనాథజన

శరణ్యుండవగు నో రఘునాయకా ! ఆవ్వాలిం ద్రుంచి నాభార్యను నాకొసంగి పుణ్యం బుగట్టుకొమ్ము. (పాదములమీదఁ బడుచున్నాఁడు)

రామ—అయ్యా ! కపిపుంగవా ! లెమ్ము నేను—

చ. పరిణయమైనదాదియెడ • బాయను నాప్రియురాలి నెన్నఁడా
సరసిజనేత్రియట్లె నిమి • షంబును నోర్వదు నావియోగ మి
ట్లురుతరమైతి నుండిన కృ • శోదరి జానకి నొక్కరక్కసుం
డరమరలేక కొంచుఁజన • నాసతి గావఁగలేకపోయితిన్

అట్టినేను నిన్నెట్లు రక్షింపఁజాలుదును.

సుగ్రీ—(కన్నీటితో) దేవా ! జగత్ప్రియభుజవీర్య సనాథులరు మీరు. దిక్కులేక పెక్కిడుమలనొందుచున్న ముక్కడివనచరుఁడను నేను. ఇదికాక యాదనుజాధముండు భవత్సతీరత్నంబును గొంపోవుతఱి మీరుసన్నిధిని లేమినికి నామెను గాపాడఁజాలరైతిరి నేనో ? కనులయెదుటఁ గులకాంతను గైకొనినను సాగవంపఁ దప్ప ప్రతీకారమొనర్పఁజాలని యనాథుఁడను. ప్రచండకాండసందోహంబున నాదశకంఠుని సంహరించి సీతామహాసాధ్విని దేఁజాలు పురుషసింహులరు మీరు. సతీవియోగంబునకోర్వక ప్రాణత్యాగంబు గావించుకొననున్నవాఁడను నేను. అట్టివారయెడ దయాంతఃకరణులరై నాచెలిమిఁ బరిగ్రహించి నాభార్యను నాకిప్పింపుఁడి మహాత్మా !

లక్ష్మ—అన్నయ్యా ! ఏమి దుఃఖావేశపరవశులరై కులాచారమును మఱచుచున్నారు.

తే. గీ. మానవేశ్వర ! వినుమయ్య • దీనమతుల
జేరికాపాడుటది కులా • చారమగుట
నార్తిఁ జెందిన యీవాన • రాధినాథు
నరసిరక్షించుటది ధర్మ • మయ్యె మనకు.

కావున నీతనితోఁ జెలిమిగావించుకొని యీతనిఁ బ్రోవవలయును.

రామ—అట్లయిన నో సుగ్రీవా ! అగ్నిసాక్షిగా నీతోడ సఖ్యంబు గావించుకొంటిని.

చ. అనుజునిభార్యఁ గూడుట మ • హాదురితంబని యెంచకింద్రనం
దనుఁడు భవత్సతీమణి ను • దగ్రబలంబునఁ బొందఁజూచె ? దు
ర్జనులవధించి శిష్టజన • సంఘముఁ బ్రోవఁగవచ్చె రాముఁడా
వనచరునొక్క బాణమున ? • ప్రాణములం దృజియింపఁజేసెడిన్.

మీమనమున నుత్సాహము వహింపుము. ఇదిసత్యము.

సుగ్రీ—(సంతోషముతో) స్వామీ ! అఖండభుజాబలోద్దీపితులరగు దేవర కసాధ్యమై

ద్రి! సత్యవాచాధురీణులరగు మీ వాక్యములవలన సంతోషచిత్తుండనైతి. మీకు నేను ప్రత్యుపకారము చేయలేను. (కొంచెమాలోచించి) మహాత్మా! ప్రసంగవశమున మఱచితిని. రావణునియరదంబునుండి మీయెడ నిరాశ చేసికొని యాజానకీదేవి తనపైచెరంగునఁ గొన్ని రత్నభూషణంబులు ముడిచి తనవార్తమేము మీకుం దెలుపుదుమను నూహచేఁగాఁబోలు మాకడఁ బడునట్లాకసంబునుండి యొకమూట విడిచినది. ఇదిమీరు చిత్తగింపుదురుగాక—(ఇచ్చుచున్నాఁడు)

రామ—(చూచి కన్నీటితో)

చ. కనులదశాయతాక్షి కుచ ♦ కంబునఁ దాల్చెడు భాసురోత్తరీ
యము! విడనాడివచ్చితివె ♦ హల్లకపాణియురోజసీమ; నీ
రమునగలదో? లతాంగియిఁక ♦ రామునిఁజూడఁగవచ్చినావొ? యా
యమ నెడఁబాసి యుండుటనహో! కనుమా సితశేమి చెప్పఁగన్?

లక్ష్మ—(మూటవిప్పి) అన్నయ్యగారూ! ఇదిగో! అమూల్యరత్నంబుల నిడికొను రత్నఖచితమైన నూపురము ప్రభావిశిష్టమై యున్నది చూడండి.

రామ—తేమ్మా! ఇటుతెమ్ము. (పుచ్చుకొని కన్నీటితో)

ఉ. ఆరమణీలలామ చర ♦ ణాబ్జతలంబున నవ్యరత్నశో
భారమణీయరూపమున ♦ భాసిలుచుండెడువట్టి నీవు మం
జీరమ! యిట్లులేల? సర ♦ సీరుహనేత్రికి దూరమైతివీ,
వారయఁ దద్వియోగమున ♦ నక్కట! నీప్రభయెల్లఁ దగ్గెనే.

(సీతం దలంచి) అయ్యో! ప్రియురాలా! జానకీ!

శా. క్రూరాత్ముండగు పఙ్క్తికంధరుఁడు నిం ♦ గొంపోవ భీతాత్మవై
హా! రామావనినాథ! దీనజనర ♦ క్షాయత్తచిత్తా! కృపన్
వేరక్షింపుమటంచు వేడినను ద ♦ న్వీ! నిన్నుఁ గాపాడఁడ
య్యో! రాముండు భవద్వియోగమున ని ♦ ట్లోర్చున్ పతీరత్నమా!

సుగ్రీ.—స్వామీ! ఊరడిల్లుము.

రామ—అయ్యా! భానునందనా!

తే. గీ. అగ్రజునిచేతఁ గోల్పోతి ♦ వబలనీవు;
రక్కసునిచేతఁ గోల్పోతి ♦ రమణి నేను;
మనకుదుఃఖభారంబున ♦ మానమగుటను
మనలనుమనమెయోదార్చు ♦ కొనగవలయు.

లక్ష్మ—(కన్నీటితో) హా! మహాసాధ్వీ! హా! ధరణీతనూజా! హా! తల్లీ! అధికానురాగ బద్ధచేతస్కుండై నీప్రాణనాయకుండు నీకైయెట్లు పరితపించుచున్నవాఁడో చూడుము. (రామునితో) అన్నయ్యా! విచారముమాని ధైర్యమువహింపుఁడి.

హను—దేవా! ఇట్లువిచారించిన నేమిప్రయోజనము? చేయవలసినకార్యము నాలోచింపుదురుగాక.

సుగ్రీ—దేవా! తడవేల? మీరుదయామయులరై వాలింజంపి యారాజ్యంబు నాకొసంగితిరేని నేను బలుజవసత్వంబులుగల వానరయూథపుంగవులఁ గోట్లకొలఁది నలుదెసలసీతాన్వేషణార్థంబు పంపెద. తన్నివాసంబెఱింగినఁ దక్షణంబసైన్యసమేతులమై యుద్ధమునకుఁబోయి యాలంకనిశ్శంకంజొచ్చి రావణు భృత్యామాత్యప్రభృతి బంధుగణసహితంబుగఁ జక్కాడి యాసుందరీరత్నంబును రక్షింపవచ్చును. కావున ధైర్యంబు నవలంబించి బలభిన్నందనవధాసక్తులరగుటకు వేఁడుచున్నాను.

రామ—సుగ్రీవా! నేనువిచారగ్రస్తుండనై యున్నను "పరోపకారార్థమిదంశరీర" మ్మనునార్యోక్తి పాలనీయముగాన నీవువేడినట్లు—

తే. గీ. హేతువేమియు లేకనీ ♦ రీతినిన్ను
దుఃఖజడనిధిముంచిన ♦ దుర్మదాంధు
నిందరిందనుఁబరిమార్తు ♦ నిపుడనేను
సంతసమ్మునరమ్ము భా ♦ స్వంతతనయ!

సుగ్రీ—చిత్తము. (అందరును నిష్క్రమించుచున్నారు.)

గద్య—ఇదిశ్రీమత్తోఁ పల్లి వంశదుగ్ధార్ణవ పూర్ణిమాశర్వరీరమణ శేషగిరి
రాయపౌత్ర, విద్వద్గణతపన శ్రీమచ్ఛన్నాప్రగడ లక్ష్మీనర్సయగురువర
రుణామృతధారాలబ్ధకవితాసంపన్న, పరాశరసగోత్రపవిత్రస
చ్చరిత్రరాధాంబాగర్భసంజాత, ఆనందరాయా
గ్రతనూజ, వేంకటరమణరాయ ప్రణీతంబైన
శ్రీరామవిజయము ద్వితీయాంకము.

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

తృతీయాంకము.

ప్రవేశము:—లంకాపురాశోకవనము.

[సీత, త్రిజట, పింగళాక్షి, శిశుహాంతకి మొదలగువారు ప్రవేశము.]

త్రిజట—అమ్మా! యూరడిల్లుము. సకలవసుంధరా మండలాధినాథుండును, విమతరాజన్య కాంతార దావానలుండును, త్రిభువనప్రకాశిత యశోధనుండునగు నీనాథుండు క్రమకాలమున నీకు దుఃఖోపశమనము సేయఁగలఁడు.

సీత—(కన్నీటితో) హా! కౌసల్యాగర్భపేటీలసద్రత్నా! రామచంద్రా! నిత్యసత్యనిరతుండును మహాసుకృతశాలియునని ముజ్జగంబులఁ గీర్తికెక్కిన జనకచక్రవర్తికిఁ గూఁతురనై పద్మబాంధవకులేశుండగు నాదశరథునకుఁ గోడలనై దేవదానవులకైన నజేయులరగు మీకుభార్యనైయుండి, యొకర్తునిముసంబైన మీయూరుస్థలంబు విడువనొల్లని మహాసుకుమారిని నేనీయశోకపాదపచ్ఛాయ శీతవాతాతపంబులకోర్చి! యుండవలసెఁగదా! అయ్యో! ప్రాణనాయకా! "తమనెలవులుతప్పిన మిత్రులు శత్రులగుదు" రను నీతివాక్యమునకిది దృష్టాంతమయ్యెనే స్వామీ! వివాహమైనదాదిగాఁ గంటికిఱెప్పవలె నన్నరయుచున్న మీకిప్పుడు నేనేలభారమైతిని? కలనైన మీయాజ్ఞ దాటియెఱుఁగనే. ఎట్టిమహాపాపియైనను మిమ్ముశరణుజొచ్చిన వానినిరక్షించు మీకు చిరమైత్రికలిగియున్న నీప్రియభార్య శోకవారాశిమునిఁగి దిక్కులేక పరితపించుచుండ దయావిహీనత నూరకుంటధర్మమా? నాథా! ఏయపరాధములున్న నవిసైచి వేగవచ్చి నన్నుద్ధరింపుఁడి.

శిశు—ఓసిదుర్మార్గురాలా! యెన్నిరీతుల వేఁడించిన నానరాధముని సంస్మరింపక మాపతు

దా. జాలిపడి యూరకున్న కొలంది మమ్ములనిరసించుచున్నావు. ఇంకొకసారి యూరకుని పేరుతలంచితివేని యీఖడ్గముచేత నీదేహముఖండించి యీమాంసమును దృప్తితీరభక్షించెదము.

పింగ—ఎప్పుడుమాచిన నేడ్చుచునేయుండెదవు. నీమొఖంబుచూచిన మహాపాతకము సంభవించును. ఇట్లులింకను విలపించుచుంటివేని యొక్కనిమేషమాత్రమున నిన్ను మ్రింగివేసెదము.

సీత—ఓరాక్షసాంగనలారా! ఇట్లులేల మాటిమాటికి "మ్రింగెదము, ఖండించెదము" అనిబెదిరించెదరు? మీరెన్ని చేసినను నాశరీరంబునం బ్రాణంబులుండునంతవరకు నా జగద్రక్షకుండగు రామభూనాయకుని చరణజలజాతంబులు సంస్మరింపకమానను. మీ కదియిష్టముకాదేని వేగనన్ను మ్రింగి నాకుసుఖమువకంతముగల్పింపుఁడు. నేనువందుకు సంసిద్ధురాలనైయున్నాను. పతికిఁబతిలేనిజీవంబునిష్ఫలంబు. (రామునుద్దేశించి) ప్రాణేశ్వరా! ఇన్నివిధంబుల విలపించుచున్నను మీకుఁగరుణపుట్టదుకదా, తొల్లి యొకసారిమృదుతరపర్యంకమధ్యంబున శయనించి యమృతంబులొలుకుపలుకులతో నన్నునుద్దేశించి "మనోనాయకీ! నాయొడలజీవంబులుండునంతకాలము నీకెట్టివిపత్తులు సంఘటిల్లనీక కాపాడుచుండెదనుజుమా" యనిసరసములాడితిరి. సత్యవాక్పరిపాలకులరగు మీకిప్పుడావాక్యములు మఱువఁదగునా? మహాత్మా! మీకునాయెడఁ బ్రేమలేకున్నను దీనులనరయుటమీకుఁ బరమధర్మంబగుట నారీతినైన నన్నుదరిఁ జేర్చుమునాథా.

త్రిజ—దేవీ! అనినాగనునుబొందకుము. (రాక్షసస్త్రీలతో) ఓపింగలాక్షీ! విలఇట్లు ప్రేలెదరు? ఈమెసర్వమంగళగాని యమంగళగాదు. ఈమెమహాత్మ్యమును మీరే మెఱుంగుదురు? మధుపానమదంబున నోడలెఱుంగక ప్రేలెదరేమి?

శిఖ—(పింగళాక్షితో రహస్యముగా) ఓసీ! ఈత్రిజట యీమెపక్షమువహించి మనల నిందించుచున్నది.

సీత—అమ్మా! త్రిజటా! వీరినివారింపకుము. ఎల్లవిధముల మరణమే శ్రేయము. ఇట్టి యవమానంబునకోర్చి యుండిబ్రతుకుబ్రతుకుటకంటెఁ బ్రాణములవిడచి సుఖంబుగ నుండుటయేయుక్తము. అయ్యో! శోకభారమునఁదపించుచు మాధాత్మనొచునుండి నేమి? పతివియోగానలంబున దందహ్యమాన నగుచున్న నేనుజచ్చిమాత్రము సౌఖ్యమనుభవింతునా? అదికల్ల. ఎల్లకాలముఁ జింతాకూపారనిమగ్నతయే సంప్రాప్తమైనది. ఎంతనిర్భాగ్యురాలనో కదా?

త్రిజ—(సీతకన్నీరు తుడుచుచు) ఓభూపుత్రీ! సుఖదుఃఖములు చెప్పిరావు. పురాకృత సుకృతఫలంబున సుఖంబును, దుష్కృతఫలంబున దుఃఖంబును సంభవించును. నీవు మహాపుణ్యశాలినివి. కించిద్దోషంబున నీకిట్టియవస్థ సంప్రాప్తమైనది. అది త్వరలో నే భాస్కరుని కాంతివలనఁ దమఃపుంజంబు వాయునట్లు నీసమంచితసుకృత మహాత్మ్యంబున నిన్ను విడువఁగలదు. ధీరమతులు సుఖదుఃఖములరెంటియెడల సమానధైర్యము గలిగి యుండవలెనుగాని యాపదసంభవించినపుడు దైన్యముఁ జెందఁగూడదు. భవత్పాతివ్రత్యపరిభావంబున సకలమైనకష్టములనీగి సుఖింపఁగలవు. నమ్ముము.

సీత—భూమిపైజన్మించినదాని జననీజనకు లరకాళ్ళకు నరిచేతులొగ్గి పెంచుచుండ దివ్యరత్నాంబరభూషితనై పోతుటీగకంటఁబడక రాణివాసంబుననుండు నేనిట్లు పాపరక్కసునిచేఁ బాధింపఁబడి మానభంగమునకోర్చి యుండవలసివచ్చెఁగదా.

త్రిజట—అమ్మా! మున్నొకమారు శచీదేవి సహితమిట్టి యాపదలనుభవింపలేదా? మనుష్యమాత్రులము. మనమెంత? అగణ్యశ్రీమంతురాలిట్టి యలజడి పాలయినందుకు నీకకాదు. చూచుచున్న మాకుఁగూడ విచారముగలుగుచున్నది. కాని మనమేమిచేయఁగలము.

సీత—ఓతల్లీ! ధాత్రీదేవీ! ఓతండ్రీ! జనకచక్రవర్తీ! మీకడుపునఁబుట్టి నిర్భాగ్యదశఁబొందుచున్న నన్నుఁజూచియు నుపేక్షించుచుంటిరిగద. మిమ్మననేల? దైవసమానుండగు నాభర్తకే దయపుట్టనిచోట మీరేలనన్నురక్షించెదరు? అందఱకుమహాపకారమొనరించిన పాపాత్మురాలను. అట్టినాకుమరణమైన సమీపించదుకదా. పదునాల్గులోకంబులు వెదకిచూచిన నావంటి యదృష్టహీనురాలుండుట కల్ల. అయ్యో! నాజనకుని సభాస్థలంబునకువచ్చిన జ్యోతిష్కులు నన్ను పరీక్షించి "ఈమెయఖండరాజ్యలక్ష్మి ననుభవించు" నని వచించిరిగాని యిట్లు శ్రమపడునని చెప్పినప్పుడే ప్రాణపరిత్యాగముచేసికొందును. ఆత్మహత్యచేసికొంటినేని పరలోకమునకరిగి దండధరుని కింకరుల దండనపాలగుదును. ఇప్పుడేమిచేయుదును? ఏదిదారి? అమ్మా! భూదేవీ! నీలోనికినన్నుఁదీసికొనిపొమ్ము. తల్లివి. నీవుకూడ నన్ను మఱచుట న్యాయమా?

(కన్నీరువిడచుచున్నది)

త్రిజ—దేవీ! ఊఱడిల్లుము.

సింగ—ఓసిరాచకూతురా! అధమురాలా! సామవాక్యములచే నెన్నివిధంబులఁబోధించినను వినకున్నావుకదా. ఇంకొకమాఱు నీతల్లిదండ్రులనుగాని మగనినిగాని పే

రొక్కొంటివేని వింధ్యగంహారాభీలంబగు నానోటఁబడవేసికొని యొకటే మారుగా మ్రింగెదను.

శశు—(కత్తి త్రిప్పుచు) ఓచండాలీ! మేమెంత చెప్పినను మామాటలు పాటిసేయక యెల్ల కాలము వానరపురుగునే తలచితలచి దుఃఖించుచుంటివి. నీవు రాముని సంస్మరించిన నిన్ను ఖండింపుమని నీవు వినుచుండఁగా మాప్రభువైన రావణబ్రహ్మ మాకాజ్ఞాపించి నాఁడు. ఇంకొకమారా నరాధముని నామోచ్చారణ మాచరించితివేని యీఖడ్గమున నీయంగమును ఖండలుగఁగోసి భక్షించెదను. (పైకెత్తుచున్నది)

సీత—(బెదరి విచారముతో) ఓదనుజాంగనా! ఎల్లహత్యలకంటె స్త్రీహత్య మహాపాతక హేతుభూతంబని పెద్దలు చెప్పుదురు. స్త్రీహత్య చేయుటకుఁ గిరాతుండైన వెఱచు నే. నరమాంసభక్షణచేసెడి దుర్మార్గులు రాక్షసులు. వీరియెడఁ గృపయనుమాట శూన్యముగదా. ధర్మవిచారణ కలదేని నా చెంతకు రాకపొండి. అధర్మవర్తనంబె ప్రధానంబుగ యోచింతురేని మారుమాటాడక ప్రాణపరిత్యాగంబునందాసక్తి కలిగియున్న నన్ను దక్షిణంబ ఖండింపుఁడు. అంతేకాని రఘునాయకపదాంబుజంబులు మఱువుమను మాటలు మాత్రము నోటరానీయకుఁడు. వేయుమాటలేల? ధరాతలంబెల్ల దల్లడిల్లినను నాప్రాణవల్లభునుల్లంబునఁ దలంపక మానను. ఇదిసత్యము.

శశు—(క్రోధముతో) ఏమే! ఎంతయాపదవచ్చినను నీమనోవల్లభుని దలంచుటమానవా? మాయెడ నీకుభయములేక పోయెనా? చూడు. నిముసములోన నిన్నుఁ జంపెదము. (ఇద్దఱు కేకలువేయుచు సీతపైఁబడుచున్నారు.)

త్రిజ—(వారినిరువురను బట్టుకొని) ఏమి మీకీసాహసము? ఈమహాపతివ్రతను బొరిగొన మీతరమా? ఈయూహ మానిపొండి.

సీత—(భూమిపైఁబడి) అయ్యో! ఇక్ష్వాకువంశదుగ్ధార్ణవ పార్వణశర్వరీరమణ! అయ్యో! విశ్వామిత్రయాగసంరక్షకా! హా! అహల్యాశాపవిమోచనా! అయ్యో! పరశురామగర్వభంజనా? హా! విరాధనిరోధకా! అయ్యో! ఖరదూషణ త్రిశిరాది ఘోరరాక్షసమదవిపాటనా! సర్వజనపోషకుండవగునీవు నేనేలరక్షణార్హురాలనుగా కపోతినిప్పామి! ఆర్తజనశరణ్యా! భీకరాకారలు దయారహితలునగు నీపిశాచాశనుల కెరకావలసివచ్చెనుగా. అయ్యో! మనోనాయకా! నామొఱ్ఱాలింపవేమి.

(మూర్ఛపోవుచున్నది.)

త్రిజ—(విచారముతోఁ దనలో) రామ రామ. నవనీతకోమలమైన హృదయముగల యీమె ప్రళయకాలజలధర భీకరగర్జితారవాను కారంబులగు నీరాక్షసాంగనలవచనంబుల

చే గుండెరుఖుల్లన మూర్ఛావివశాత్మయై యున్నది. హా! దైవమా! సర్వసర్వంసహా మండలాఖండలుండగు రాముని ధర్మపత్నియైన యీమె నీనిర్ణయంబున నిట్టియవస్థను బొందుచున్నది. (ప్రకాశముగా సీతతో) అమ్మా! యూరకుము ఇట్లు చింతించుచున్న నేమి ప్రయోజనము? నీమనమున ధైర్యమూనుము. ఆపదలు కలకాలముండవు. ఆపరమేశ్వరుండెన్నటికైన నుద్ధరింపక మానఁడు. (సీతను లేవఁదీయుచున్నది.)

హను—(ప్రవేశించి తనలో) అయ్యో! రావణునంతఃపురంబును దక్కినగృహంబులును బరిశీలించితినిగాని సీతాదేవిజాడ యగుపడకపోయెను. అమ్మహాసాధ్వి తన్నుం బరిగ్రహింపనొల్లకుండిన మహారోషంబున రావణుండామెను ఘట్టుపెట్టియుండఁడుగదా? అట్లేలజరుగును? ఆమె యన్యులచేఁ జంపంబడు టెట్లు. అదృష్టవశంబున సముద్రంబు దాటి లంకఁ బ్రవేశించి మందిరాభ్యంతరసీమలన్నియు వెదకితినిగాని యామెయెందును లేదు. ఇఁక నేనేమి చేయుదును? జానకీదేవి వృత్తాంతమరయక మగిడి కిష్కింధకరిగితినా యా రామధరణీధవుండు ప్రియావియోగదావానలంబునంబడి ప్రాణంబులు విడచును. అతని మరణంబు జూచి లక్ష్మణుండును జీవంబులఁ ద్యజించును. ఇట్లు రామలక్ష్మణులిద్దఱుగతించిన సుగ్రీవుండు చచ్చును. తారాదికాంతామణులును దక్కిన వానరలోకంబు వారినితోడివారయగుదురు. ఈవార్త వినిన దక్షిణంబ యట నయోధ్యాపురంబున భరతశత్రుఘ్నులు పరలోకగతులగుదురు. కౌసల్యాది మాతృగణంబును శరీరత్యాగంబు గావించుకొనెదరు. అందువలన నరవానరవంశంబులు సందేహములేక నశించును. కావున నాభూసుతనిందుంగానకున్న నిటఁ బ్రాణపరిత్యాగంబు గావించుకొనుటయే శ్రేయంబు. అన్నికడలను వెతితినిగాని యీయుద్యానవనంబి తరుఁ జూడలేదు. పోయికనుంగొనెదను. (ఆకసమువంక చూచి) ఓహరిహరహిరణ్యగర్భులారా! ఓసూర్యచంద్రులారా! సమస్తదేవతావరులారా! నాయందుఁగృపాయత్తచిత్తులరై జానకియెక్కడనున్నదో తెలియఁజెప్పుడీ (కొంచెము నడచి) అదిగో! ఆయశోకవృక్షమూలమున నొక్కయిందీవరాక్షి శోకభారమునఁ దూలుచుఁగూరుచున్నది. ఆమెయెవ్వరో యెఱుంగవలెను. (సీతకగుపడకుండ సమీపమునకుఁబోయి) ఈమె నిశ్చయముగా జనకరాజకుమారియే. సందేహము లేదు. రాముండీమెయం దెన్నిసులక్షణంబులు గలవని చెప్పెనో యన్నియు నీమెయందున్నవి. ఆ లక్ష్మణుండీమె కేయే భూషణంబులున్నవనెనో యన్నియు నున్నవి. కావున నీమె తప్పక యారాముని దేవియే. (విచారముతో) అయ్యో! ఈమెకెట్టిగతిసంభవించినది. ఆరాముని బాసియుండుటచే గతాదిహీనయై దీర్ఘవిచారమునఁగృశించి చూచువారలహృదయం

టులను దహింపఁజేయుచున్నది. కాపటవార్ధిసివార్ధిలుతుడిచివేయ నెవరికిశక్యము. కానిమ్ము. ఈమెతో సంభాషించుటకిది యుక్తమైన కాలముకాదు. తజియగునంతవరకీ యశోకవృక్షంబున పర్ణంబులవెనుక సూక్ష్మరూపుండనై డాగియుండి యిందలివిచిత్రంబులఁ జూచుచుండెదను. (వృక్షము నెక్కుచున్నాఁడు.)

సీత—అమ్మా! త్రిజటా! కన్నతల్లివలె నీవునన్నాదరించుచుండుటచే నింతవరకుఁ బ్రాణంబులు నిలిపితినిగాని లేకున్నదిక్కుమాలి యీరాక్షసాంగనలచే భక్షింపఁబడనా? నిన్నుదైవము నాకుఁ దోడుగానొసఁగెను.

(అప్పుడు రావణుఁడు పరిచారకునితో బ్రవేశించుచున్నాఁడు.)

రావ—(పరిచారకునితో) సురసిద్ధసాధ్య విద్యాధరయక్షకిన్నర కింపురుషాంగనల క్షణమాత్రంబున వశీకృతలఁజేసికొంటినిగాని యీమానవభామిని నెట్టికపటోపాయంబులపన్నియు లోబరచుకొనఁ జాలకున్నాను. పెక్కుకష్టములఁబడి యీమెనిక్కడకుఁ గొనివచ్చితిని. ఈమె 'తాఁబట్టినకుందేటికి మూడేకాళ్లు' ని రామునివక్క నొండొరులఁ బ్రేమింపనని కంకణముగట్టుకొన్నది. ఎట్టులైననీమెతో రతిరాజసుఖంబులను భవించుటకు నేను గంకణము గట్టుకొనియున్నవాఁడను—

హను—(క్రోధముతోఁ దనలో) ఇట్టిపాపచిత్తుండవైన నీతలలుపొడిచేయుటకు రాముఁడును, నీయనుచరులగు దైత్యాధములఁ బిండిపిండిసేయుటకు నేనును గంకణముగట్టుకొనియున్నామురా.

రావ—ఇందెవరిపత్రిజ్ఞ నెరవేరునో?—

హను—(తనలో) ప్రతిజ్ఞ నెరవేరుటకుఁ గాలమిక్కడనున్నదిరా? నీకుమరణకాలమేసమీపించినది. ఇఁకముహూర్తావశిష్టమేసుమా.

రావ—(ఆలోచించి) త్రిలోకజేగీయమాన బాహుసంపన్నుఁడనగు నాప్రతిజ్ఞయే సఫలమగును. మన్మథబాణపీడితుఁడనైయున్న నేనీసరోజాక్షి యధరామృతమానినఁగాని సైపఁజాలను. అహా! సర్వభువనంబుల నవక్రలీలజయించిన మేటివిలుకాఁడనైననన్నొక్కతుంటవిల్లు చేతఁబూని యామన్మథుఁడు జయించుచున్నవాఁడు.. అతఁడు నాకుమహోపకారియే. ఏమననిట్టిమనోహరాంగనల పొందునాకులభింపఁజేయుచున్నవాఁడు, ఆలోచనయేల? ఈమెయుద్దేశముగనుంగొనెదను.

(అని సీతసమీపమునకుఁబోవుచున్నాఁడు.)

హను—(తనలో) కనుంగొననేల? ఆమెయుద్దేశము నీమరణాపేక్షయే—

సీత—(రావణునిజూచి తత్తరపాటుతో) హా ! దైవమా ! ఇప్పుడేమిచేయుదును ? నా ప్రాణములకు మృత్యుదేవతవలె నీరాక్షసాధముఁడు వచ్చుచున్నాఁడు. ఇప్పుడెట్టి దుర్భాషలు వినవలెనోకదా ! నీఁచుమదోన్మత్తుఁడై వచ్చుచున్నాఁడు. ఏమికీడు మూడనున్నదో ? హా ! ప్రాణేశ్వరా ! నీయిల్లాలిని రక్షించుకొనకుండుటధర్మమా ! హా ! మఱఁది ! లక్ష్మణా ! నీయన్నగారికి దయలేకపోయినట్లే నీకును నామీఁద దయలేకపోయెనా ? తండ్రీ ! అయ్యో ! దైవమా ! హా ! క్షీరసాగరశయనా ! లక్ష్మీమనోహరా ! భక్తపోషణా ! హా ! పినాకధన్వీ ! శైలరాజతనయామనోనాయకా! హా ! భారతీరమణా! హా ! శచీకళత్రా ! ఎవ్వరైన నాకడ్డుపడి యీదురాత్ముని బారినుండి నన్నుఁదొలఁగింపుఁడి. మరణమైన నాకు సమ్మతమేకాని నాపాతివ్రత్యమునకు మాత్రము హానికలుగకుండ రక్షింపుడు మహాత్ములారా !

(అనియేడ్చుచున్నది)

(ఆకాశమందు) తల్లీ! నీవల్లభుఁడే నిన్నురక్షించుకొనవలెనుగాని మేమెవ్వరము నీకుఁదోడుపడఁజాలము. మేమందఱమశక్తులము.

హను—ఎవ్వరికిట్టి యధైర్యహేతువైన యుత్తరమిచ్చినవారు (పైకిచూచి) ఓహో ! సకలజగత్ప్రాణుఁడైన వాయుభట్టారకుఁడా ? తండ్రీ ! నమస్కారము. ఏమిది మహాబలుఁడైన యీతఁడుసయితము "మేమశక్తులము. నీకుఁదోడుపడఁజాల" మనుచున్నాఁడు. (ఆలోచించి) ఓహో ! రావణభయముచేతనిట్లు పలుకుచున్నాఁడు. అతనితోనేమి? ఈలోకమాతను నేనెందుకు రక్షింపఁగూడదు ? (విజృంభించి మఱలతనలో) ఓహో! నే నగపడఁగూడదు. జానకినిజూచి రమ్మనుసేకాని వేరొండుపనికి స్వామి నాకాజ్ఞనొసంగలేదు. కాబట్టి నేనెంతమాత్రమును నాపరితాపమునుజూపింపఁగూడదు. (విచారముతో) ఆహా! దనుజకమలాకరవిహారమత్తగంధసింధురంబనైన నాకు రామాజ్ఞాబంధనములాటంకము గలుగఁజేయుచున్నవికదా- (క్రోధముతో) హా ! దురాత్మా ! రావణా ! అన్యవనితాసంభోగకుతూహలుండవైననీకు మృత్యుదేవతాసంభోగము కొద్దికాలములోననే సంభవింపఁగలదురా.

రావ—(సీతతో) సుందరీ వేలవైయిట్టులేల తీవ్రమైనశోకాగ్నినిమ్మగ్గెదవు ? త్రిభువనాధినాధుండనైన నాచెంతనుండియున్న నీకిట్టిదురవస్థయేల ? అతికోమలమైన నీశరీరము నుపవాసములచేఁ గృశింపఁజేసెదవేటికి ? అఖిలభోగంబుల బలశాసనుని మించియున్న నన్నువరించి సకలాభరణభూషితవై లక్ష్మియుంబోలె విలసిల్లుచు నీలంకాపురమును నన్నును నాపరిజనుల నేలుకొమ్మా. ఇట్టులెన్నిదినములుండిన నాయాస

మనసుఁ గారణమగునేకాని యిందుకంతైనఁ బ్రయోజనములేదు. కావున విదుఃఖమువిడచి యఖర్వరాజ్యలక్ష్మీయుతుండనగు నాతోఁ గూడి సకలసౌఖ్యంబుల ననుభవింపుచు సంతసంబుననుండుము.

సీత—(వెంట నేభూమిపైఁబడి కనలా) హా! రామచంద్రా! నీకుభార్యనైన యీసీత కిట్టిదశ సంభవించినదో చూచుచుంటివా! అయ్యో! ఇట్టి నీచోక్తులువినియు నాహృదయమెంతకఠినమైనదో నూరువ్రక్కలు గాకున్నది. (ప్రకాశముగా) ఓరాక్షసోత్తమా! నేనన్యకాంతను. పరస్త్రీసంగమంబధికపాతకంబు. పరకాంతయైన శచీదేవిని నభిలషించిన నానహుషునంతవానికి గతియేమాయెనో యెఱుంగుదువుకదా. వేయిచెప్పినను మనుకులభూషణుండగు నాదశరథరాజనందనునిదక్క నన్యులగడకంటనైనఁ జూడను. ఈవాక్యంబులు... నాయందుఁ గృపాళుండవై నన్నామహీధవునికడకు మఱలఁ బంపివేసి పుణ్యంబుగట్టుకొమ్ము.

రావ—(నవ్వుచు) ఓసివెఱ్ఱిదానా! రామునిపైఁ బ్రేమమానవా? అమ్మకఁడి మానవుండనుజసహితుండై యింతకుఁ జచ్చియుండవచ్చును. ఒకవేళఁ జావకున్నను సురాసురులకసాధ్యంబగు నమ్మహాసముద్రంబు దాటునెట్లు? దాటినను మహాబలపరాక్రమశాలులగు రక్షోభటులచేఁ గాపాడఁబడుచున్న నాలంకఁ జొచ్చునెట్లు. చొచ్చినను దుర్వారశౌర్యధుర్యుండనగు నాయెదుటనిల్చిపోవునెట్లు? నిల్చిపోరినను బ్రాణంబులతోమగిడిపోవునెట్లు? ఇదియంతయుఁ స్వప్నసదృశము. కావున నీయడియాసమానియానరాధిపునిపైమమకారమువిడచి నన్నువరింపుము.

సీత—(మహారోషముతో) ఓరిదురాత్మా! దనుజాధమా! నోరికొలంది ప్రేలుచుంటివేకాని యారామునిపరాక్రమము నీవెఱుంగవు. దుర్మదంబుహెచ్చి సమస్తజగంబులకాపదలుగల్పించియిట్లు పరమపతివ్రతామణులఁ బరాభవించుచున్న నీవదనదశకంబును దున్మాడుటకునై చతురాననాదినిలింప ప్రార్థితుండై జగద్రక్షణార్థంబీ ధరాతలంబున దశరథనరాధిపునింటఁ దద్భార్యయగు కౌసల్యాదేవిగర్భంబున జన్మించిన మహావిష్ణుండుగాని మానవమాత్రుండని చింతింపఁబోకుము. నేనును బూర్వజన్మంబునఁ గుశధ్వజుండను మహాత్మునికడుపునం బుత్రికనైయుద్భవించి యాజగన్నాయకుండగు నిందిరామనోవల్లభునిఁ బతిఁగాఁగోరి యుగ్రతపంబు సల్పుచున్నచో నధమాధముండవగు నీచేభంగపెట్టఁబడిన వేదవతియనుకన్యను. అప్పుడగ్నిముఖంబునంబడి ప్రాణంబులు విడిచి భవద్వధార్థంబిట్లు భూదేవికింబుట్టి సీతాభిధానంబున జనకచక్రవర్తియింటం బెఱిఁగి యారామభద్రునకు భార్యనైతిని. నామనోనాయకుండు కనకకశ

నూచరింపనివానికెగ్గొనర్పఁడు. నీవిప్పుడాయనను మోసపుచ్చి కపటోపాయంబుల నన్నుంగొని తెచ్చి యమ్మహాత్మునకు మహాపకారంబొనర్చితివి. కాన నాథరాకశత్రుండు నిక నిన్ను వధింపక మానఁడు. ఓరిపాపీ! ఆరఘూత్తముఁడింట లేనప్పుడు మోసంబునఁ జోరునివలె నన్నెటకుఁ దెచ్చితివి కాని యతఁడు సన్నిధినుండిన నమోఘాస్త్రసందోహంబున నీశిరోదశకంబును ఖండింపఁడా? ఇప్పుడైన నేమి ఎట్లైన నాయీశ్వరుఁడు లతిలఘుండనుజసమేతుండై యీలంకనిశ్శంకఁ జొచ్చి నిన్ను సబంధుజనపరివారంబుగ నిర్మూలింపక మానఁడు. నేను నిన్ను శపించినఁ బతియాజ్ఞ లేమనికి నాతపంబెల్ల నశించును. నీవు శప్పక యీ రాక్షసాంతకుని దారుణశిలీముఖావిర్భూత దావానలంబున కాహుతి యొదవుగాక——

(ఆకాశమందు) తథాస్తు! సత్యము. సత్యము. పరమపతివ్రతకోరిక సఫలీకృత మగుఁగాక.

హను——మేలు జననీ! మేలు. యథార్థము నుడివితివి.

రావ——(రోషముతోఁ బండ్లు పటపట కొరుకుచు) ఏమది. ఈ తుసలోకంబులు నాపేరు చెప్పినంతమాత్రమున చలింతునే. అట్టియెడ నీపాపాత్మురాలు నన్నిట్టి దుర్భాషలాడుచున్నది. దీనినిప్పుడమన్నిగొనెదను (ఖడ్గము నెత్తుచున్నాఁడు.)

హను——(వేగిరపాటుతో) ఏమైననుసరే గాని యిట్టిచోఁ గూడ నుపేక్ష సేయుదునా? (చెట్టుదిగఁ బోవుచున్నాఁడు)

త్రిజ——(రావణుని హస్తముఁ బట్టుకొని) స్వామీ శాంతింపుము. పులస్త్యబ్రహ్మకు మనుమఁడవై విశ్రవసున కాత్మజుఁడవై నీవిట్టిమహాఘోరంబగు స్త్రీహత్యఁ గావింప సాహసించెదవా? ఇప్పటికి లేచి నీమందిరంబునకు విచ్చేయుము.

రావ——మంచిది. ఓదనుజకాంతలారా! ఇక రెండుమాసములలోపల నీమె నాయందను రాగముఁ జూపదేని యీమెను గసిదీర భక్షించునది. సందేహింపవలదు.

(అనినిష్క్రమించుచున్నాఁడు)

శిఖ——చిత్తము. (పింగాళాక్షితో) ఓసీ! మనముపోయి భోజనముచేసి వేగముగా నిటకు వచ్చి యీమెను నిర్బంధింతము. పోదమురా

(కేకలు వేయుచు నిద్దఱునిష్క్రమించుచున్నారు)

హను——(చెట్టుదిగివచ్చి తనలో) ఏమియీఘోరము ఈ రావణుని దుష్ప్రలాపంబులాలకించుటచేతను నీపెనిచారము చూచుటచేతను నామనస్సుమిక్కిలి వ్యాకులమైనది. ప్రి

భువు సెలవు లేకపోయెను గాని యీపాపిష్ఠుని కంఠములు చెండాడనా. కానిమ్ము వీఁడు స్వామిచేతనే చావవలసియున్నది. ఇప్పుడు నేనీదేవితో మాటలాడుటకవకాశము చిక్కినది కావున నటులఁ జేసెదను. (సీతకడకుఁబోయి) తల్లీ! జానకీ! నమస్కారము.

సీత—(అసూయతో) ఓరిచండాలుఁడా! నరమాంసభక్షకా! నన్ను మోసపుచ్చి మఱలదుఃఖమునముంప వానరాకారుండవై వచ్చితివిరా! నాముంగట నీమాయలు చెల్లవు. పొమ్ము.

హను—ఓజగన్మాతా! సీత! క్షణమాత్రమజ్ఞానమునువిడచి సుజ్ఞానముధరింపుము. నేను జగద్రక్షకుండును నీహృదయేశ్వరుండునగు రామదేవుని దాసుండను. వానరోత్తముండగు సుగ్రీవుని ప్రధానసచివుండను. హనుమంతుండను వాఁడను గాని రాక్షసుండనుగాను. తల్లీవినుము. నీనాథుండగు రాఘవుండట్లరణ్యంబున నిన్నుఁ గోలుపోయి నిన్ను వెదకుచువచ్చి నీకుపకారమాచరించి యసువులవిడిచిన జటాయువువలన నీవృత్తాంతమంతయు నెఱింగి యతనికి మోక్షమొసంగి యటనుండి కదలి మాఋష్యమూకంబునకువచ్చి సుగ్రీవునితో మైత్రిగావించుకొని యాతని భార్యనపహరించిన వాలి నొక్క బాణంబునఁ దునిమి సుగ్రీవుని వానర రాజ్యంబున కభిషిక్తునిఁజేసిన నతండు సంతసించి యనేకార్బుదసంఖ్యలుగల బలీముఖపుంగవుల భవదన్వేషణార్థంబు సర్వదిశావలయంబుల కంపిన వారందఱు నిన్నుఁ గానక మగిడిపోయిరి. అంగదప్రముఖవనచరనాయకసమేతుండనైన నేను జటాయువునగ్రజుండగు సంపాతివలన నీవీలంక నుంటెరింగి శతయోజనవిస్తీర్ణంబగు నీవరుణాలయం బవలీలఁ దాటి లంక బ్రవేశించి నాయదృష్టంబున నిన్నుఁ గొడగాంచితిని. రావణుండు నిన్నుఁ బరుషోక్తులాడుటఁ జూచియు వానినివధించుటకు రామునాజ్ఞ లేకునికి సైచితి. మేమువచ్చునపుడు నీభర్త తనవ్రేలియుంగరము నాకిచ్చి యదినీకానవాలుగ నిమ్మని చెప్పెను. దేవీ! నన్ను నమ్మవేని యిదిగో యుంగరము. దీనినిఁజూచినైన నమ్ముదువుగాక. (ముద్రికనిచ్చుచున్నాఁడు)

సీత—(పుచ్చుకొని విచారముతో) ఇది నాప్రాణేశ్వరునిదే. హా! మనోధవా! రామభద్రా! నాకై పరితపించుచుంటివా? ఆమాయలేడి యేలవచ్చెను? దానివెంబడి మిమ్మేల పొమ్మంటిని? అపలుగాక మారీచుండు నీయెలుంగున నేలయార్చెను? దానినివిని భయపడి లక్ష్మణు నేలపంపితిని? హా! తండ్రీ! లక్ష్మణా! నిర్దోషివై నసుకృతశాలివి నిన్నట్లు దూషించితిని గాన నిట్టి పాట్లుపడుచుంటిని. నాయపరాధంబు సైచి నన్నురక్షింపవోయి. (రోదనము చేయుచున్నది)

త్రిజ—అమ్మా! యూఱడిల్లుము.

హను—జననీ ! విచారింపకుము. నీహృదయవల్లభుండు వానరవాహినీసమేతుండై వచ్చి
సముద్రంబు దాటి నిశాచరసహితంబుగ నీలంక భస్మముచేయఁగలవాఁడు. నేనచేయఁ
జాలుదును గాని స్వామియాజ్ఞ లేదు నీవు సమ్మతించేని నామూఁపునఁ గూర్చుండుము.
నిన్ను భూమీశ్వరునిపాలికి క్షణకాలమునఁ దీసికొనిపోయెదను.

సీత—అయ్యా ! నీమూఁపున రాఁజాలను. నీవుపోయి యామహాత్మునితో నిట్లనుము
"స్వామీ ! ఇదివరకెట్లో ప్రాణంబులు చిక్కఁబట్టుకొనియుంటిని. ఇఁక నిలుపుట దు
ర్లభము. నీభార్యను రక్షించుకొనఁజాలనైతివేని యామెకుఁ బ్రాణపరిత్యాగమున కాజ్ఞ
నొసంగుము. రక్షింపసమర్థుండవేని రెండుమాసములలోన వచ్చి కాపాడుము" అని చె
ప్పి యీయనవనిటను శీఘ్రంబుగఁ బోఁడితెమ్ము. ఈరత్నమాయనకొసంగి యిదివఱ్లి సౌ
ధాంతరంబున సరసంబులాడుచు నాశిరంబునమంచినదని చెప్పుము. నీవు నాపాలింటి
భగవంతుడవు. నీవువచ్చుటచే సంతోషంబునమంటిని. నీవుపోయెదవన్నఁ బ్రాణము
లు తల్లడిల్లుచున్నవి. అయినను నీవవశ్యము నటకుఁబోవుట కార్యంబుగానఁబొమ్ము.
మహాత్మా ! దయయుంచుము. ఇదిగో మాణిక్యము. (రత్నమునిచ్చుచున్నది.)

హను—(పుచ్చుకొని శిరమునందుంచుకొని) తల్లీ ! విచారింపకుము. శీఘ్రకాలమున నీవల్ల
భుండేటకువచ్చెదని. తడవు సలుపుట కర్జంబుగాదు. అటనాయన నారాకకై ప్రతీ
క్షించుచుండును. సెలవొసంగుము.

సీత—అయ్యా ! మంచిది. రామలక్ష్మణులకును సుగ్రీవాదులకును నావందనములు. నా
యవస్థ కన్నులారఁజూచితివి కావున నీకు నేను చెప్పనక్కఱలేదు. ఇదియంతయు నాప
తికిఁ దెలిసి "నీవులాంగసమర్థింపుము" అనిమాత్రము విన్నవింపుము. వేగఁబో
యిరమ్ము.

హను—దేవీ ! మంచిది. పోయివచ్చెదను. (కొంచెము నడచి తనలో) నేనిక్కడకు వ
చ్చినందులకు దృష్టాంతముగా నాప్రతాపమునిక్కడ చూపిపోవుట మేలు.

(నిష్క్రమించుచున్నాఁడు)

త్రిజ—దేవీ ! ఇప్పుడు వానిసీతామాలవిటపచ్చాయఁ గూర్చుండుమమ్మా.

(అనియందఱునిష్క్రమించుచున్నారు)

గద్య—ఇది శ్రీమత్కోపల్లి వంశదుగ్ధార్ణవపూర్ణిమాశర్వరీరమణ శేషగిరి
రాయపౌత్ర, విద్వజ్జనవిధేయ శ్రీమచ్చన్నాప్రగడలక్ష్మీనరసయ్యగురుక
రుణామృతధారాలబ్ధ కవితాసంపన్న, పరాశరసగోత్రపవిత్ర స
చ్చరిత్ర రాధాంబాగర్భసంజాత, ఆనందరాయా
గ్రతనూజ, వేంకటరమణ రాయప్రణీతంబైన
శ్రీరామవిజయము, తృతీయాంకము.

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

చతుర్థాంకము.

ప్రదేశము—కిష్కింధాపురసమీపారణ్యము.

[రాముఁడు, లక్ష్మణుఁడు, సుగ్రీవుఁడు, మఱికొందఱు వానరులు ప్ర]

రామ—అయ్యా! సుగ్రీవ!

ఉ. వానరపుంగవుల్మగిడి • వచ్చిరి, జానకిజాడ యించుకం
తైననెఱుఁగరారె? దివి • జారికతారి మితారి మ్రగ్గెనో?
దానవుఁజూచి భీతివసు • ధాసుత ప్రాణములం ద్యజించెనో?
ఏనెటులోర్తు? నోవనచ • రేశ్వర నాసతిఁబాసియుండఁగాన్.

ఉ. ఎక్కడికేగుదెచ్చుట మ • హీసుతఁగన్నులఁ జూడఁగల్గు! నా
కెక్కడనుండె సీతయని • యించుక తెల్పెడువారలేరుగా
యక్కట! నాకునెంతటిమ • హాపదఁగల్పనచేసెనూరకే
రక్కసుఁడా సతీమణికి • రామునకున్ ఋణమెల్లఁదీర్చెనే.

అయ్యో—! ఏమినాదురదృష్టము—

ఆ. వె. చిన్ననాటనుండి • చేరిరక్షించితిఁ
దపసిమూకనెల్ల • ధర్మబుద్ధి
వారలైన నిపుడు • వనజాక్షి వృత్తాంత
మించుకంతచెప్ప • రేమిసేతు?,

సుగ్రీ—స్వామీ! అతివిచారమునొందిన నేమిప్రయోజనము? ధైర్యమవలంబింపుఁడీ.

రామ—అయ్యా! సుఖదుఃఖములనుభవించిన వారికిఁగాని యితరుల సుఖదుఃఖము తెలియఁగరావు.

చ. వెనుకనునీవునిల్లు విల • పించితికాదె? ప్రియాంగనన్బరా
త్మునకటుగోలుపోయి, యదె • దుఃఖము నాకనుభూత మానసం

దన ! మదినూఱడిల్లుటది • తద్దయు దుర్లభమైనదంతు నీ
కనుభవసిద్ధమైనను గు • లాంగనఁగూడి సుఖించుచుంటికా
వున నొకమాఱుగా మఱచి • పోయితి వావగ పెల్లనియ్యెడన్

నాకు నావిదేహరాజపుత్రికోడి సంయోగము మఱలలభించిన [illegible] ధైర్యోత్సాహములు గలిగియుండును జుమా.

సుగ్రీ—(సిగ్గుపడుచున్నాఁడు)

లక్ష్మ—అన్నయ్యా !

ఆ. వె. ధైర్యమూది మనము • ధరణీసుతామణి
యుండుచోటు నరయ • కుండియిట్లు
వనజనేత్రికొరకుఁ • బలుమాఱు విలపించి
చేయుకార్యమేమి ? • చెప్పుమయ్య.

రామ—లక్ష్మణా !

చ. అనిలసమానవేగులువి • హాయసగాములుఁ గామరూపులౌ
వనచరయూథపుంగవులు • పల్వురు సద్గుణసంగమంగొనం
జని పరిపూర్ణచంద్రిముఖి • జాడయెఱుంగఁగలేక వచ్చిరే
మనమెటఁగాంతు మోయనుజ ! • మత్తగజేంద్ర సమానగామినిన్.

ఎన్ని పాట్లుపడిన నాజానకిని గనుంగొనలేము. కావున—

ఆ. వె. నిష్ప్రయోజనముగ • నీరజనేత్రికై
తిరిగి తిరిగి తుదకు • దిక్కుమాలి
చచ్చుకంటె నిపుడె • చంద్రాస్యపైనాశ
విడచి ప్రాణములను • విడుచుటొప్పు.

(అని కన్నీరు విడుచుచున్నాఁడు.)

(ఆకాశమందు) మహాత్మా ! కౌసల్యానందనా !

చ. అనిలతనూభవుండు వరు • సాలయము న్వడిదాటి యప్పుడే
పనుపడి లంకఁజొచ్చి, యట • వారిరుహానన సీతఁగాంచి, వే
డ్కను మణుల న్మహాంబునిధి • గ్రక్కునదాటి, మహాజవంబునన్
నినుగనవచ్చుచుండె నవ • నీధవ ! నెమ్మదిసంతసింపుమా.

రామ—(పైకిఁజూచి) ఎవ్వరా పుణ్యాత్ములు ? అంతరిక్ష సంచారులగు మునిపుంగవులు కాఁబోలును. మహాత్ములారా ! మీవచనము సాకారము.

[తెఱలోఁ గలకలము)

రామ—(ఆలకించి) లక్ష్మణా ! ఇదేమయియుండును ?

సుగ్రీ—స్వామీ ! సీతాన్వేషణార్థంబు దక్షిణంబున కరిగిన యంజనీతనయుఁడు వచ్చి యుండవచ్చును. (ముందుకుచూచి) అదిగో ! అంగదప్రముఖసహచరసమేతుండై యాహనుమంతుఁడు గడురయంబున నిటకు వచ్చుచున్నవాఁడు. కావున నతఁడు జానకీదేవి యున్నచోటెఱింగివచ్చె నిది నిశ్చయంబు. మీరిక సంతోషమున నుండుఁడుగాక.

రామ—అయ్యా !

క. మారుతిభాసురవదనాం, భోరుహమును జూడవలయు • ముదముగ నది తో
భారమణీయమైన సీ, తారమణిం జూచెనంచుఁ ♦ దలఁపన్వలయున్.

(అప్పుడు సంతోషమున నంగదుఁడును, హనుమంతుఁడును
మఱికొందఱు వానరులును బ్ర॥)

అంగ—(రామునకు నమస్కరించుచున్నాఁడు.)

హను—త్రిజగత్పరిపాలనకర్త్రై వర్థిల్లునో రఘునందనా ! జయము, జయము.

రామ—(సంతోషముతో దిగ్గునలేచి)

ఉ. రమ్ము మరుత్సుతామణి ! క • రమ్మనురమ్మనురమ్మ సోక వే
గమ్మునఁ గౌగిలిమ్ము, కుతు ♦ కమ్మున నమ్మహిజాతసీత పే
రమ్మరయమ్మనం దెలిపి, • మమ్ముల నిమ్మగఁ బ్రోచియక్కవం
శమ్మును నిల్పి భాసుర య ♦ శమ్ము సుఖమ్మును గొమ్ము తమ్ముఁడా!

(కౌగలించుకొని)

క. అరిగితివే ? లంకాపురి !, కరసితివే జనకసుతను, ♦ నచ్చటనా భా
సురగాత్రికనంబడెనే ?, తరుచరకులవార్థిచంద్ర ! • తథ్యము చెపుమా.

ఉ. ఏమనుచుండెనక్కడ మ ♦ హీసుత ? యెట్లుగనుండెనయ్యా? నీ
వామెను చేరఁ జేరిక్రియ మ • హాత్మ కతన్గనఁ జాలితయ్యా ! నీ
వేమని చెప్పితయ్యా ? హరి • కేతన యేమనెనయ్యా ? వేగ నీ
రామునకంతయుం దెలిపి ♦ రక్షణసేయఁగదయ్యా మారుతీ !

(విరాగముతో) ఏమి మాట్లాడవు ? సీత లేదా యేమి ? (వెంటనే భూమిపైఁబడి)

క. తనునిచ్చ మెచ్చుచుండిన, దనుజాధముఁడకట! ఖడ్గ • ధారకు వెరఁజే
సెనా ? లేక తనంతట నే ! వనజాననప్రాణములను ♦ బాసెనా ? చెపుమా.

అయ్యో ! పాపినాయకీ ! నిన్ను—

షట్పది. గీ. చిన్ననాటనుండి ♦ చేరిమక్కువతోడఁ
పెంచినట్టి చిలుక ♦ పిల్లనకట !
చేతిమీదుగానె ♦ ఘాతుకబుద్ధిచే
గండుపిల్లికిడిన ♦ కరణిసహహా !
ఇంతవరకు నేలి ♦ యిపు డప్పగించితి
పడఁతి ! కటిక మాంస ♦ భక్షణునకు.

లక్ష్మ—ఓ వృక్షచరపుంగవా !

గీ. చెప్పనున్న దేమొ ♦ శీఘ్రంబుగాఁ దెల్పు
తడవుచేసియిట్లు ♦ ధరణిపతికి
వంతవృద్ధి సేయఁ బాడిరో ♦ యనిమాకుఁ
బ్రియము యప్రియంబొ ♦ వేగఁ దనుము.

సుగ్రీ—ఓయీ ! ఏమిది ? నోరుమూసికొనియూరకుంటవేల ? ఇట్టివేళ నా నీమౌనముద్రాధారణములును, మితభాషిత్వములును ? సమస్తవృత్తాంతమును సవిస్తరముగాఁ దెలియఁబలుకుము.

హను—(రామునితో) మహాప్రభూ ! ఇది సంతోషమునకు వేళగాని విచారింపవలసినకాలముగాదు. దేవరవారి యనుగ్రహంబున లంకఁ జొచ్చి జగన్మాతయగు సాధ్విఁ గన్నులార జూచివచ్చితిని.

రామ—(సంతోషముతో లేచి)

క. నిక్కముగాఁ గనుగొంటివె ?
యక్కుటిలాలక ; దురాత్ముఁ ♦ డాదశకంఠుం
డెక్కడనుంచె ? సతీమణి
యక్కడ నెటులుండెఁ జెప్పు ♦ మయ్యా వేగన్.

హను—స్వామీ ! దేవరపంపున నఖండజవోపేతులగు నగచరప్రముఖవనౌకస సంఘతుండనై యనేక దేశంబులను విపినంబులను దరులు దీర్ఘ ధరాధరంబులు నెడనెడ వెదకుచుంబోయి యెందునుంగానక యొక్కచోట స్వయంప్రభ యనుతపస్విని నివాసమగు నొక్క శైలకందరంబుసొచ్చి యామెచేఁ బూజితులమై యాలదు వెదకి యక్కడను గానకింగానక విలపించుచు నిరాహారులము నిద్రలమునై తిరిగితిరిగి తుదకు మహేంద్రగిరి శిఖరంబు ప్రాపించి యందు మేమందఱముఁ బ్రాణపరిత్యాగంబు గావింపఁ గొనినిశ్చ

యిందుకొని ప్రాయోపవేశంబునకున్న మమ్ము భక్షింప నుద్యుక్తుండై వచ్చిన జటాయు వునగ్రజుండగు సంపాతియను విహంగమపుంగవునకు సమస్తవృత్తాంతంబెఱిఁగించిన నాతఁడు నిజానుజమరణంబునకుఁ గడు దుఃఖించి దేవరయందు భక్తి కలవాఁడగుటం జేసి యీ బంట్లమగు మమ్ము గ్రుంగక తనపుత్రుండగు సుపార్శ్వునిఁ బిలిచి సీతయున్న చోటు నీక్షింపుమని సెలవొసంగిన నతఁడు విహాయసంబున కెగసి చూచి యామె లంక నుండుట మాకుం దెలిపి జనకసమేతుండై తననివాసంబునకరిగెను. తదనంతరంబ వ్వారధి దాటుట కెక్కిన బలీముఖప్రముఖులకసాధ్యంబైన జాంబవంతప్రేరితుండనై శతయోజన విస్తీర్ణంబగు నాజలనిధి నిమేషమాత్రంబున దాటి లంకఁ బ్రవేశించితిని.

రామ—గీ. నూరుయోజనముల ♦ వారధి నెటు దాటి
లంకఁ జొచ్చితీవు ? ♦ శంక లేక;
తండ్రికంటె మిగులఁ ♦ దలపోయ బలశాలి
వగుట తేటపడియె ♦ ననిలతనయ !.

లక్ష్మ—తరువాత—

హను—ఆసమయంబునఁ బద్మబాంధవుఁ డపరదిక్తటంబునకరిగిన నదిసమయంబు గాకుండుట దెలిసి వేచియుండి నిశాసమయంబున సూక్ష్మరూపుండనై లంకాపురద్వారంబుఁ జొచ్చుతఱి నలదని వారించిన లంకయను నిశాటిగర్వంబడంచి నిశ్శంక భాసురాస్త్రసౌధములను, కరితురంగశతాంగశాలలును, భవనంబులును, హర్మ్యప్రదేశంబులును, నానావిధకుసుమతరులతాపరిశోభిత రమణీయోద్యానములును, తటాకంబులును నిక్కడక్కడ యనక యన్నియెడల వెదకి యెందునుం గానక తుదకు రావణుండున్న యంతఃపురంబుఁ జేరి తల్పర్యంకమధ్యంబున సౌదామినియుంబోలె వెలుఁగుచున్న పట్టమహిషియగు మండోదరింగాంచి భ్రాంతిచే సీతయని తలంచి యాజగన్మాత మహాపతివ్రతయగుట నామెకిట్టియిక్కట్టు సంభవింపమిఁ దెలిసికొని తేరిచూచి యామె సీత గాదని నిశ్చయించి యచ్చోటు విడచిపోతిని.—

రామ—సీతయని నీవు భావించిన సతి మండోదరియని చెప్పితివి కావున నిలిచితిని.

తే. గీ. దనుజునంకస్థలంబునఁ ♦ దనరు తరుణి
సీతయే యైన నామాట ♦ చెప్పినపుడ
వజ్రనిహతినిపతితపాద ♦ పంబుపగిది
పృథ్విపై వ్రాలి ప్రాణము ♦ విడిచియుందు.

భవదనుగ్రహంబున నది సంభవింపలేదదియుం గష్టమే తరువాత

హను—ఇల్లిల్లెడల వెదకి యాజనకాత్మజను గనుంగొన నేరక చింతాక్రాంతచిత్తుండ
నై యేమియుండో దలంచి తుదకు రావణుగృహంబున నశోకవనమధ్యంబున
నొకతరుచ్ఛాయఁ గటికశిలాతలంబున భయంకరాకారలగు దనుజాంగనలు దన్నుఁ
బరివేష్టియుండ విముక్తకేశియు మలినపరిధానధారిణియు నతివిషాదమహార్ణవ మగ్న
యునై సుధాంశుండు లేని రాత్రియుంబోలెఁ బ్రభావిహీనయైయున్న నాలోకపా
వనియగు నాదేవినింజూచితి.

రామ—(విషాదముతో)

సీ. సుందరాంగిరో ! మున్ను ♦ చందనమందార, తరులతాశోభితో ♦ ద్యానమునను
శశికాంతవేదికా ♦ స్థలి నలి నీవళి, పర్యంకమున మహా ♦ వైభవమున
దివిజభామినులన ♦ దేజరిల్లెడులతాం, గులు నీకుఁబడిచేవు ♦ గొలచి సేవ
సలుపఁ దారాగణ ♦ సముదృశయగు సోమి, యొసతివనుపున ♦ భాసమాన
వగుచునుండెడినయ్యయో ! ♦ యట్టినీవె
మనుజభోజనభామినీ ♦ మధ్యమునను
బెబ్బులులమధ్యమున జింక ♦ పిల్ల మాడ్కిఁ
గరముపిలపించుచుంటివే ? ♦ కలికిమిన్న !.

క. ఇనకులభాస్వరో ! నేనీ ! సుందరవదనంబు నెపుడు ♦ చూతునో మఱలన్
జెందగలనె ? దౌర్భాగ్యుని, నెందలిన నదృష్టవశము ♦ నెంతటిదైనన్.

హను—అయ్యెడ నామెతో భాషించుట కనువుపడమి నాభూరుహంబెక్కి యారా
త్రియందుఁగడపితిని స్వామీ ! ఆసమయంబున "రామా ! రామా ! నన్నురక్షింపు
ము, వేగవచ్చిరక్షింపుము" అను పుణ్యవచనం బామహాసాధ్వినోటనుండి బయలువె
డలని నిముసంబేలేదు.

లక్ష్మ—(విచారముతో)

క. ఒండొరులను నెడబాయక, యుండెదరు వధూవరులు వి ♦ యోగము నేఁడు
ద్దండతఁగల్పించెనిటా టుండకటా ! కడుదురాత్ముఁ ♦ డు గదా తలఁపన్.

హను—ముగ్ధహరిణంబు నావరించుకొనియున్న మృగాధిపతులవడువున నారాక్షసాంగ
నలు సారెసారెకు వెఱపింప భయకంపితాత్మయై నిరంతరంబును గన్నీరుకాలువలై
పాఱ శోకించు నాపుణ్యశీలం గాంచి దుఃఖించితి. నాకశాదు మాదిగోపులనైన స్వహ
స్తముచే ఖండించి మాంసవిక్రియంబు సేయు పాపాత్ముండగు కిరాతునకైన నామె
నువీక్షించినప్పుడ హృదయపుటంబు సహస్రశకలంబులు గాకమానదు,

లక్ష్మ — (కోపముతో)

తే. గీ. తనుజులకు సహజమగుచు ♦ గర్వము విడిచి
క్రూరబుద్ధి జగన్మాతఁ ♦ గోమలాంగి
గష్టపెట్టుదు నన్న ర ♦ క్కసియు విడల
ఖడ్గధారను బలిసేయఁ ♦ గలను నేను.

హను — అంత నానిశాచరాధముండగు రావణాసురుడు సీతాసంభోగకుతూహలియై వచ్చి తన యభీప్సితంబామెకుం దెలిపిన నామెయును రోషారుణితలోచనయై యానీచుని ననేకవిధంబుల నిందించిన వాఁడు క్రోధోద్రేకంబున నామెను జంపఁగడంకించిన నాతలోదరి యెల్లప్పుడును గన్నతల్లివలె హితవచనంబులు నుడివి దుఃఖశాంతి చేయుచుండెను. త్రిజట యను నొక్క పుణ్యాంగన వానిని వారించి యటనుండి పంపివేసెను.

రామ — తే. గీ. అధికదుఃఖమహార్ణవ ♦ మందుమున్గి
దిక్కులేకున్న నామెకుఁ ♦ ద్రిజట యనెడు
నావనొక్కటి చూపె జ ♦ నార్దనుండు
గావున నొకించుకూరట ♦ కలిగె నాకు.

హను — ఆదనుజుండు పోవుచు రెండు నెలలలోనఁ దనకు స్వాధీనకాకున్న నామెను మ్రింగుడని యటనుండు నసురభామినుల కాజ్ఞాపించి తనమందిరమున కేగెను.

రామ — (రోషముతో) ఏమీ? నాప్రియురాలిని మ్రింగుమని యాజ్ఞాపించెనుగా? ఓరి దురాత్మా! రాక్షసకులకలంక!

ఆ. వె. రెండు నెలలలోన ♦ రాజవదనను
మ్రింగుమనుచు నియ ♦ మించి నావె?
నెలదినములలోన ♦ నిన్ను వధింపక
యుంటినేని క్షత్రి ♦ యుండఁగాను.

హను — అంత నే నావృక్షంబునుండి దిగివచ్చి యామెకుఁ బ్రణమిల్లిన నామె నేను రాక్షసుండనను శంకచే మొదట నమ్మలేదు. కాని తమవృత్తాంతమంతయుం దెలిపి దేవరయొసంగిన ముద్దుటుంగరమామెకొసంగిన నామె నన్ను నమ్మి యనేకవిధంబుల విలపించి తనపడు దుఃఖావేశము నుగ్గడించి యాత్మరక్షణార్థంబు రామలక్ష్మణుల వేగంబ యటకుఁ దోడ్కొనిరమ్మని యనేకవిధంబుల వాక్రుచ్చెను. రెండు నెలలలోన మీరు రాకున్నఁ బ్రాణములు నిల్పుట దుర్లభంబని కూడ విన్నవింపుమనెను.

రామ—(కన్నీటితో) ఓప్రియురాలా ! మైథిలీ ! నీవెంత వెఱ్ఱిదానవు, రాముఁడు
న్ను రక్షింప వచ్చునని నమ్మచుంటివా ?

చ. కులసతివీవు, నిన్ను నొక ♦ క్రూరుఁడు దొంగిలిపోవుచుండ దో
ర్బలమున వానిఁ జంపి నిను ♦ రక్షయొనర్పఁగ జాలనైన ; గా
జులు దొడిగించుకొంటి ; విను ♦ సుందరి ! భామినిగాని యింక రా
ముఁడు పురుషుండు గాఁడు నినుఁ ♦ బ్రోచెదనంచభిలాష మానుమీ.

హా ! మనస్వినీ !

ఉ. ఎప్పుడు నీవు ముగ్ధహరిణేక్షణ ! ♦ నన్విడనాడిపోతివో
యప్పుడె పోయె నాదగు ప్ర ♦ భాతిశయంబును బౌరుషంబు నా
కప్పలు గాకియైన దివి ♦ జాధమునిం బరిమార్చి ప్రేమమై
నిప్పుడు నిన్నుఁ బ్రోవ బల ♦ మిందుక లేదు క్షమింపుమీ కృపన్.

హను—స్వామీ ! తమకానవాలుగా నిమ్మని నాచేతికీదివ్యరత్నము నొసంగెను. యిది
దేవర చిత్తగింపుదురుగాక— (రత్నము నిచ్చుచున్నాఁడు)

రామ—(విషాదముతో) ఓరమణీయ పద్మరాగమణిరాజమా !

క. నిను నాయళికుంతల ప్రేమ, మను దనకచబంధమందు ♦ మానక ధరియిం
చును గావున నటు నాశిర, మున నినుధరియించెద మణి ♦ ముఖ్యమ! నేనున్.
(కన్నుల నద్దుకొని విలపించుచున్నాఁడు)

లక్ష్మ—(తనలో) ఏమి యీయవస్థ ? వనవాసదుఃఖాగ్నిహోత్రంబు జనకమరణేంధన
సమంచితంబైన జనకరాజనందన వియోగసంజాత దీర్ఘనిశ్వాసమారుతసముజ్జృంభితం
బై హృదయపద్మంబుల నొక్కమాఱుగా దహించుచుండెను. ఇందుకుఁ జేయునది
యేమి ? ఆజగద్విభుండును గరుణాలవాలుండునగు నాలక్ష్మీమనోవల్లభుండె ద
యాంతఃకరణుండై మమ్ము నుద్ధరింపవలయును. (ప్రకాశముగా) అన్నయ్యా ! ఈ
రత్నమెక్కడిది ?

రామ—(తమ్మునిపైఁ జేయివేసి) లక్ష్మణా ! నేనెంత దయావిహీనుఁడనో లోకములో
నావంటికఠిన హృదయులుండరుసుమీ చూడు—

చ. తరుణికిఁ దల్లిదండ్రులును ♦ దైవము సద్గురుఁడిష్ట బంధువుల్
వరుఁడె యటంచు బల్కు శ్రుతి ♦ వాక్యము నెమ్మది నమ్మి భర్త స
త్కరుణయుఁ బ్రేమ కల్గి కుల ♦ కాంతను నిత్యముఁ బ్రోచుఁగాక నా
కరణి నుపేక్ష సేయునె ? జ ♦ గంబున నెట్టి కిరాతుఁడైనను

లక్ష్మ—అన్నయ్యగారూ! అదిమీతప్పిదముకాదు. ఆరాక్షసుఁడు మావదినెగారినెత్తికొనిపోవుట మీకంటఁబడిన నప్పుడే యాయధముని దేహము దుత్తునుకలుచేయరా?

హను—దేవా! పిమ్మట నేను నాపరాక్రమంబించుక చూపింపఁదలంచి యశోకవనంబు నిర్మూలించి నన్నుఁబట్టవచ్చిన నిశాచరులఁ బల్వురవధించి యక్షయకుమారుంబరిమార్చి విజృంభించి! తుదకు రావణుంజూచి సంభాషించుటకింద్రజిత్తుచేత బ్రహ్మాస్త్ర బద్ధుండనైనట్టి నన్నాతఁడు తండ్రిసన్ముఖంబునకుం గొనిపోయెను. అతఁడు నావృత్తాంతంబడిగిన మీబంటనని చెప్పి యనేకవిధంబుల నీతిచెప్పినవినక క్రోధోద్రేకంబున నన్నుఁ జంపనుంకించిన నందొకఁడు మహానుభావుం డతనికడ్డమువచ్చి వానరుఁజంపుట మహాపాతకంబుగావున వాలంబుగాల్చి పంపుమనిన నాతనిపంపున రాక్షసులనేకులు నావాలమునకు వస్త్రములుచుట్టి తైలంబునముంచి వెలిగించిన నేను నప్పుడక్కట్లు త్రెంచుకొని భగభగమండుచున్న నాయగ్నిశిఖచే లంకాపురంబు దహించిన నొక్కని మేషంబులోనఁ గనకసౌధంబులును, శాతాంగంబులు, నుద్యానవనంబులు నాదిగా నన్నియు భస్మంబయ్యె. అంత నేను వారధికడకుంబోయి యాయనలంబుఁజల్లార్చుకొని లంకాపురదహనంబు సల్పుతఱి నాలోకమాతయగు సీతామహాసాధ్వి కపాయంబుగల్గెనోయని చింతించి క్రమ్మఱ నయ్యశోకవనంబునకరిగి యచటామెకుశలము గనుంట వీక్షించి ధన్యుండనైతినని సంతసించి యదిదేవరకెఱింగించుటకై కడువేగంబున నిటకువచ్చితిని. మీరింక ధైర్యోత్సాహంబులు వహించి యాజగద్ద్రోహిని వధింపవెడలుటకార్యంబు.

రామ—(హనుమంతుని కౌఁగలించికొని) ఓయియంజనీనందనా! చెప్పినదానికంటెఁ బదిరెట్లెక్కువచేసివచ్చితివి. నీయీఋణంబు దీర్పఁగలనా? నినుబోటిపరాక్రమశాలి నాకుఁదోడైయుండఁగా నాదనుజాధముఁడేకాదు. చతుర్దశలోకంబులెత్తివచ్చినను దృణప్రాయముగ యోజించెదను.

అంగ—స్వామీ! ఇఁకఁదడవుమసలవలదు. ఇంచుకకనుసన్న చేసితిరేని సకలవానరసేనాసమన్వితుండైన యీమాపినతండ్రి మమ్ములనందఱవెంటఁబెట్టుకొని లంకఁజొచ్చి యారావణు సపరివారంబుగా మట్టుపఱచి క్షణమాత్రమున మీదేవిని మీకడకుఁదెచ్చి సమర్పింపఁగలఁడు.

సుగ్రీ—ఈయంగదుని వాక్యమాదరింపనలసినదే. ఇంతయేల? ఆమెనారాక్షసాధముఁడెక్కడదాచిన నక్కడకేగి యవక్రవిక్రమంబున నామెను మీసన్నిధికిఁ దోడ్కొనివచ్చెదను.

హను—(సంతోషముతో) స్వామీ ! ఏమి ? సెలవా ?

రామ—సుగ్రీవా ! నేను సమరమునకు సంసిద్ధుడనై యున్నాను.

లక్ష్మ—అన్నయ్యా ! ముందుగ క్షాత్రనీతి నతిక్రమించి సంగరమునకుఁ బోఁగూడదు. ఉత్తమక్షత్రియులు సామదానభేదదండములనియెడు చతుర్విధోపాయములఁ బ్రయోగింపవలయును. క్షత్రియులము, విశేషించి భాస్కరకుల సంభవులమగుట మనము ధర్మమార్గంబున వర్తింపవలయును. కావున నా రావణునికడకు సామవచనంబులు చెప్పి యొకదూతనంపుట యుక్తము. వాఁడెంతటికి సమ్మతింపకుండిన యాపైని మనము పరాక్రమంబు చూపించవచ్చును.

రాము—తమ్ముఁడా ! చక్కఁగాఁ జెప్పితివి. (సుగ్రీవునితో) అయ్యా ! దూతకృత్యము నిర్వహించువాని నొకనిఁ జూడుము.

సుగ్రీ—దేవా ! తండ్రికంటెను మహాబలపరాక్రమశాలియు ధైర్యగాంభీర్యసాహసాది సద్గుణవిరాజితుండునగు నీయంగదుఁడ యాపనికిఁ దగినవాఁడు. కావున నితనినంపుటయుచితంబు. కాని మనము మొదట సముద్రోల్లంఘన మాచరించి పిదప రాయబార మంపవలెను.

రాము—అలాగుననే చేయుదము.

అంగ—స్వామీ ! మీరేది యానతిచ్చిన నది శిరమునఁబూని నిర్వహించుటకు మీయీసేవకుఁడు సంసిద్ధుఁడై యున్నవాఁడు. అఖిలలోకేశులరగు మీకార్యమాచరించుటకంటె నధికంబెద్ది ? దేవర యీదాసున కాజ్ఞాపింతురుగాక—

రామ—అట్లయిననోయంగదా ! మనము ముందు సముద్రము దాటినతరువాత నీవులంకకరిగి భృత్యామాత్యసహితంబుగఁ బేరోలగంబుననున్న యాదైత్యవల్లభునింగాంచి నాపలుకులుగా నిట్లనుము.

"ఓరి రావణా ! అఖండరాజ్యవిభవంబునను నీశ్వరప్రసాదంబునను గర్వించి కన్నులు గానక సకలలోకంబుల నొక్కుమ్మడి నల్లకల్లోలంబు సేయుచుఁ దుదకు నఖిల దనుజకాంతార దావానలుండనైన నాపరాక్రమం బెఱుంగక మోసంబున సీతం గొనిపోతివి. తెలియక చేసిన యపరాధంబుగాన క్షమించెదను. కావున నిప్పుడైన—

చ. బ్రతుకఁ దలంచినం దనుజపాంసన ! వేగమువచ్చి తప్పుచే
సితి, క్షమియింపుమందనుచు సీతను దెచ్చి యొసంగిపొమ్ము. దు

ర్మతి ! యిటుచేయఁ కీవు సమ • రంబె యొనర్చెదనంటివేని స
మ్మతియె దెసాకుఁ; గాచుకొను • మా నసుమార్గణముమా రణస్థలిన్
కరుణయొకింత లేక పర • కాంత యటంచుఁ దలంపఁ కేనిశా
చర ! ననుమోసపుచ్చి కద • జానకి దొంగిలిపోతి రాత్రిఁ జా
గరమవు నీవు శూరుఁడవె ? • కన్గొనుచుండు దురాత్మ ! నాభయ
కరనిశితాశుగాలి వశ • కంఠ విలుంఠనమాచరించెడిన్.

మానవమాత్రులు శతయోజనవిస్తీర్ణంబైన యాతిమిధానంబు దాటియెట్లు లంకఁ జొచ్చె
దరని సంశయించెదవేమో ?—

చ. దనుజ ! సురాసురాదులకుఁ • దాట నశక్య మలంఘ్యమైన యీ
వననిధి నాదుసంభువగు • ఘ్వాలున దాటెఁ బరాక్రమంబునన్
వనచరుఁ డొక్కఁ డందువల • నం దెలుపంబనిలేదు ; నీవక
న్గొనియెదు లంకఁ జొచ్చి యతి • ఘోర శిలీముఖపాళిచేత నా
ననదశకంబు నొక్కట తృ • ణంబువఁ ద్రుంచెడివేళ సత్యమున్.

అని చెప్పను.

అంగ—చిత్తము. చెప్పుటయేకాదు. సాధ్యమైనంతవరకు నాపరితాపముగూడ చూపించి
వచ్చెదను.

రామ—సుగ్రీవా ! మనముపోయి సకలసైన్యంబుల సమకూర్చుకొని లంకకరుగుదము ర
మ్ము. (ఆకసమువంక జూచి) ఓరిమదాంధీభూతవ్యాదయా ! రావణా !

పంచచామరము. మనంబులోన శంకలేక • మాయచే సతీమణిన్
ఘనంబుగాదు కొంచుఁబోవఁ • గా దురాత్మ ! యింక నా
ధనుర్విముక్తబాణవహ్ని • దాటరానిశాచరా !
జనుల్సతంబు సంతసింప • సంహరించెదన్నినున్.

ఇదిగో వచ్చుచున్నాను.

(అందరు నిష్క్రమించుచున్నారు)

గద్య—ఇతిశ్రీమత్కోపల్లి వంశదుగ్ధార్ణవపూర్ణిమాశర్వరీరమణ శేషగిరి
రాయపౌత్రి, విద్వద్గణవిధేయ శ్రీమచ్ఛన్నాప్రగడలక్ష్మీనర్సయగురుక
రుణామృతధారాలబ్ధ కవితాసంపన్న, పరాశరసగోత్రపవిత్రస
చ్చరిత్రరాధాంబాగర్భసంజాత, ఆనంద రాయా
గ్రతనూజ, వేంకటరమణ రాయప్రణీతంబైన
శ్రీరామవిజయము, తృతీయాంకము.

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

పంచమాంకము.

(ప్రదేశము:—యుద్ధభూమి.)

[అంతరిక్షసంచారులగు గంధర్వదంపతులు ప్రవేశము]

స్త్రీ—ఆహా! ఏమి యీ యిక్ష్వాకుకులప్రదీపకుండైన రామచంద్రుని మహాత్మ్యము? శతయోజనపరిమితంబైన యీ వరుణాలయంబును బంధించి వానరవాహినీ సమేతంబు గ లంకాపురంబునఁ బ్రవేశించి పరాక్రమించుచున్నాఁడు.

పురు—ప్రాణేశ్వరీ! దానికేమిగాని యిటుపైఁ జూడుము——

అధోరణప్రేరిత ♦ శైలాకారఘనాఘోరమత్తేభ ఘీం ♦ కారయుతము
వాహకప్రోత్సాహ ♦ సాహసోత్సాహ సదశ్వహేషారావ ♦ మండితంబు
కాంచనకింకిణీ ♦ క్వాణలసద్ధ్వజ హయానీత భాస్వద్ర ♦ థాంగయుతము
వానర నరమాంస ♦ భక్షణభయద సేనాపరస్పరసింహ ♦ నాదయుతము
కోపమారుతవేగ సం ♦ క్షుభ్యమాన
వివిధనారాచసందోహ ♦ వీచికాతతి
కిరణజాలసమేతము ♦ కరముఁ జూడ
దర్శనము సేయు లతాంగి! యు ♦ ద్ధాంగణంబు.

అదియునుంగాక——

సీ. రామనారాచని ♦ ర్దళితకాటగాత్రప్రవిద్ధశిర వి ♦ రాజితంబు
రఘునాయకాస్త్ర ధా ♦ రావిఖండితనిలింపశత్రుమస్తకో ♦ ద్వ్యాపితంబు
జానకీధవసాయ ♦ కానలభస్మీకృతాసురసైన్యస ♦ ర్వాంగయుతము
సకలలోకేశ్వరహృ ♦ న్మార్గణభిన్నసింధురకుంభముక్తిక ♦ రుధిరంబు

పలలమస్తిష్కశోణిత • పానమత్త
దర్పితాశేషభూతభే • తాళిసేవి
తంబు రావణహృదయాస్రం • సహ్యమాన
ధావదహనంబునైయొప్పెఁ • దరుణి ! చూడు.

స్త్రీ—హా ! ఆరావణుఁడెంత మూర్ఖచిత్తుఁడు ? పుత్రమిత్రసచివ బంధుబృందంబుల యుద్ధరంగమునఁ గోల్పోయి యింకను దరహోయింగక రాముని జయించెదనను దురాశ చేఁ దనప్రాణములుగూడ నర్పింపఁదలంచుచున్నాఁడు. దయాహీనుండై దుర్మదంబున నాబోటిపతివ్రతల పాతివ్రత్యంబునకు భంగము గలుగఁజేసిన యానీచునకిట్టిదుర్దశ సంభవింపవలసినదే. దేనికైన వికృతియున్నదికాని పాతివ్రత్యప్రభావవిభాసితయగు సాధ్వీశిరోమణియు నునను వికృతియున్నదా ? అదికులక్షయకారణంబు. అసురాధముండగు తానెక్కడ, ఇందిరాంశంబున ధరాతలంబునజన్మించిన యాసీతాదేవితోడిపొందెక్కడ ? పరకాంతాసంగమాసక్తులగు వారిగతియిట్టిదే. పరకాంతయైన యహల్యాసంగమదోషంబునం గాదె పాకవైరిసహస్రయోని యయ్యెను ?

(తెరలోఁ గలకలము)

స్త్రీ—(భయముతో) ప్రాణేశ్వరా ! రక్షింపుము.

పురు—(తిరిగిచూచి) ప్రాణనాయకీ ! భయపడకు కుంభకర్ణవధామర్షితుండైన యింద్రజిత్తు దనుజసేనాసమన్వితుండై క్రోధోద్రేకంబున సమరమున బ్రవేశించుచున్నాఁడు. చూడు—

సీ. దుందుభిమర్ధళ • తూర్యనినాదముల్ బ్రహ్మాండభాండంబుఁ • బగులఁజేయఁ
గరములఁదిప్పెడి • కరవాలములరుచుల్ దినకరకాంతిని • ధిక్కరింపఁ
బాదసంఘట్టన • భారంబునఁ బకఫణిరాజునౌదలల్ • వ్రాలిపోవ
వీరులగర్జనల్ • వీనులసోకదిగ్దంతులెల్లనుభీతిఁ • దల్లడిలఁగ
లోకములెల్లహల్లక • ల్లోలముగను
జేయఁగానొక్కయవసర • సీరుహాక్షి !
దశరథాత్మజులనెదుర్చ • దనుజసైన్య
మదిగోవెడలెడిఁగపిసమూ • హంబు బెదర.

స్త్రీ—అసురసైన్యమిట్లు భయంకరముగా వెడలుచున్నదని మీరుచెప్పినంతమాత్రమున నాహృదయము వ్యాకులపడుచున్నది. ఆరామలక్ష్మణులకోటమి సంభవింపదుకద ?

పురు—శాస్తి నా నా ! నీకీసందేహమేల ? చూడు—

తే. గీ. దనుజసంహారమునకునై • దానవారి
జననమొందెను శ్రీరాముఁ • డనఁగ భువిని ;
ఆయనంతుఁడె లక్ష్మణాఖ్యుం • డయ్యె నట్టి
వారికోర్వఁగఁ దరమె ? యి • వ్వారికైన.

స్త్రీ—సరేకాని ప్రాణేశ్వరా ! అట్టిమహాబలపరాక్రమశాలియగు కుంభకర్ణుని రాముఁడెట్లు చంపఁగలిగెను ?

పురు—ప్రాణనాయకీ ! వినుము. ఈకుంభకర్ణుండు జన్మించినప్పుడస్వపరవివక్షాజ్ఞానరహితుండును దయాశూన్యుండునై తనకంటికగుపడినవారినెల్ల మ్రింగుచు వాసవవజ్రంబును లక్ష్యంబుసేయక విజృంభించునవసరమున నిలింపప్రార్థితుండై చతురాననుండతనికడ కేతెంచి క్రోధావేశంబున నెల్లకాలంబును గాఢనిద్రాపరవశుండవై యుండుమని శాపంబిచ్చెను. అంతతమ్ముని భంగపాటుగని రావణుండు దుఃఖించి యాబ్రహ్మకడకుంబోయి యాతనిననుగ్రహింపుమని వేడిన వాతమ్మిచూలి వీఁడాఱునెలలకొకనాఁడు నిద్రమేల్కాంచును. ఆదినంబున నఖండభుజబలసంపన్నుండై సురాసురాధినాధులకైన నజేయుఁడై విలసిల్లు. ఆదినంబు రాకమున్న నిద్రాభంగము చేసి సమరమునకంపితిరేని నతనికిఁ జావు నిక్కంబనియె. సకలసైన్యంబు నిహతమగుట నాలోకించి చింతాకులచిత్తుండై యారావణుండు శాపవృత్తాంతంబు మరచి యాతని మేల్కొలిపి యుద్ధమునకుఁ బంపెగావున వాఁడు రామునిచే హతుండయ్యెను. ఇదియునుంగాక—

చ. దనుజనిషూదనుండు వసు • ధాస్థలిపై రఘురాముఁడై జనిం
చెనిచట రెండు కార్యములు • చేయఁగ ; నొకఁటికుంభకర్ణునిం
దునుముట, యద్ది చేకురెను • దొయ్యలి ! • రెండవదింక నాదశా
ననపశువున్వధించుటె, త • క్షణంబున నయ్యది కూడ చక్కఁనౌ ;
మునులు నరుల్ నిలింపులు ప్ర • మోదమునొందెదరంతమీఁదటన్.

(తెరలోఁ గలకలానంతరము.)

ఓహో ? గజగవయగవాక్ష ద్వివిద గంధమాదన నల నీల శరభ హనుమంత జాంబవత్సుషేణాంగద సుగ్రీవప్రముఖ బలీముఖవాహినీపతులారా ! మీరు భయపడి యుద్ధరంగమునకుఁ దొలంగిపోకుఁడి. త్రిలోకజేగీయమాన బాహుపరాక్రమ సంపన్నుండును వినిర్జితసమస్తదిక్పాలకుండును మాయామయుండును, జనకసమానుండగు నింద్రజిత్తు తారకాపథంబున నదృశ్యాకారుండై యఖండబాణవర్షమును గురియుచుండుటచే మనసైన్యములు నలుదెసల విచ్ఛిన్నములగుచున్నవి. మహావీరాళీ ! మీరెల్లరు ధైర్యముఁ జిక్కఁబట్టి సైన్యములఁ బురికొల్పుఁడి.

పురు — ఆహా ! ఇంద్రజిత్తు నా మాయాయుద్ధంబునచే వానరసైన్యము గలగుండుపడఁ యుండుటవీక్షించి విభీషణుండు మహాధైర్యంబున వానరసేనానాయకుల నుత్సాహపరచుచున్నాఁడు. అయ్యో ! ఏమిదురవస్థ—

ఆ. వె. శక్రజిద్విముక్త • శాతశరాభిఘా
తమున వృషచరులు • ధరణిమీదఁ
బదుగురేబదుగురు • గుదులుగాఁ బడి కొంపర
రశని నిహతిఁ గూ • లునగిరులఁ గ.

స్త్రీ — ఆయింద్రజిత్తునకిట్టి బలమెట్లు కలిగెను ?

పురు — అతఁడింతకుముందు హోమగుండంబున బుట్టిన కాంచనరథంబెక్కి మాయాయుద్ధ విశారదుండగుటచే వియత్పథవిహారియై విజృంభించుచున్నాఁడు గాని—

(మరల తెఱలో)

ఓవానర వాహినీయోధులారా ! మీరధైర్యపడి పాఱిపోకుఁడి అతిదుర్మార్గుండైన యీమేఘనాథుని నేను జంపఁబోవుచున్నాను. ఇదిగో నాప్రతిజ్ఞ వినుండి—

శా. ధీతిం బంకజనాభుఁ జేరిననునన్ • వీర్యుండు వేగంబునం
బాతాళంబునకేగి డాగిన నటుల్ • పారంబులోఁ జొచ్చినన్
శాతోగ్రాస్త్రపరంపరల్వఱపి త • చ్ఛుండాగ్నికీలావలీ
నాతుల్యంబశుభంగి వేర్చి భువనా • భీష్టంబుగా వించెదన్

స్త్రీ — ఇదేమి ప్రతిజ్ఞావచనము ?

పురు — ప్రాణేశ్వరీ ! అట్లు దైన్యమునొందిన సైన్యముఁజూచి లక్ష్మణుండు హనుమంతుని మూపుపై నెక్కి క్రోధావేశంబున నింద్రజిత్తుపైఁ దీవ్రమైనబాణములఁ బ్రయోగించుచున్నాఁడు.

స్త్రీ — ఇంద్రజిత్తు మహాబలశాలియని యింతకుముందే మీరానతిచ్చితిరికదా ? అట్టివాని లక్ష్మణుండెట్లు జయించును ?

పురు — ఆ. వె. పరిపావనమైన • సలుపక పదుమూఁడు
వత్సరంబుల నుప • వాసములను
నెఱఁగు కడపువాఁడె • యీయింద్రజిత్తును
జంపఁగలుగువాఁడు • పారసాక్షి !.

అట్లగుట వనవాసంబు వినిచినదేమొదలు నేఁటివఱకు నిరాహారుండును నిర్నిద్రుండునై యుపవాసంబు లీపదునాల్గువత్సరంబులుగడపిన యీసుమిత్రానందనునిచే జగద్వి

కోపితుఁడగు నా మేఘనాధుశిరంబు దెగు, నిశ్చయము. (దిక్కులు చూచి) నామాట నమ్మ వేని జూడుము. లక్ష్మణుండు ప్రయోగించిన బ్రహ్మాస్త్రంబున జీవంబులువిడిచి యింద్రజిత్తు రథసమేతంబుగ నంతరిక్షమునుండి పడుచున్నవాఁడు. మేలు లక్ష్మణకుమారా! మేలు. నీవలన లోకములిప్పుడుకదా సంతసించుచున్నవి.

స్త్రీ—కుంభకర్ణ మేఘనాదులను రావణుని బాహుద్వయమును రామలక్ష్మణులు ఖండించివైచిరి. భుజరహితుండగు నారావణుఁడింక జచ్చునకా నిశ్చయించెద.

పుర—అందుకుసందేహ మేమి? నేనిదివరకే చెప్పితినిగదా.

(తెరలో) హా! లక్ష్మణకుమారా! హా! సుమిత్రానందనా! హా! ఊర్మిళామనోహరా!

స్త్రీ—ప్రాణేశ్వరా! యిదియేమి?

పుర—అయ్యో! నీకు నేనేమని చెప్పుదును?

చ. జలజనిభాస్య! నందనుఁడు ♦ దచ్చుటఁ జూచి మహోగ్రహంబునం
బ్రళయకృతాంతుఁడో యనఁగఁ ♦ బ్రజ్వలితారుణ నేత్రుఁడై దుర
త్ముఁడు దశకంధరుండు గర ♦ ముగ్ర భయదంబగు శక్తి వైచినన్
వడినదితాక లక్ష్మణుఁడు ♦ వ్రాలెను మూర్ఛితుఁడై వసుంధరన్.

అట్లుపడిన తమ్మునిఁజూచి యతివిషాదమగ్నుండై యతనిఁ దనయూరుస్థలంబున నిడికొని రాముఁడు పెద్దపెట్టున విలపించుచున్నాఁడు. ప్రియురాలా! అమ్మహాత్మునకు సంభవించిన యీదుఃఖమును మనముచూడలేము పోదమురమ్ము.

(ఇద్దఱు నిష్క్రమించుచున్నారు)

(విష్కంభము)

[అప్పుడు ముందుచెప్పిన ప్రకారమున రాముఁడును, అంగద, సుగ్రీవ, హనుమంత, విభీషణ, ప్రముఖులును ప్రవేశించుచున్నారు]

రామ—(కన్నీటితో లక్ష్మణునిజూచి) హా! లక్ష్మణా! హా! సుమిత్రానందనా! హా! ఊర్మిళామనోహరా!

సీ. సవతులకడుపున ♦ జన్మించుటేకాని యొకతల్లికడుపున ♦ నుదయమంది
నట్టులె శైశవ ♦ మాదిగాఁ బ్రేమమై నిరువురముంటిమి ♦ యిన్నినాళ్లు
నిన్నెను నన్నివు ♦ నిముసమాత్రంబైన విడువకయునిద్రించు ♦ వేళనైన
స్తన్యపానంబును ♦ సలిపితిమిద్దఱ మొకమాటె కౌసల్య ♦ యురమునందు
నీవానేనును మఱి నేను ♦ నీవుఁగాగ, నెన్న హాయనమంటి మెగ్గేమి ♦ చేయునీకుఁ
గరుణలేకవదలెంటిరి ♦ నాఁడెజేసి, తగునె? విడనాడిపో, సుమి ♦ త్రాతనూజ!

తమ్ముఁడా ! లక్ష్మణా !

మ. మునిగాధేయుమనోజ్ఞయజ్ఞమున నా ♦ మ్రోల్ ధనుష్పాణి
కనులన్మాయకక్రూరభల్లముల ర ♦ క్షశ్శ్రేణివారింపఁగాఁ
గని యేనింతటితమ్ముఁడుండుటది భా ♦ గ్యంబంచునుప్పొంగివా
ననుజా ! కల్గునె? అట్టిభాగ్యదశ, క ♦ ష్టాత్ముండనా నాకిలన్.

విభీ—స్వామీ ! సుఖదుఃఖములు చెప్పిరావు. ఏవేళ నేది సంభవించునో యెఱుఁగ నెవ్వరివశము? అఖర్వధనుష్పాండిత్యంబునమించు నీతమ్ముని కిట్టిదుర్దశ సంభవించుట పురాకృత దుష్కృతఫలంబుగాని వేఱొకటికాదు.

రామ—(వినక యే) హా ! ప్రియసోదరా ! తొల్లి మిధిలేశుండగు జనకచక్రవర్తియింట వివాహవేదికపై నూర్మిళాసహితంబుగఁ బెండ్లికొమరుండవై కూరుచున్నప్పుడు పరమసంతోషభరితచిత్తుండనై చూచినకన్నులతో నిప్పుడీక్రియ విచేష్టితుండవై పడియుంటఁ జూచుచుంటినిగదా. హా ! సౌమిత్రీ !

తే. గీ. పరశురాముండు మున్నెదు ♦ ర్పంగ రాఁగ
నన్నువారించియపురుషుసం ♦ గ్రామమునకుఁ
గాలుద్రవ్వితివీవు ల ♦ క్ష్మణకుమార !
అట్టినీశక్తియడవిపా ♦ లయ్యెనయ్య?.

సుగ్రీ—మహాత్మా ! సమస్తమునెఱింగిన దేవరవారే యిట్లధైర్యపడి విలపించుచున్నచో మాబోటివారిగతి యేమికావలసినది? స్వామీ ! దుఃఖము నాపుకొనుఁడి.

రామ—(కన్నీటితో) అయ్యా ! సుగ్రీవా ! నాకాపదలమీఁదనే యాపదలువచ్చుచున్నవి.

క. అఖిలరాజ్యముఁ బాసితి, నాయనయునునస్తమించె, ♦ నరభోజనుఁడ
ట్లాయిల్లాలినిగొనిచనె, నీయెడననుజుండుగూడ ♦ నీల్గెనుజూడ్మా.

ఇవియన్నియు ననుభవించుటకు నేనుమాత్రము తాళువలెనిలిచియున్నాను.

(లక్ష్మణునిముఖముఁజూచి.)

అయ్యో ! లక్ష్మణా !

చ. అడవుల నేనువచ్చుతఱి ♦ నయ్యయొ? ముందుప్రయాణమైతివే
వలదనియెంత చెప్పినను ♦ వారణచేసినమానవైతి త
మ్ముఁడ ననువెంబడించి రణ ♦ భూమినిఁ జచ్చుటకోసరంబె? యీ
య్యెడ ననువీడిపోతివిఁక ♦ నెవ్వరు దిక్కట నాకు సోదరా !.

హా ! సుమిత్రాప్రియతనూజ !

క. పదునాల్గేండ్లును మమ్ముల, వదలక కాపాడినావు ◆ వనభూములలో
నిదిగో విపత్సమయమునన్, వదలితివిది తగునె? పద్మ ◆ బాంధవతేజా !

విభీ— స్వామీ ! ఇదివరకె కులకాంతావియోగదుఃఖసాగరమున మున్గియున్న మీకిప్పుడీ ఘోరదుఃఖముకూడ సంప్రాప్తమయ్యెనుగదా.

రామ— ఓయివిభీషణా ! భార్యావియోగమున కంతగా విచారింపను. ఏమన—

తే. గీ. భార్యపోయిన మఱియొకర్తె ◆ పద్మగంధిఁ
బెండ్లియాడఁగవచ్చు సం ◆ ప్రీతితోడఁ;
దమ్ముఁడీల్గిన మఱియొక ◆ తమ్ముఁడెట్లు
వచ్చునక్కట ' దానవ ◆ వర్య ! చెపుమ.

(అనిరోదనముచేయుచున్నాఁడు.)

అంగ— మహాప్రభూ ! మేరుసమానధీరులగు మీరీప్రకారము దైన్యముఁ జెందఁగూడదు. ఈశోకానలము నార్చికొనుఁడీ.

రామ— (అతివిషాదముతో) అయ్యో ! తమ్ముఁడా ?

ఆ. వె. పసపుకొఱకుఁబోయి ◆ బంగారమిడినట్టు
లుప్పుకొఱకుఁబోయి ◆ కప్పురంబు
నిడినచందమునను ◆ నిల్లాలికై నిన్ను
నకట ! కోలుపోతి ◆ ననుజ ! యిదట.

(అనిభూమిపైఁబడి) హా ! లక్ష్మణకుమార ! హా ! సుగుణరాశీ ! హా ! అప్రతిమప్రతాప—

చ. నను నెడబాయలేక విపి ◆ నంబులకుం జనుదెంచి భక్తిమై
ననవరతంబు నిద్రయును ◆ హారమునైనను లేక సేవఁజే
సిన నిను నిర్దయాత్ముఁడ ని ◆ సీ ! యిసుమంతయు సిగ్గులేక యీ
యనిమొనకిచ్చితింబలిగ ◆ నయ్యయొ ! పట్టికిరాతుడంజుమీ.

క. అయ్యయొ ! నాకుడిహస్తం ! బయ్యసురాధముడు ద్రుంచ ◆ నతిదుర్మదుఁడై
యియ్యెడనెటకేగుదు ? నెర వెయ్యది ? నీతోడననుజ ! ◆ యేనును వత్తున్.

(కన్నీరు విడుచుచున్నాఁడు)

విభీ—(హనుమంతునితో) ఓహనుమంతా ! ఈమహానుభావుని దుఃఖమంతకంతకు నధిక మగుచున్నది. ఈలక్ష్మణకుమారుండు నిజముగా మృతినొందెనో లేక మూర్ఛావివశుఁడైయుండెనో ! యిది తెలియుటకు సుషేణునికిఁదక్క తక్కొరులకలవిగాదు.

అతఁడఁడింద్రజిత్తు ప్రయోగించిన బాణములవేదనచే నెచ్చటనో పరితపించుచుండవ చ్చును. వేగముగా నీవుపోయి యాతని వెదకి యిటకుఁదీసుకొనిరమ్మా.

హను—అతఁడొకవేళ శరవేదనచేఁ గదలలేకయుండిన నామూపుపై నెక్కించుకొని మ హోత్సాహ మాత్రమున నిటకుఁదోడ్కొని వచ్చెదను. (పోవుచున్నాఁడు)

రామ—హా! ఇంద్రజిన్నిషూదన! హా! అతికాయగర్వనిర్వాపకా! నన్నింతటి దుః ఖసాగరమున ముంచిపోతివి సోదరా!

చ. నినునిటడించి యేకరణి • నేస్తు ? నయోధ్యకుఁబోవఁ, బోయినన్
జననిసుమిత్ర సంభ్రమము • నంజను దెంచి కుమారుఁడేడి ? రాఁ
డనినను నేమిచెప్పుదు ? న • హా ! నినుమ్రింగితినంచుఁ జెప్పనా ?
అనుపమశోకభాగమున • నంగఅముం గడతేరువారమే ?
మనుకులమింతతో డుల స • మాప్తమునొందగఁ జేసిపోతివా ?.

(అనిసుగ్రీవునిపైఁ జేయివేసి) ఓయిసుగ్రీవా ! ప్రాణసమానుఁడైన తమ్ముఁడిట్లు నన్ను విడిచిపోవుటచే నాధైర్యోత్సాహములు జారిపోయినవి. ప్రాణావశిష్టుడనై యున్నాను. నేను నా ప్రియసోదరుని మార్గమునఁ బోవుటయే శ్రేయము. నీవు—

ఆ. వె. నాకుఁబ్రియము నొనర్ప • నీకపిసేనతోఁ
గడఁగివచ్చి పడిన • కష్టమెల్ల
నిష్ఫలంబె యయ్యె • నిర్భాగ్యుఁడను నేను
బోమ్ము మగిడి నీదు • పురమునకును.

సుగ్రీ—రామ. రామ. స్వామీ ! ఎంతమాటంటిరి ? నాప్రాణములనైన నీసమరభూమిని విడిచెదనుగాని మిమ్ము విడిచి నేను గిష్కింధకుఁబోయెదనా ? మహాత్మా ! ఈలంకపెరికి సముద్రమునఁ గలపకుండ నా సైన్యమిచ్చోటు వాసిపోవునా ? (ఎదుటఁజూచి) దేవా ! మీరు విచారింపవలదు. మామామగారగు సుషేణుఁడు వచ్చుచున్నాఁడు. ఇఁకలక్ష్మణకుమారుఁడు పునర్జీవితుఁడు కాఁగలఁడు.

(అప్పుడు హనుమత్సుషేణులు ప్ర)

సుషే—రఘునందనా ! జయము, జయము.

రామ—అయ్యాసుషేణ !

తే. గీ. ఎట్టికష్టమునైన స • హించివాఁడు
తృణము నెడఁబాయకయె సేవ • సల్పినట్టి
మారసుకుమారు ననుజు ల • క్ష్మణుని మారు
మ్రింగినాను, కపికులవ • రేణ్య ! యిపుడు.

సుషే—(లక్ష్మణునిజూచి రామునితో) మహాత్మా ! రామచంద్రా ! యాతనివదనమునం జంద్రుచేతకళ యించుకంతయు లేదు. యాతనిముఖంబు పున్నమచందురుని చందంబున భాసిల్లుచుండుటచే నీతనిశరీరమునం బ్రాణములుండెనని తలంచెదను. (మరలంజూచి) స్వామీ! సందేహము వలదు. ఇదినిశ్చయముగా మూర్ఛగాని మరణంబుగాదు. నమ్ముము. దీనికొకయుపాయంబుగలదు. దానినీ వాయునందనుండు దక్క నొరులెవరు నెరవేర్చుటకు సమర్థులుగారు. దానివలన నీతమ్ముండు తప్పక జీవించును. యీకార్యము సఫలము చేయుటకీ హనుమంతుండు వేడుకవహింపవలయును.

హను—సుషేణా ! స్వామికార్య నిర్వహణమునకంటెం గోరందగినదేమున్నది ? శీఘ్రముగాం దెలియజెప్పుము. అదియెట్టికార్యమైన నిముసమాత్రమునం దలంబూని సమకూర్చెదను.

సుషే—ఓయీ ! వినుము. యీవరుణాలయంబు దాటి యుత్తరంబునకరిగిన నందు హిమాచలంబుగన్పట్టు. అటహేమకూటంబు గాన్పించును దానికవతలిమార్గంబున ఋషభాచలంబును నదిగడచిన నటుపిమ్మట మేరుధరాధరంబును నీవు కనిపించెదవు అదివిడిచి పోవంబోవం గైలాసంబునకుంబోయెడు వక్రీడనుండి కడుమార్గంబరిగితివేని యచట శృంగవంతబను నద్రిరాజంబు నీకగపడు. దానియుత్తరభాగంబున నీలశ్వేతకనకాకరంబులనెడిపర్వతంబులును వానిచేరువ నవల లవణక్షీరోదధులును శాకద్వీపంబునుంగలవు. ఆ సముద్రోల్లంఘనం బాచరించిపోతివేని యటచంద్రనగంబునకును ద్రోణిపర్వతంబునకు మధ్య విశల్యకరణియు, సంధానకరణియు, సౌవర్ణ్యకరణియు, సంజీవకరణియునసెడి నాల్గుభాగములుగావి భజింపబడిన మహోదయ పర్వతంబునం దెల్లని పర్ణములు, నెఱ్ఱనిపుష్పములును, బచ్చనిఫలములునుంగల యోషధులుండును. అవి నిశీసమయంబులం బరాక్రమోపేతంబులును బగటివేళ బలహీనములు నైయుండును వాటినెట్టులైన నిటకుం దెచ్చితివేని యీలక్ష్మణకుమారుండు చిరంజీవియైయుండును. ఇది నిశీసమయమగుటచే నీవు జాగరూకుండవై సూర్యుండుదయించకమున్న యీయౌషధులిటకుం దేవలయును.

రామ—(హనుమంతునిగౌగలించుకొని) ఓమహాబలపరాక్రమశాలీ ! ఇదివరకు నిన్ను నే దమ్మునిగాభావించుకొని యాదరించుచున్నానుగాన—

క. అనుజుండు నీకు సుమిత్రా, తనయుండట్లగుట వేగ నతనిప్రాణం
బనిమౌషధములు దెమ్మా, యనుజానిరక్షించుకొమ్ము • యనిలకుమారా

హను—స్వామీ! మీరింతగాఁ జెప్పనేల? క్షణకాలమున నోషధులను దెచ్చెదను. యి
దిగో చూచుచుండుఁడు.

(నిష్క్రమించుచున్నాఁడు)

రామ—సుషేణా! యీహనుమంతుఁడు సాహసంబున నీచెప్పినకడకుఁ బోయివాఁడు. అక్కడవానికేదైన విపత్తు సంభవింపదుకద (లక్ష్మణుని ముఖముఁజూచి)

ఉ. ప్రల్లదుఁడైన యాదనుజ ♦ వల్లభు నల్లము పల్లవింప నా
మల్లుని నింద్రజిత్తునిఁ బ్ర ♦ మత్తుని దుష్టుకకత్తరింప ను
త్పల్లసరోజనేత్ర! నుత ♦ పూతచరిత్ర! సుమిత్రపుత్ర! నీ
కల్లదికాదె? భూజనులు ♦ వంతలఁ జింతలునీగిరెంతయున్.

ఉ. అక్కట! ద్రోణశైలము ప ♦ యోబలనందనుఁడెట్లుచేరు? వాఁ
డెక్కడ? దేవతావళి జ ♦ యించెడునే? యుదయాద్రిభాస్కరుం
డెక్కకమున్న యోషధుల ♦ నేకియుఁదెచ్చి సజీవుఁజేయు ని
న్నెక్కడి మృత్యుదేవత వ ♦ రించెను లక్ష్మణ! ధీవిచక్షణా!.

సుషే—అక్కడ నఖండజవసత్త్వులగు గంధర్వులహర్నిశంబుఁ గావలియుండెదరు. కావునవని తెచ్చుట యేరికైననసాధ్యంబు. అదియెఱింగియే నేనంజనీతనయునంపితిని. ఆతఁడుమగిడి వచ్చుచుండవచ్చును.

(అప్పుడు సూర్యోదయ కాంతివంటికాంతి ప్రసరించుచున్నది)

రామ—(క్రోధముతో) హా! ఏమియీకావరము? విభీషణా! చూడు. చూడు. తూర్పుదిక్కు—

మ. అరితో పెంత్రిపుటించి యఃస్థియము సే ♦ యఁగఁబూని వాకిట్లు ల
ద్దిర! యాస్థత్యమున ట్టినేకుఁ డుదయా ♦ ద్రిందోచె నున్మత్తుఁడై
ఖగదైత్యాధమునిం గురంగదనుజున్ ♦ ఖండించిదీపించె నే
వరదివ్యాస్త్రము? తద్భుచింజవిగొనన్ ♦ భానుండు సూహించెనో?.

హా! దురాత్మ! శత్రుజనపక్షపాతీ!

చ. ఉరుతరమూర్ఛమున్గిన స ♦ హోదరుఁడీతఁడు తేరకుండ నౌ
త్తరమునకేగినట్టి మరు ♦ దాత్మజుఁడోషధిదేకమున్న, భా
స్కర! కులకర్తవయ్యును న ♦ ఖర్వమదాంధత ద్రాగ్దిశాకృశో
దరిని నలంకరించెద వ ♦ ధర్మము నాకభవద్విదార్థమే?

క్షణమాత్రముతాళుము. జగంబుసూర్యరహితంబుగాఁగలదు. (చాపమెక్కుపెట్టఁబోవుచున్నాఁడు) (తెరలో) ఓహో! అకార్యమునుజేయకు. చేయకు. వద్దు. వద్దు ఆగు—

తే. గీ. ద్రోణగిరియుత్తుఁ డౌ మరు • త్సుతునిచేహ
శాంతిగాని ప్రభాకర • కాంతిగాదు
చాపమెక్కిడ నేల? ప్రశాంతినొందు
రామ ! సద్గుణధామ ! సం • గ్రామభీమ !

విభీ—దేవా! మీరు ధన్యులరు, సౌమిత్రి పునర్జీవితుఁ డయ్యెడిని. (సుషేణునితో) ఓయి సుషేణా! ఓషధుల నెఱుంగక కాబోలును, ఆయనిలాత్మజుండు పర్వతమునే వాలమునఁ జుట్టి పెల్లగించుకొని వచ్చుచున్నాఁడు. త్వరగా నీవుపోయి యోషధులఁ బెదకి తెమ్ము.

సుషే—మేలు మహాబలపరాక్రమశాలీ! మేలు. నీపరాక్రమము గొనియాడ నెవ్వరి శక్యము?

(పోయి యోషధీసహితముగ హనుమంతునితోఁ బ్రవేశించుచున్నాఁడు)

విభీ—వేగముగా నీ లక్ష్మణుని బ్రతికింపుము కపీంద్రా!

సుషే—(ఓషధుల లక్ష్మణుని ముక్కున నునిచి) కుమారా! తడవు నిద్రింప నేటికి లెమ్ము.

లక్ష్మ—(దిగ్గునలేచి) ఓరిపాపీ! రావణ!

పంచచామరము. దురంబునన్ నిశాటదుష్ట • దోర్బలంబడంచి నేఁ
గరంబు శస్త్రియున్న బల్మి • గండనంచు నన్నిటుల్
పరాక్రమించి మూర్ఛఁ బుచ్చ • పౌరుషంబుగాదురా
స్థిరంబుగా రణంబునందు • దేవవైరి ! నిల్వరా.

రామ—(లక్ష్మణహనుమంతుల నిరువుర నిరుగరంబులఁ గౌఁగలించుకొని సంతోషముతో దమ్మునితో)

ఉ. తమ్ముఁడ ! తీవ్రశోకపరి • తప్తములైన మదీయకోమలాం
గమ్ముల తాపమారఁగను • గౌఁగిటఁ జేర్పఁగ నిమ్ము ముందుగా;
పిమ్మట వాదురాత్ము నెటు • పీలగునో పరిమార్ప, దానికై
నెమ్మదిఁ జింత సేయుదము • నీరజబాంధవవంశభూషణా !

(హనుమంతునితో)

మ. కులకాంతామణిజాడఁ గానకయె సం • క్షోభంబుతో నుండఁగా
జలధిం దాటుచుఁ గాంచి వచ్చితి వటుల్ • చంద్రాననం జానకిన్;
గలనం గూలిన యట్టి ప్రాణసముఁడౌ • నా తమ్మునిం బ్రోవఁగాఁ
గను వేగం గొనివచ్చితో పసరుల మే • ల్గాదె మరున్నందనా !.

(మహాసంతోషముతో) తమ్ముఁడా! లక్ష్మణా! ఓయీ! సౌమ్యహనుమంతా! ఇప్పుడుకదా లోకమునధన్యాత్ముండనైతిని. ఇఁక నాకుసంశయ మెందుకు?

తే. గీ. ఇదిగో! వజ్రదృఢంబునా • యురుగరంబు
అందువిలసిల్లుచుండెడి న • ట్లగుటనిపుడు
రావణాసురమస్తక • గ్రావశృంగ
ములను ఖండించి వ్రాల్చెదఁ • బుడమిమీద.

(తెఱలోఁ గలకలానంతరము)

ఓరినరాధమా! రామా! సురాసురయక్షగంధర్వ కింపురుషప్రభృతులకైన నజేయుండగు రావణుండా? నీచేజచ్చునది. ఓరీక్షత్రియాధమా! సమస్తదిక్పాలకులు నాకువశ్యులైపడియుండ మనుష్యమాత్రుఁడవు నీవెంతరా? నిముసముక్రిందట నీయనుజునిగతియేమయ్యెనురా? అతఁడు నావ్రేటునకుఁ దప్పిజీవించుటచే గర్వించియిట్లుపలుకుచున్నావు. కాని యతఁడుచచ్చిన నీవు నతనిననుసరింతువుకదా? ఇప్పుడైననేమి? ఇదిగో! జగద్రావణుండగు రావణుండు మిమ్ములనొక్కమాఱుగా మ్రింగివేసి సంతుష్టాంతరంగుండగుటకై వచ్చుచున్నవాఁడు. పారిపోక యుద్ధరంగమున నిలిచియుండుము.

విభీ—స్వామీ! రావణుఁడు క్రోధోద్రేకంబునఁ గన్నుగానక మనబలంబుల విధ్వస్తంబుచేయుచు మిమ్మెదుర్ప వచ్చుచున్నాఁడు కాబట్టి దేవరవారప్రమత్తులై యుందురుగాక.

సుషే—(హనుమంతునితో) ఓయి! నీవుద్రోణపర్వతమును ఔరికి తెచ్చితివి. అదియిచ్చటనుండిన హానికలుగును వేగముగా దీసికొనిపోయి దాని నిజస్థానంబుననుంచి మఱలిరమ్ము.

హను—అలాగుచేసెదను. (నిష్క్రమించుచున్నాఁడు.)

రామ—ఓయివిభీషణా! మీయన్నయెంతమూర్ఖుఁడో చూచుచుంటివా?

తే. గీ. పుత్రులను మిత్రులను బాంధ • వులను భృత్య
జనులనాహుతిచేసినా • సాయకాగ్ని
కకట! తానును నాహుతి • యగుటకొరకు
వచ్చెడినిమూర్ఖమౌశల • భంబుబగిది.

అతనికి నాచేతఁజావు తప్పదు సుమా.

విభీ—త్రిలోకకంటకుండగు నాతఁడు చచ్చుటకే శ్రేయముసుండీ.

రావ—(ప్రవేశించి) పొట్టేలు కులపర్వతంబును ఢీకొనసెంచినట్లు మూర్ఖచిత్తుండవై నీవోటినరపురుగులను నలిపివేయు నీదశకంఠుని సెనుర్చ దలంచుచుంటివిరా? నాకు మారుడగు మేఘనాథుడు విక్రమించి ప్రయోగించిన నాగాస్త్రములచే బద్ధుండవై నప్పుడు కన్నులుపైకెత్తి చూచుచుంటివికాని దానికి ప్రతిక్రియ యేమి సేయగలిగితివిరా? ఇప్పుడు కూడనైతివేని నాబాణమునుండి తప్పించుకొనుము.

రామ—(విల్లుదీసికొనిలేచి యాగ్రహముతో)

ఉ. రక్కస ! రార, వేగము; దు ♦ రాత్మ ! భయంబొక యింతలేక ము
త్రొక్కి సమస్తలోకము ల ♦ హీనబలంబున బాధచేసితిం
కెక్కడికేగవచ్చురా? స ♦ హించునె రాముడు దుష్కృతంబులన్
జెక్కెద ఘోరరాత్రిచర ! ♦ సింగముచే హరిణంబు కైవడిన్.

కుటిలయు ఘోరమూర్ఖహృదయ ! మనుజభోజనా ! రావణా !

చ. బలిమినిమత్తకాశినుల ♦ బట్టి చెఱల్గొనుచుండివేల్పులన్
దలపడిపోరులం గెలిచి ♦ దగ్ధమొనర్చుచు వేదశాస్త్రముల్
చులుకనచేసివిప్రులను ♦ జూలులబిడ్డలబట్టిచంపుచున్
జలమునగన్నుగానక ని ♦ శాట ! కలంచితి వెల్లలోకముల్.

అట్టి యధర్మమార్గానువర్తివి జగద్రోహివైనట్టి నిన్ను వధించుట మాకావశ్యకము; కాబట్టి—

ఉ. వచ్చెదొ? సంగరావని క ♦ పారభయంబున నంబురాశిలో
జొచ్చిరసాతలంబునకు ♦ జోరునిరీతిగ బాజిపోయెదో?
ఎచ్చటికైన బొమ్ము దను ♦ జేశ్వర ! త్రుంపకమాననిన్ను, నే
వచ్చితినందుకోసరమె ♦ పద్మభవాదులు నన్ను వేడినన్.

రావ—(కోపముతో) రాజకులాధమా ! "అసంతుష్టా ద్విజానష్టా, సంతుష్టా ఇవపార్థివాః" అనునార్యవచనము సర్వజనసమాదరణీయముగదా. అట్టిచో బరరాష్ట్రాధిపతులనుకడంచి వారిరాజ్యంబు లాక్రమించుకొని విజృంభించుట యధర్మమార్గంబంటివి. తప్పులెన్నువారు తమతప్పులెరుగరను నీతివచనము సత్యముకదా. నీవధర్మమార్గ ప్రవర్తకుండవగుటంజేసి నీతమ్ముండైన భరతుండు నిన్నురాజ్యంబునుండి వెడలనడుచ వనంబులకువచ్చి కాయగసరులేరికొనితినుచు నుదరపోషణంబు గావించుకొనుచు ధర్మాత్ముండను, భగవంతుండనని పేరుపెట్టుకొని పిరుజనుల బాధించుచుంటివి కీవమానవుండవు. నీవా నాకునీతిచెప్పునది?..

రామ—మూర్ఖుడా! నాయందొక యధర్మము నిరూపించి భరతుఁడు నన్నరణ్యములకంపెనని యెన్నఁడును దలంపకుము. ఏమనిన—

ఉ. ధరణీతలంబునంగల య • ధర్ములఁజంపుమటంచుఁ బంపె నా
భరతుఁడు నన్ను; నేఁడిదె పం • బుగవచ్చి దురాత్ములౌ నిశా
చరులను దక్కువారలను • జంపితిఁ గోట్లకొలఁది; నిన్ను నా
కరణిని దుంచివైచెద జ • గంబులకున్ హృదయప్రియంబుగాన్

పలుపలుకులేల? ఓరిదోషాచరా!

క. ఖరదూషణాది రాత్రిం, చర నివహంబును వధించు • చందమున భయం
కర సంగ్రామంబున నిన్, బరిమార్చెద నిముసమున సు • పర్వద్వేషీ!

రావ—ఔరా! నీపరాక్రమము నీవె మెచ్చుకొనవలయును. స్త్రీహత్యయని గణింపక యరణ్యమధ్యంబునఁ దాటకిం జంపి తపసిజన్నంబు గాచెదనని విల్లుపూని హీనబలుండగు సుబాహుని వధించి యటనుండి కదలి మిథిలాపురంబునకరిగి యటనున్న పాతశివధనువును భగ్నముచేసి యయోధ్యకువచ్చి నీ దపరితతనుండవగుట నీవు రాజ్యార్హుండవు కావని నీతండ్రి యడవులకుం ద్రోయ వచ్చి యబలయగు నా చెల్లెలి ముక్కుచెవులు గోసి యేకాకివని సంశయించి ఖరదూషణాదులు నిన్ను వధింప మనస్కరించకున్న తత్ఁ బ్రమత్తులరగువారిం బొరిగొని యఖండబాహుబల సంపన్నుండవని పేరుపెట్టుకొని యుఁ గులకాంతను నాచేఁగోలుపోయి నన్నుఁ జయింపశక్తిలేక నాచేఁ జచ్చుటయే మేలని యంతరంగమున నూహించి నన్ను మన్నిగొనెదనను మిషచేవచ్చిన మానవాధముండవు నీపరాక్రమమెవరెఱుంగరురా? ఆ! ఏమి? హరిహరపద్మగర్భులకైన న జేయుండనగు నన్ను నీవును నీకోఁతులును వధింతురట.

రామ—రాక్షసకులపాంసనా!

చ. వినుఁ దనలోకఁ జుట్టి మును • వీరఘులేడిట నుంచెఁ గోతియే,
మునుపననేల? రాత్రిచర! • మొన్ననె వారిధి దాటి పెక్కువేల్
దనుజులఁ జంపి నీపురము • దగ్ధమొనర్చెను గాదె కోతియే,
నినువధియింప వానరులె • చేస్తురురా పిశితాశనాధమా!

అయినను—

తే. గీ. కమలభవదత్త వరబల • గర్వమునను
నన్ను గానక నీవు లో • కములకెగ్గు
చేయుటీక్షించి నిన్ను • శాసింపుకొఱకు
వచ్చితిని గాన నినుఁ జంప • వలయు నేను.

మఱియు నొక్కటి చెప్పెద నో రనిశాచరా ! నీవు చతురాననువలనఁ బొందినవరంబులు సురాసురాదులచేఁ జావకుండుటకుఁగాని నరవానరులచేఁ జావకుండుటకుఁగాదు. అది యెఱింగియే నేను బద్మబాంధవాన్వయ సంజాతుండగు దశరథధరాకళత్రునకు సుతుండనై జన్మించితి. సకలసురనికరంబును వానరులై జన్మించిరి. ఈవృత్తాంతంబు తొల్లి నీకు నారదుండెఱింగించినను నీవు మదోన్మత్తుండవై యది గ్రహింపలేక నాకీ మహాపకారమొనర్చితివి. ఇప్పుడైన బుద్ధి తెచ్చుకొనక నన్ను మాఱుకొనఁ దలంచి దుర్భాషలాడుచుంటివి యింకనుపేక్షచేయుట కార్యంబుకాదు.

తే. గీ. పార్వతీనేతయైనలేక • పద్మభవుఁడో
యెవ్వఁడైనను నిన్నుర ♦ క్షింపఁగాక
వారినెల్లఁ గనొర్చునే • వదరకిఁక
మేనుమున్నాడెడనుజాండు ♦ మీరఁదిప్పు.

(అప్పుడు తెల్లోఁ గలకలాంతరము రామునిపైఁ బుష్పవృష్టి గురియుచున్నది.)

రావ—(ధిక్కరముగా) ఆ ! ఈపరితాపవాక్యములతో నేమిప్రయోజనము ? నీవు నిక్కముగ దశరథుని కుమారుండవైతివేని నాయెదుట నిల్చిపోరాడుము. కానిచో గొలంగిపొమ్ము.

రామ—పంచచామరము. మునీంద్రసత్ప్రసాదలబ్ధ • పూర్వదేవతావరా
ధనీ శిరోభిలుంఠన ప్రి • దీప్యమానదివ్యశ
క్తియుత శస్త్రధారలన్ దు • రాత్మకా ! భవన్నిరో
ధనంబొనర్ప గాఁగదా ము • దంబునొందు లోకముల్.

(ఆకాశమందు) సత్వరముగా రావణహతకుఁడు చావవలెను. చావవలెను. రఘువా వేగిరపడుము. వేగిరపడుము.

తే. గీ. ఇదియె సంహరింపవేళసీ ♦ తేశ ! బాల
మేల మేలగుశీలభూ • తాళిసేల
దానవానీకకాంతార • దావదహన
మైనబ్రహ్మాస్త్రమదిప్రయో ♦ గార్హమిపుడు.

రావ—ఏమిది? దేవతలుకూడ నీకని పక్షమువహించినారే. కానీ ఈనరపురుగును ముందువధించి పిమ్మట వారిమదమడంచెదను.

(రామునిమీఁదికిఁ బోవుచున్నాఁడు)

రామ—(మహాక్రోధముతో) ఓరిజగద్ద్రోహీ! పరదారాపహరణ! రావణపాతక!
నీయెడ నింక నుపేక్ష సేయఁగూడదు.

కవిరాజవిరాజితము. మదమునగాసిలఁజేసితివోరి! స • మస్తజగంబులు నంగుననే
యిదివరకే నిను జంపదలంచితి; • నీకప్రియనాప్రియురాలినె నె
మ్మదిభయమించుకలేక హరించితి • మాప్రియసోదరుఁగూల్చితివ
య్యదియెనెపంబుగ నీతలలన్నను • మాకునెయిప్పుడుమంచిదిరా.

(రావణునిఁదెఱలోనికీడ్చుకొనిపోవుచున్నాఁడు)

లక్ష్మ—సుగ్రీవప్రముఖులారా! మనము హతశేషబలంబులనురుమాడుదమురండి.

(అందఱునిష్క్రమించుచున్నారు)

గద్య—ఇదిశ్రీమత్ కోపల్లి వంశదుగ్ధార్ణవపూర్ణిమాశర్వరీరమణ శేషగిరి
రాయపౌత్ర, విద్వద్గగనతపన శ్రీమచ్ఛన్నాప్రగడలక్ష్మీనర్సయగురుక
రుణామృతధారాలబ్ధ కవితాసంపన్న, పరాశరసగోత్రపవిత్రస
చ్చరిత్రరాధాంబాగర్భసంజాత, ఆనందరాయా
గ్రతనూజ, వేంకటరమణ రాయప్రణీతంబైన

శ్రీరామవిజయము, పంచమాంకము.

శ్రీరస్తు.

శ్రీరామవిజయము.

షష్ఠాంకము.

ప్రదేశము:—యుద్ధభూమిసామీప్యము.

[రామ, లక్ష్మణ, సుగ్రీవ, విభీషణ, హనుమత్సుషేణాంగదప్రముఖులు ప్రవేశము.]

రామ—చ. దనుజునిబారిఁబడ్డ వని • తామణి పొందుగులభించెఁగ్రమ్మఱం
గను; భువనంబులెల్లను సు • ఖంబుగ నుండఁగఁజేసితిం దురా
త్ముని దశకంఠుఁ దక్కఁగల • పూర్వసుపర్వులఁదుంచి; కైకసీ
తనయువిభీషణున్సకల • దానవరాజ్యరమాధినాథుఁగా
నొనరిచినాఁడ నన్నియును • నొక్కట తక్కువగాఁగఁజేసిరే.

[తెరలోదుందుభులు మ్రోఁతయును పుష్పవర్షమును]

రామ—(ఆశ్చర్యముగా) ఇదేమైయుండును.

హను—ఇదిదేవతలు పరమ సంతోషమున—

(తెరలో)

చ. మనుకులదుగ్ధవారిధి హి • మాకరుఁడై యతిఘోరదైత్యభం
జనుఁడు జనార్దనుండు భువ • నంబులఁ బ్రోవఁగఁబుట్టి యీదశా
ననుఁ దెగటార్చ సంతసము • నన్దివిజోత్తము లీమహాత్మురే
మనములసంస్తుతించి కుసు • మప్రతతిం గురియించిరెంతయున్.

మఱియును—

తే. గీ. అంతరిక్షమునను • నెంతో సంతసమున
భోరుమని దేవదుందుభుల్ • మ్రోయుచున్న
వఖిలలోకములకును ద • శాస్యు మరణ
వర్తమానము బ్రకటించు • పగిదినొప్పు.

లక్ష్మ—అన్నయ్యా ! విద్యాధరసంఘములు గంధర్వులును మౌనులును భువనత్రయంబున దేవగణాది విజయోత్సవంబును ప్రకటించుచున్నారు.

రామ—ఈవిషయమై దేవతలుగాని మౌనులుగాని నన్ను శ్లాఘింపఁబనిలేదు. ఏమన—

మ. తనభాగ్యంబు బయల్పోకఁ డొకఁడై తీకొని పో ♦ దర్పించి యమ్మూర్ఖునిం
గని ఖండింపక మిన్నకుండునె యశః ♦ కాముండు ? మాధ్వీరసం
బును గొంపోయెడి బోయఁ జూచి పెనుగుం ♦ పుప్పాడి తేటుల్ పడిన్
వెనువెంటం జని వాని దేహమును వే ♦ పీడింపవే యుగ్రతన్.

ఒకవేళ దుష్టసంహారమునకై వాగ్దానమ్ముఁ గొనియుందు మందువన్నను. అదియు ననవసరమే.

తే. గీ. రాచకులమునఁబుట్టి రా ♦ జ్యంబునఁబడి
జనులరక్షింపనిదుష్టుల ♦ జంపకుండు
నతని నృపనామమేల సు ♦ ధాంశు రాజ
నామమేటికిఁ దమముఁ బో ♦ నాడఁడేని.

విభీ—దుర్జనుఁడు నిరపరాధులును యోగ్యులునగు సత్పురుషులను నిర్హేతుకముగాఁ దాను జేసినకీడును మాటిమాటికి నుగ్గడించుచు నది యేమో ఘనకార్యమును, ప్రాగల్భ్యమని సంతోషించుకొనుచుండును గాని పరలోకమందుఁ దనరాకకై నిరీక్షించు మహాత్తరమైన యమదండనను దలంచియైన నాకసును మఱువఁడు. సత్పురుషుఁడన్ననో? పరులకు మహోపకారమొనరించియును దానుజేసినదేమియు లేదనుకొని యొకవేళ ముఖస్తుతిపరాయణు లప్పటిమట్టునకు నిజముగా నతని ఘనకార్యము నుగ్గడించి శ్లాఘించిన నుబ్బకయు, కాపురుషులు చేసెడి దుర్భాషలకుఁ జలింపకయు; కేవలధర్మరక్షణశీలుండై ముక్తికాంతాకరపరిగ్రహణంబున కెదురుచూచుచుండును. అట్లనే మీరు లోకములకుఁ జేసిన మహోపకారమును మఱచుచున్నారు. కాని యుపకారమును బొందిన మే మెన్నటికిని మఱువఁజాలము. అగ్రజునిచే నవమానితుఁడనై మీప్రాపునొందిన నాకభయంబిచ్చి " లంకారాజ్యమునకు నీకుఁబట్టముగట్టెద నమ్ముము' అని యనుగ్రహించి యట్లనే లోకకంటకులగు రావణకుంభకర్ణాదుల మన్నుగొని దైత్యరాజ్యలక్ష్మి నావశముచేసి ప్రతిజ్ఞ నిర్వహించితిరి. ఇంతకంటె మహోపకారమెద్ది?

రామ—విభీషణా ! నీవుచేసిన మేలునకిది యొకప్రత్యుపకారముకాదు. మఱియు—

చ. అరయఁగ మేము మేలెఱుఁగము సు ♦ రారులచర్యలు శక్తియుక్తులున్
మర్మములు వారిఁజంపఁగను ♦ పాయములున్ మను పిందుకంతయున్
స్థిరమతి నన్నియుం దెలియఁ ♦ జెప్పితి గావున మేలుగల్గె నీ
కరుణ దశాస్యకంఠదళ ♦ నంబు దుర్నివ ప్రసిద్ధిఁ గాంచితిన్.

సీ. రాక్షసబలమును • రావణోద్యమమును నీవుమాకెఱిఁగించి • నావుమొదట
ఘోరాకృతినిబూని • కుంభకర్ణుఁడువచ్చు పట్లఁదెల్పితి వధో • పాయమట్లు
పాతాళహోమంబు • పలలాశియొనరింప నదిమాకుఁ జూపితి • నావిధమున
కలనదశాననుఁ • ఖండించు తెఱఁగెల్ల బోధించితివి మాకుఁ • బుణ్యచరిత !
నలువకైన నుతింపఁగ • నలవికాని
యట్టివి మహోపకారంబు • లాచరించి
నావు ; నేఁడు రాక్షస మహా • ర్ణవముదాఁట
యానపాత్రమవుకద మ • హాత్మ ! నీవు.

విభీ—ఇవి దేవరయంతటివాని భృత్యుఁడు చేయఁదగిన కార్యములే.

లక్ష్మ—అన్నయ్యా ! ఇంతకుముందు తమరు "ఒక్కటితక్కువగా నన్నియు నెరవేర్చితి, మి" అనిసెలవిచ్చియున్నారు. యింకను దీర్పవలసినదేమున్నది ?

రాము—ఇంకనుగొప్ప యవశిష్టమేయున్నది—

చ. నిరతము నాపయున్మనను విల్చి • పెర్గితి నానుజ ! నామతిమ్మదే
భరతుఁడు నావహెచ్చటలు • కల్కలమూల్లకలయించి నాన్నిట్లో
ధరణిని నామశాసనము • దప్పక యేలుచున్నవాఁడ వే
నరిగి సుఖంపఁజేయవలె • నాతని భూభరమెల్ల వహించుచున్.

ఇంకొకటివినుము.—మనము చిత్రకూటమున నివసించియున్నప్పుడు భరతుఁడువచ్చి "మఱి గుడ పురమునకువచ్చి రాజ్యలక్ష్మిని స్వీకొనుము" ని నన్ను బ్రతిమాలినప్పుడు నేను—

క. అనుజా ! పదునాల్గేడులు, వనవాసమొనర్చి పిదప • వచ్చెదఁ బురికిం
జనుమనిపంపితి నిప్పుడు, చనియుంగద పదియునాల్గు • సంవత్సరముల్.

కావునవేగముగా నయోధ్యకుఁబోయి నారాకకై నిరీక్షించుచున్న నాతమ్ముని సంతోష పెట్టవలయును. విభీషణా ! నీవుపోయి శీఘ్రముగా నాజనకరాజకుమారిక నిటకుఁ దీసికొనిరావలయును.

విభీ—చిత్తము. ఇప్పటికదా నాజన్మ సార్థకమైనది.

(నిష్క్రమించుచున్నాఁడు)

రామ—తమ్ముఁడా ! యీయుద్ధరంగ మెంత భీభత్సముగా నున్నదో చూడుము:—

ఉ. ఖండిత దుష్టదైత్య ఘన • కాయనికాయమృణాళ ముల్లసత్
కుండలదీప్త సద్వదన • తోయజము ల్వెలసిల్లుచుండ నో
ర్దండ నిశాటగాత్ర రుధి • రాంభ ఝరీ నిమగ్నమై
ఖండనభూమి యొప్పఁగదె • పంకజగాఁ గనుఁగొంటె ? లక్ష్మణా !

మఱియును—

సీ. రక్తప్రవాహసం • సిక్తమస్త కవితానములవికల్హార ♦ సమితిఁదాఁగ
ఖండితఘనబాహు • దండంబులం బుజషండములు ప్రి ♦ శస్త్రనిరప
న్నైఁదేలి కాదొడి • పట్టుభక్తింబులు గ్రాజిల్ల రాజను • రాళ్ళములుగ
గంధేభకుంభ ము • క్తాఫలసము దాయమది నవఫేనమ ♦ ట్లతిశయిల్లఁ
జాలఁ జెన్నొందు మాన • స సరసునట్లు
బొలికలను; చూడుతమ్ముఁడా! ♦ భూతగణము
తాళములఁబూని దింధిమి • ధ్వనులు పిలగ
నతఁడనము సల్పఁదొడగె నా ♦ నంద మొంది.

లక్ష్మ—అన్నయ్యా! యుద్ధకాలమునవొకమహాద్భుతము నానుఁగనుపించినది.

రామ—ఏమిది?

లక్ష్మ—తే. గీ. తమరుబ్రహ్మాస్త్రమునను నా ♦ దైత్యవరుని
శిరములను ద్రెళ్ళి సేయు వి ♦ చిత్రముగను
వానిఘనదేహ మందుండి • పైకిఁ వెడలి
దివికి నెగసెనుగా దివ్య • తేజమొకటి.

అప్పుడు నేను నిశ్చలమైనదృష్టిచే నాకాశమువంక రెప్పవాల్చక చూచితిని.

ఆంబి—

తే. గీ. శంఖచక్రాంచిత కరాంబు ♦ జముల వాని
రత్నఖచిత కిరీట దే • దీప్యమాన
మస్తకమువాని నొకని ర • మాకళత్రు
సదృశుఁ జూచి తద్దివ్య తే ♦ జంబు వాని
పదములకు మ్రొక్కి నిల్చె నే • వకునిపగిది.

ముని—(సంతోషముతో) మేలు. మేలు. మానవునోత్సవములకుఁ జందోత్సవమైనది

రామ—(ఆశ్చర్యముగా దిక్కులు చూచితనలో)

చ. కమలహితుండు మి ♦ న్నునబ్రకాశమునొందఁగ జంద్రికావితా
నము నలుదిక్కులం బఱగునట్లు • కదంబము నాకు నేలకో?

(చింతించి) హా! తెలిసినది.

రమణివిదేహరాజసుత • రత్నము నాప్రియురాలి యైన యా ర
దమెయును; చంద్రబింబవద ♦ నప్రియభీవవదండి ప్రకాశించె.

కొండొకకారణమున నీమెయెడ నిష్కారణ విరోధముగాఁ బ్రవర్తింపవలయును.

(ప్రకాశముగా) ఏమివిభీషణుఁడింత యాలస్యముచేయుచున్నాఁడు?

లక్ష్మ—మీరుచూచుచుండ లేరు కాబోలును? అవ్వై పునఁజానుఁడి—

తే. గీ. మౌక్తికశిబికపై నెక్కి • మంజువాణి
జనకతనయ సర్వభువన • జననిసీత
వచ్చుచుండెను నీ సౌ • భాగ్యలక్ష్మి
అబ్జగర్భమునను రాజ • హంసవోలె.

(తనలో) ఆహా! పత్నీవియోగదుఃఖ మింతయని చెప్పనలవికాదుగద.

చ. మనమున నన్యచింతనలు • మానును, తోచవు రాచకార్యముల్
కనుఁగవ నిద్రరాదు, రుచు • లంబొనరింపఁగఁజాల వెవ్వియున్,
ఘనతరగ్రీష్మతాపమునఁ • గ్రాఁగును నింక! జలాశయంబురీ
తినికృశియించు దేహమతి • దీర్ఘవియోగవిచారవహ్నిచేన్.

ఇక భర్తృవియోగదుఃఖితలైన యువిదల దుఃఖమును వేఱుగఁ జెప్పనక్కఱలేదు—

తే. గీ. చక్రవాకంబు రాముఁడు, • చక్రవాకి
జనకతనయ, రావణుఁడు ని • శాచరుండు
గావునవియోగ మాగతిఁ • గలుఁగఁజేసె
నిప్పుడతఁడస్తమించిన • హేతువునను
మరలసంయోగములభించె • నిరువురకును.

(అప్పుడు ముందు చెప్పిన ప్రకారము సీతయు విభీషణుఁడును బ్రి.)

సీత—(సత్వరముగా రామునిసమీపించి) దశకంఠవిషోరగమువాతనుండి నన్నురక్షించి
న జగద్వల్లభుండగు రామనోవల్లభునకు సర్వదా నమస్కరించుచున్నాను.
(అనిపాదముల ముట్టబోవుచున్నది.)

రామ—(ఆగ్రహముతో) తొలఁగిపొమ్ము. నీవునాపాదములంటుట కర్హురాలవుకావు
ఇటువినుము.

క. లోకంబెఱుఁగను నినువా, రాకాసిహరింపనతని • రాజ్యములో నీ
వేకాకివై వసించితివో, కామిని యందువలన • నొల్లనునిన్నున్.

కావున—

చ. ఇతఁడువిభీషణుండు దను • జేశ్వరుఁడితఁడు వాయునందనుం
డతఁడు సురాధినాథసుతుఁ • డాతఁడు వాలికనుంగుపుత్రకుం

దితిజుఁడు సుషేణుఁడు త్రిజట • లిందఱు ముఖ్యులు వీరిలోనప
మ్మతినొకనివ్వరింపుమిక • మానిని ! యాతండె నీకు భర్త యౌ.

(తెరలో) పాపము శమించుఁగాక - నిక్కముగా సీత సాధ్వీశిరోమణి.

ఆ. వె. రాజవదన యీమె • రామా వనీనాథ !
నీకుఁ గూర్చ దిరయె • నిక్కముగను
దోషమొకటి లేదు • తొయ్యలి విడనాడఁ
దన్యఁజేకొనంగఁ • దగును నీకు.

సీత—(సంభ్రమచిత్తయై కన్నీరునించుచు) భగవతి ఆకాశవాణి నాచరిత్రము లెస్సగా నెఱుంగును. నాయెడ విశ్వాసము లేకపోయిన నామె సత్యవాక్యముల నైన విశ్వసింతురుగాక—

రామ—నేను నమ్మఁజాలను.

సీత—దయామయులని పేరుపొందియు నాదుర్భాగ్యతచే నిర్దయులైన మీకుఁ గ్రమ్మఱ నొకటి విన్నవింపఁగోరుచున్నాను. పరిణయమైనదాదిగా నానడవడిని గన్నులారఁ జూచుచుండిన మీరే నాయందు దోషారోపణచేసి యవమానించుచున్నచో నింక లోకులూరకుండరు. ఒకని నోరు మూయవచ్చునుగాని లోకముల నోరుమూయుఁదరము కాదు. మీపాదములె సాక్షిగా నేను నిరపరాధిని నని మమ్మాఱును బలికెదను. ఇంతి కను నమ్మరేని నీయపవాదను నేను భరింపలేను. కావున నగ్నిముఖంబున నీశరీరంబు విడిచి నిష్కల్మషనయ్యెదను. అందుకాజ్ఞ నొసంగవలయును.

రామ—సీ. భూసుత ! వినుమీవు • పుణ్యచరిత్రవెకావచ్చు నందఱుఁ • గనుచునుండ
నినునటు కొనిపోయి • తనపట్టణంబున నుంచుకొనియెను రా • త్రించరుండు
పొలఁతి ! నీయందలి • మోహంబునను నిన్ను, మరలఁ గైకొంటినా • మందబుద్ధి
బరుఁడు దొంగిలినట్టి • భార్యను గ్రమ్మఱఁ గైకొనె రాముఁడు • కలుషహృదయు
డనుచు భూజనులెల్లన • న్నపయశంబు
పాలు సేతురు లోలవి • శాలనయన !
ధర్మమార్గముఁ దప్పుట • దగదుమాకు
నెంత వేడిన నిన్నేల • నింతి నిజము.

సీత—తప్పక నన్నవమానసాగరమున ముంప మీరు నిశ్చయించికొంటిరేని నాకు మరణమే శ్రేయము. కావున జగత్పావనుండగు వైశ్వానరుని శరణుచొచ్చెద నన్నుజ్ఞ యొసంగుఁడు.

రామ—అలాగునఁ జేయుట నాకుసమ్మతము (హనుమంతునితో) ఓయీ! నీవుపోయి చితిని బేర్పించి యగ్ని బ్రజ్వలింపఁజేయుము.

హను—స్వామీ! లంకయందీమె ధర్మమార్గానువర్తనమంతయు విన్నవించుకొని యున్నాను. నిస్సందేహముగ నీమెవలన నేదోషమును లేదని మరల నొకమాటు మనవి చేసికొనుచున్నాను.

రామ—ఉత్తమకులంబగు సూర్యకుల సంభవు లధర్మమార్గమునకు లోఁబడరు.

లక్ష్మ—అన్నయ్యా! ఇటువినుండి.

చ. పుడమిజనించి యాజనక • భూపతి పెంపఁగ ధర్మమార్గమున్
విడువకవృద్ధినొంది రఘు • వీరుఁడ నీ నిన్నుఁ బేర్మి భర్తగాఁ
బడసి మునీశ్వరుల్సతులుఁ • బల్క నధర్మచరిత్రి యంచునే
పలుకఁగఁ గీర్తిఁ జెందినశుభవ్రత • నిందకుఁ బాత్రిరాలొకో?.

క. పాణిగ్రహణము మొదలీ యేణాక్షిచరిత్రి మెలఁగు • దేనవి సద్గీ
ర్వాణవినుతమీసతి శర్వాణివలెన్ శుభచరిత్రి • వలదిటుచేయన్.

ఉ. ఈతగవేల? నీకుఁదగ • దీశ్వర! నీవెఱుఁగుందు దీసరో
జాతదళాక్షి సచ్చరిత; • సంశయమేల జనించెఁ గ్రమ్మఱన్
ఘాతలువల్కి యిట్టుకల • కాలమునిందకుఁ బాలుసేయుదే?
ఈతరుణీమణిన్వలప • దీక్రియ; చేకొనుసాధ్వినింగృపన్

తే. గీ. పరమసాధ్వీశిరోమణి • పైనినింద
మోపివిడనాడఁ జాతురే? • పాలఁదినిట్లు
వజ్రమును నేలబొగ్గని • పాఱవేయ
మూర్ఖుఁడెంతైనఁగలఁడె? • యీముజ్జగముల.

రామ—(కోపముతో) మీరందఱును నాకువేఱుగ నీతివాక్యముల నుపదేశింపనక్కఱ లేదు. మీధర్మోపదేశమింతటితోఁ జాలును. (హనుమంతునితో) ఏమోయీ? ఆలస్య ముచేయుచున్నావు మాయాజ్ఞనిర్వర్తించుట యనుచితమని యోచించుచున్నావు కాఁబోలును. నీకుసందేహముగానున్నయెడలఁ దొలఁగిపొమ్ము అపని నేనే నెరవేర్చెదను.

(లేవఁబోవుచున్నాఁడు)

హను—(చెవులుమూసికొని) హరిహరీ! స్వామియాజ్ఞయెట్టిదైనను శిరసావహించెదను.

(నిష్క్రమించుచున్నాఁడు)

సీత—(మండుచున్న యగ్నిని జూచి తనలో) ఓహో! నావంటిదీనురాండ్రకు శరణ్యుండైన భగవానుండు పావకుండిప్పుడెంత సంతోషముగా బ్రజ్వరిలించుచున్నాండు. ఈతనిమహిమం గుబొచ్చి పవిత్రనయ్యెదను. (ప్రకాశముగా) ప్రాణేశ్వరా! మీయాజ్ఞాప్రకారముగా నాదేహము వీతిహోత్రున కర్పణచేయుచున్నాను. అగ్నిగర్భమును జొరకమునుపే మీతోడమరల నేను నిర్దోషిని, నిర్దోషిని, నిర్దోషిని, అనిముమ్మారును నిర్భయముగా మనవిచేసికొనుచున్నాను. మఱంది! లక్ష్మణా! నానడవడి నీవెఱుంగుదువుకదా? అయినను భర్తగారు నిర్దయాత్ములై యెవ్వరిమాటలను చెవినిడక "తాంబట్టినకుందేటికి మూడేకాళ్ళు" అనునట్లు చలపట్టియున్నారు. కావున నాయన యనుగ్రహముచూపుట స్వప్నసదృశము. అందువలన మిమ్మందఱను విడిచి నేనిప్పుడు పరలోకమునకేగుచున్నాను. వసిష్ఠాదిమునులకును, కౌసల్యాది మాతృగణంబునకు వందనమాచరించితినని విన్నవింపుము. (అగ్నిసమీపించి భక్తిపూర్వకముగా) మహాత్మా! అగ్నిభట్టారకా! నిర్హేతుకముగ భర్తచేత విడువంబడి యవమానింపంబడిన నిర్భాగ్యురాలను నన్ను నీశిఖాసమూహముచే నాదరింపుము. ఇంకొకటి- నేను నిశ్చయముగా ననింద్యచరిత్రనై నాభర్తపదములకుం దప్పనిదాననైతినేని నీవు శీతలభావమునువహించి నాకిందుకంతైన సంతాపము కలుగకుండం జేయుము. అణుమాత్రమయినం గళంకమున్నయెడల నిరాటంకముగ నన్ను భస్మముసేయుము.

(అనిఅగ్నిలోం జొరంబడుచున్నది)

రామ—(తొట్రుపాటుతో లేచి తనలో) ఓహో! ప్రమాదము సంభవించినది—

తే. గీ. భయదపావక శిఖలలోం • బడుటకేమె
యించుకయుం జంకకే సాహ • సించెనహహ!
రట్టుకోర్వక యేను ని • రాకరింప
నిదియెనిజమని ముగ్ధ యూ • హింపంబోలు.

ఇప్పుడు నేనేమిచేయుదును?

చ. అలబలశత్రువైరివేడి ప్రళ • యాంబుదవృష్టి నివహిన్నార్పనా?
(లేక) సలలిత వారుణాస్త్రములం • బెకక్రిడగింతునా? కిలికిలలర్
(ఆలోచించి)
కడచెను గార్యమేల యివి? • కామిని నీఱుగుదుతనునింటకున్
(చేపట్టి)కనువడి నేనుగూడం బ్రియ • కాంతవలెన్నొరనా స్పృహానువిన్.
(తెలిసి) అహో! ఆశ్చర్యమాశ్చర్యము.

దశ—వత్సా ! దీర్ఘాయుష్మంతుఁడవగుము.

లక్ష్మ—నాయనగారికి నమస్కరించుచున్నాను.

దశ—చిరాయురస్తు.

సీత—(నమస్కరించుచున్నది)

దశ—కల్యాణీ ! శుభచరిత్రులగు పుత్రులఁబడయుము. (రామునితో) పుత్రికా ! ఇటురమ్మ (అనిచేరఁదీసి) నాయనా ! ఈమెచరిత్రము పవిత్రమైనదని లెస్సగా నెఱింగియు నిట్టి యవివేకమైన కార్యము నొనరించుట నీవంటిబుద్ధిమంతులకు లక్షణముకాదు.

రామ—నాయనగారీయంశమున నన్ను క్షమింపవలయును. ఏమన—

చ. అసురునివీట నొంటరిగ • నన్నిదినంబులునిల్చియున్నయీ
కిసలయపాణిఁగూడి పురి • కంజనఁ బౌరులు నింద సేయఁగా
దోసగుపాపసంగునంచు జేఁగి • తొయ్యలి యాక్రియవహ్నిఁ జేర వా
యుసఖుఁడెయీమె పావనగు • నోన్నతిఁజాటెనునంచు నెంచితిన్.

అంతియకాని యీమెయందొక్క దోషమున్నదికాదు. ఇందుకై జానకికూడ నన్నుమన్నించునని యూహించెదను.

సీత—ఆర్య ! ఈసేవకురాలి హృదయము మీస్వాధీనమే.

బ్రహ్మ—రామభద్రా !

తే. గీ. వినుము రఘువంశవర్య ! నీ • వనుమహింపఁ
దమరు లెవ్వానికీర్తికి • నాత్మవెలుఁగు
మట్టిజగకొట్టెఁబరిమార్చి • యఖిలజంతు
జాలమునకు నొనర్చితి • చాల మేలు.

ఇంక నీవయోధ్యకేగి రాజ్యభారమును వహింపవలయును.

రామ—ఇది నాకుఁబరమసంతోషము.

ఇంద్ర—దేవరవారికి నేను జేయవలసిన యుపకారలేశ మేమైనఁగలదేని యాజ్ఞాపింపవలయును.

రామ—తే. గీ. నానిమిత్తమువలన వా • నరులు పల్వు
రసువులఁద్యజించిరాయ సు • రాధినాథ !
వారలకమృతవృష్టిచేఁ • బ్రాణమిచ్చి
నాకుఁగావింపుమయ్యా మ • హాప్రియంబు.

శ్రీ ర స్తు.

శ్రీరామవిజయము.

సప్తమాంకము.

పరివేశము:—అయోధ్యాపురము.

[భద్రికుండను కంచుకి ప్రవేశము]

భద్ర—(తనలో) మాస్వామియైన భరతుఁడుగారు నన్నుఁబిలిచి "భద్రికా! అన్నయ్యగారు సీతాలక్ష్మణసమేతులై సుగ్రీవాంగద ప్రముఖ వానరసాధ్యక్షులును విభీషణ ప్రభృతులును గొలిచిరాఁ బుష్పకారూఢులై వచ్చుచు నిన్నటిరాత్రి భారద్వాజాశ్రమమున విశ్రమించి నేఁటిమధ్యాహ్నమున కిటకు రాఁగలరని వాయుపుత్రుఁడు శుభవార్త నాకుఁ బ్రసాదించినాఁడు. కావున నీవిప్పుడేపోయి సేవకులకందఱికి శీఘ్రముగా నీపట్టణము నలంకరించు నట్లాజ్ఞాపింపవలయును. మఱియును, ఈపదునాల్గు సంవత్సరములును దినమొకయుగముగాఁ గడపుచు శివనిరాకకై యీరాజ్యలక్ష్మి నిరీక్షించుచున్నదో యట్టిరామచంద్రుని కీదినమే శుభదినమగుట నేఁడేపట్టాభిషేక మహోత్సవము జరుపవలయునని కులగురువులగు వసిష్ఠులవారానతిచ్చియున్నారు. గనుక దానికిఁగూడ ప్రయత్నము చేయవలయును. ఈసమయమునఁ బరిజనులందఱును దమతమపనులయందు దమకైపుణ్యమునుజూపి యన్నగారియెడలఁగలుగు భక్తివిశ్వాసముల నెల్లడిచేయవలయును. ఆయనతోడ వచ్చినవారలకు విడిదుల నలంకరించి యుంచవలయును. పురమునందష్ట శోభనంబులు నిర్వర్తింపవలయును. ఇవియన్నియు నెరవేర్చి పౌరులాబాల గోపాలముగా బయలుదేరి యన్నగారికెదురుగాఁ బోవలయును. నేనును క్షణకాలములోనే కదలిపోవనున్నవాఁడను. నీవుముందుగా నెళ్ళి యీపనులన్నియుఁ జక్కఁబెట్టవలయును" అని యాజ్ఞాపించియున్నారు. కాఁబట్టియిప్పుడు స్వామియాజ్ఞ పౌరులకందఱికిని బ్రకటింపవలయును. (ప్రకాశముగా.

జోహో! కౌసలేయాగమన సువార్తాకర్ణన కుతూహలిత స్వాంతులగు పౌరులారా! ఆకర్ణింపుఁడి. భూసుతాకరకల్హార గ్రహణ మహోత్సాహ ప్రభాకర ప్రభావికసిత హృదయారవిందుండును, భృగుసుతాఖర్వగర్వాంధకారపటల శిథిలీకరణోష్ణకిరణుండును, నిజ జనక సత్యప్రతిపాలన హేతుభూత ఘోరకాంతారావాసక్షముండును, ఖరదూషణ త్రిశిరాది క్రూర యామినీచర సందోహాఖిలమహాటవీ వీతిహోత్రుండును, మారీచవధాభిధాన ప్రశంసిత బ్రహ్మాస్త్రుండును, సేతుబంధనుండును, రావణకుంభకర్ణాది జగద్విరోధిశిరోధి నికర్తన స్థిరకృతామల యశఃపరిపూరితాఖిలదిగంతరుండును, మేనవల్లభుండునగు జానకీవల్లభుండు చతుర్దశవర్ష వియోగ సంతాపవివర్ణవక్త్రియగు నీ సామ్రాజ్యలక్ష్మీ నయనోత్పలవికాససంకల్పన ప్రవీణామృతకరుండై వచ్చి నేడ పట్టాభిషిక్తుఁడు గానున్నవాఁడు. కావున మీరందఱును మహాసంతోషమునఁ బట్టణమంతయు నలంకరించి స్వామి నెదుర్కొనఁ బోవలయును.

(తెరలో) మహాభాగ్యము. మహాభాగ్యము.

తే. గీ. భువనరక్షకుఁడగు రామ ♦ భూకళత్రు
రాకసూచించి యీపుర ♦ రాజవిప్రను
శోభఁజెందెడి సభమున ♦ సూర్యుఁడుదయ
మొందఁ నంబుజము వికాస ♦ మొందునట్లు.

భద్ర—(ఆకర్ణించి నలుదిక్కులు చూచి) ఏమిది? వీథులెల్లను మహావైభవముతో నలంకరింపఁబడియున్నదే (ఆలోచించి) ఓహో! జ్ఞాపకమువచ్చినది. పదునాల్గవసంవత్సర ప్రారంభమునుంచియు రాముఁడేదినమున వచ్చునోయని ప్రతిదినమును పౌరులు పురమలంకరించికొనుచు నాతనిరాకకై నిరీక్షించుచున్నారుగదా.! కావున నేను నావిధముగానే సర్వసిద్ధముగానున్నారు. ఈవార్త భరతున కెఱింగింపఁబోయెదను. (నడచుచున్నాఁడు)

[తెరలో] పంచచామరము. అనంతవిష్ణు కేశవాచ్యు ♦ తాబ్ధిజామనోహరా!
సనత్కుమారముఖ్యదివ్య ♦ సన్మునీంద్రసేవితా!
దినేశచంద్రలోచనా! ప్రి ♦ దీప్తకుండలా! హరీ!
అనంతశక్తి విశ్వమూర్తీ! ♦ హాటకాంబరా! ప్రభో!.

భర—(తెరవంక చూచి) అహహా! మునివేషధారినై యగ్రజానానతిచేఁ దత్పాదుకల సింహాసనముపైనుంచి రాజ్యభారము నిర్వహించుచున్న మహాసుకృతశాలి భరతుఁడు.

ఇప్పుడా పాదుకల కలశమందుంచికొని యన్నగారిని సందర్శించుటకై యీతోవ నేవచ్చుచున్నాఁడు. కాఁబట్టియిక్కడ నేయుండి సమస్తము నాయనకు నివేదించెదను.

భర—(ముందు చెప్పినరీతిగా-శంఖ. అనంతవిష్ణు &c.—అనుపద్యమును జదువుచు బ్రవేశించి).

ఉ. వినిప దారవిందభజ ♦ నైకపరాత్పరులౌచు నీభవాం
భోనిధి నుత్తరించిముని ♦ ముఖ్యులు దివ్యపథంబుగాంతురా
శ్రీనిధి శేషతల్పుఁడ ♦ శేషజగజ్జనమానసాబ్జ షట్
మానసవాసిపోనడచు ♦ నాకుఁబునర్జననాదికర్మముల్.

భద్రి—(సమీపించి) దేవరకుజయమగుఁగాక. పురజనులందఱు సేవిన వారియెడలను అన్నగారియెడలను గలుగు నిజమైన స్వామిభక్తిని వెల్లడిపఱుచుచు నింతకుముందే పురము దశదిశల నలంకరించియున్నారు.

భర—(కలయఁజూచి) మేలు. నీవుచెప్పినదినిజము. అట్లేకదా—

చ. నయనిధి రామభూపతి వ ♦ నంబులసంజనఁగాంతిరిగ్గని
శ్చయముగ నీపురంబు; రఘు ♦ సత్తముఁడిప్డరుదేరఁజూచి యెం
తయు దివసావసానమునఁ ♦ దామునుశాత్మతఁజెంది భాస్కరో
దయమగుడుంబ్రికీర్ణమగు ♦ తామరసంబువితాన శోభిలున్.

(తెఱలోఁగలకలము)

భర—కంచుకీ ! అదేమో తెలిసికొనుము.

భద్రి—తెలిసికొనుటేల. అదిప్రభువువారి రాకయేయౌను.

భర—అట్లయినమనముశీఘ్రముగా వెళ్ళి అన్నగారినిదీసికొనివచ్చి పట్టాభిషేకమహోత్సవము జరుపవలయును. (నడచుచు)

ఉత్సాహ. కోమలాంగ ! కాపలేయ ! ♦ ఘోరదైత్యభంజనా !
భూమిజాహృదబ్జభృంగ ! ♦ పుండరీకలోచనా !
రామచంద్ర ! సర్వలోక ♦ రక్షకా ! జనార్దనా !
స్వామి తేనమోస్తు ! భక్తవత్సలా ! కృపానిధీ !.

విష్కంభము.

(ఇరువురునిష్క్రమించుచున్నారు.)

{పట్టాభిషేక మహోత్సవమున సీతా రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులును వసిష్ఠాది ఋషులును, సుగ్రీవ, విభీషణ హనుమత్ప్రముఖులు మఱికొందఱును బ్రవేశము.}

వైతాళికుఁడు—

సీ. జయజయ గాధేయ ♦ పవనసంరక్షక ! జయ తాటకాసుర ♦ శత్రుప్రహరణ !
జయతు గౌతమసతీ ♦ శాపవిమోచక ! జయ మునీశ్వరనుత ♦ సత్ప్రతాప !
జయజయ మైథిలీ ♦ సత్కరాంబుజపరిగ్రహణకుతూహల ! ♦ కౌసలేయ !
జయజయ భృగుగర్భ ♦ సంజాతగర్వనిర్వాపక ! దండకా ♦ రణ్యవాస !
జయతు ఖరదూషణాదిరా ♦ క్షసవిపక్ష !
జయతు పర్ణశాలాంతర ♦ స్థాయి ! జయతు !
జయతు శ్రీదశరథరాజ ♦ సత్కుమార !
...తు స్మరరూప ! శ్రీరామ ♦ చంద్రరూప !.

...కుఁడు—

సీ. జయతు మారీచమ ♦ స్తకనికర్తనదక్ష ! జయతు దినేశసం ♦ జాతమిత్ర !
జయజయ ఖండిత ♦ శతకోటిధరపుత్రి ! జయ ప్రియాన్వేషణా ♦ సక్తచిత్త !
జయతు వశీకృత ♦ జలరాశి ! జయజయ సేతుబంధక ! జయ ♦ స్థిరయశస్క
జయ నిశాటాటవీ ♦ ప్లవహావనూకాంత ! జయజయ శ్రీవిభీ ♦ షణశరణ్య !
జయతు రావణవిద్వేషి ! ♦ జయతు జయతు !
జయతు పట్టాభిషేచనో ♦ త్సవవిలాసి !
జయతు శ్రీజానకీచిత్త ♦ సారసాప్త !
జయతు స్మరరూప ! శ్రీరామ ♦ చంద్రరూప !.

(తెఱలో)

మాలిని. జయజయ రఘువీరా ! ♦ జానకీచిత్తచోరా !
జయజయ శుభమూర్తీ ! ♦ శాశ్వతానంతకీర్తీ !
జయజయ దితిజారీ ! ♦ శాత్రవారణ్యకీలీ !
జయజయ భువనేశా ! స్వామిలక్ష్మీనివాసా !.

వసి—వత్సా ! త్రిజగద్విహారియగు బ్రహ్మమానసపుత్రుఁడు నారదుఁడు నిన్ను స్తుతించుచు నిక్కడకు వచ్చుచున్నాఁడు.

నార—(ప్రవేశించి) మాలిని. జయజయరఘువీరా ! &c.- అను పద్యమును జదువుచున్నాఁడు.

రామ—మునికులతిలకునకు నమస్కరించుచున్నాను.

నార—రామచంద్రా! జయము. సకలార్థదాయివయ్యును మానవాకృతిని బొందుటచే నిప్పుడు మావంటివారలవలనఁ గొన్ని కోరికలు సఫలీకృతములుగఁ జేసికొనవలసియుండవచ్చును. ఏదైనకోరికకలదేని దానినిర్వహించుటకు సంసిద్ధుఁడనైయున్నాను.

రామ—శా. ఏనిప్పరాక్రమంబునకు • నెంతో భయంపడి దేవతావరుల్
మానులు, భూతసంఘము, స • మస్తజగంబులు గన్నవాయరా
మానవభోజనున్గెడపి • మైథిలిఁ బ్రేమను నాదరించితిన్
మౌనికులాబ్ధిచంద్ర వినుమా • యిక నన్యము లెవ్వికోరికల్?.

అయినఘటనాఘటనసమర్థులగు మీవంటివారువరమును బ్రసాదించెదమనినప్పు డుపేక్షింపరాదు. ఇదిసిద్ధించునుగాక—

మాలిని. ఎల్లెడలం బతి తాఁగడుఁ బ్రేమమె • యుండ నకాంతను బోవవలెన్,
వల్లభునిం దవనెమ్మది దైవము • భంగిఁ గులాంగన చూడవలెన్,
వల్లభయున్విభుఁడున్సుఖసంపద • వర్ధిలఁగావలె వారల, వా
రొల్లనియట్టివియోగమహాంబుధి • ద్రోయకయుండుత శ్రీపతియున్.

నార—తథాస్తు. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

గద్య—ఇతి శ్రీమత్ కోపల్లి వంశదుగ్ధార్ణవపూర్ణిమాశర్వరీరమణ శేషగిరి
రాయపౌత్ర, విద్వద్గగనతపన శ్రీమద్వ్యాప్రగడలక్ష్మీనర్సయగురుక
రుణామృతధారాలబ్ధ కవితాసంపన్న, పరాశరసగోత్రపవిత్రస
చ్చరిత్రరాధాంబాగర్భసంజాత, ఆనందరాయా
గ్రతనూజ, వేంకటరమణరాయప్రణీతంబైన
శ్రీరామవిజయము, సప్తమాంకము.

సంపూర్ణము.